A..33

*Issued on 5—7—1956*

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

## DEBATES

# OFFICIAL REPORT

### MONDAY, 25TH JULY, 1955.

### VOLUME V — No. I.

CONTENTS


| | | Pages. |
|---|---|---|
| I. | Questions and Answers ... | 1 — 36 |
| II. | Budget for the year 1955—56 : | |
| | Voting of Demands for Grants—(contd.) | |
| | Demand IX — Heads of States, Ministers and Head Quarters Staff ... | 37 — 132 |
| | Appendix ... | 133 — [illegible] |



PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS
ANDHRA STATE, KURNOOL

1956

[illegible]

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

MONDAY, 25th JULY 1955.

The House met in the Assembly Hall, Kurnool, at eleven of the clock, Mr. Speaker (the Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

## I. QUESTIONS AND ANSWERS.

## SHORT NOTICE STARRED QUESTIONS.

*Judges of the Andhra High Court.*

241 A.

* 1293-A—Q: SRI P. BASI REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the present strength of the Judges of the Andhra High Court appointed under Article 216 of the Constitution ;

(b) the number of Judges, if any, appointed under Article 224 of the Constitution ;

(c) whether the Chief Justice of the Andhra High Court has asked for increasing the strength of the Judges to the maximum fixed for the High Court ; and

(d) if so, the steps the Government have taken in response to the request of the Chief Justice ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) Six.

(b) Two.

(c) and (d) No, Sir. The Chief Justice had proposed the appointment of only a seventh permanent Judge, but on a full examination of the case it has been decided that no increase in the permanent strength is necessary just at present and the result of all the six permanent Judges and two ad hoc judges working together should be watched.

SRI P. BASI REDDI :—Has it been brought to the notice of the Government that the Chief Justice in the course of his speech on the anniversary day of the inauguration of

the High Court, expressed the need for a full compliment of Judges ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Government takes note of the letters that it receives from the Judges, but not the news items that appear in the Press.

SRI M. NAGI REDDI :—ప్రస్తుతం ఉన్నటువంటి జడ్జీలు సరిపోనందువల్లనే ఇంకా చాలా కేసులు pending గా ఉన్నాయని, dispose కావడానికి చాలా ఆలస్యం అవుతుందని మంత్రిగారికి తెలుసా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—తెలిసి ఉండబట్టే ఇన్ని ఏండ్లుగ pending లో ఉన్న కేసులు dispose చేయడానికిగాను ప్రత్యేకంగా ఇద్దరు జడ్జీలను appoint చేయడానికి అఖిలభారత ప్రభుత్వం వారు సమ్మతించారు.

SRI J. CHANDRAMOULI :—Is the Government aware that by appointing temporary Judges, the chances of others are blocked ? If so, will the Government advise the Chief Justice to discontinue the practice of appointing temporary Judges ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—If the work is of temporary nature only, we will have to appoint temporary Judges ; and if the nature of the work is permanent, then we will have to consider whether permanent Judges will have to be appointed.

SRI P. BASI REDDI :—Is it a fact, Sir, that institutions have been larger than disposals during the period between the inauguration of the High Court and the appointment of ad hoc Judges ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Yes, that is exactly the reason why I said that the work shall be watched and if the need is felt, the Government will certainly consider the question of appointing new Judges.

SRI S. VEMAYYA :—ఇప్పుడు Chief Justice గారు ఎక్కువ జడ్జీలు కావలెనని అధికారపూర్వకంగా ఏమైనా ఉత్తరం వ్రాశారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— మీరు వినలేదనుకుంటాను. ప్రశ్నలో చదివి ఉన్నాను. ఏడవ జడ్జీ కావలెనని వ్రాశారు. దానినిగురించి చదివాను.

SRI A. C. SUBBA REDDI :— దినజీతం ఇచ్చి High Court జడ్జీలను పెట్టడం మంచిదా అని ప్రశ్నిస్తున్నాను.

THE HON. SRI N. SANJEEVA REDDI :— Constitutionలో provision ఉంది. Temporary High Court Judges ను appoint చేయడం చట్ట సమ్మతంగానే ఉన్నది. విరుద్ధంగాలేదు.

SRI D. KONDAIAH CHOWDARY :— అసలు కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇంతమంది జడ్జీలు ఉండవచ్చునని ఏమైనా సలహా ఇచ్చారా ? నిబంధన ఉందా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఆంధ్రరాష్ట్రం ఏర్పడినపుడు total strength గా fix చేసింది. 10, కాని 6 ఉంటే చాలు అని మొదట అనుకొన్నారు. తరువాత 7 చేస్తే మంచిదని Chief Justice గారు వ్రాశారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— హైకోర్టు జడ్జీలకుకూడా working hours, holidays fix అయి ఉన్నాయా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Fix అయి ఉన్నాయి.

SRI A. BAPINEEDU :— ఎక్కడ రిక్రూటు అయ్యే హైకోర్టు జడ్జీలను అక్కడ ఉంచకుండా ఇతర హైకోర్టులకుకూడ transfer చేయడానికికూడ అవకాశం కలుగచేయడానికి, ఈప్రభుత్వం సెంట్రలు గవర్నమెంటుకు శిఫార్సుచేయడానికి ప్రయత్నిస్తుందా. అది ఆలోచనలో ఉందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఇప్పుడు ఉన్న జడ్జీలతో ఎవరికి ఇబ్బంది కలుగలేదు. ఆ సూచన మనము చేయవలసిన అవసరం లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— హైకోర్టు జడ్జీలు వారానికి ఎన్నిరోజులు, రోజుకు ఎన్ని గంటలు పనిచేయవలసి ఉంటుంది ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— వారానికి 7 రోజులు, రోజుకు 24 గంటలు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—వారానికి ఎన్ని రోజులు పనిచేయాల్సింది చెప్పమంటే, నెలకు 30 రోజులు, గంటకు 60 నిముషాలు, అనే విధంగా చెబితే లాభము లేదండి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఈ temporary జడ్జీలను తీసుకోవలసి వచ్చినపుడు దానికి qualification పద్ధతి ఏమైనా ఉందా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—క్రొత్త జడ్జీలను తీసుకొనేటప్పుడు చాలా procedure ఉంది. హైకోర్టు జడ్జీగా గవర్నరు లేక ప్రెసిడెంటు గారికి సిఫార్సు చేయడమునంటి ఎంతో procedure ఉంది. అదిఅంత సులువైన process కాదు.

MR SPEAKER:—The constitution has laid down the proce dure and also the qualifications.

SRI T. LAKSHMINARAYANA REDDI :—అధ్యక్షా, మంత్రి గారు temporary nature of workకు temporary Judges వేశామన్నారు. Temporary nature of work అంటే ఏమో విపులంగా చెప్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఎక్కువ పని పేరుకు పోయింది కొంత ఉంటుంది. ఆ పనిని clear చేయడానికి temporary Judges కావాలి అన్నాం. అందుకే వారిని వేశాము.

*Buildings constructed by the Kurnool Co-operative House Building Society.*

241 B.

* 1293-E—Q :—SRI PRAGADA KOTAIAH :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state the action taken on the representation dated the 20th April, 1955, presented by the Prakasam Nagar Rate Payers' Association, Kurnool, regarding the bad construction of the buildings by the Kurnool Co-operative House Building Society, Kurnool ?

THE HON. SRI D. SANJIVAYYA :—The Government had the buildings inspected by the Sanitary Engineer, Sri J. I. Koil Pillai who pointed out certain defects in the construction and made suggestions to rectify those defects. The contractor has undertaken to rectify those defects at his own cost on the lines suggested by the Sanitary Engineer. The Chief Engineer (Buildings) was requested to arrange for the inspection of all the buildings in the colony with a view to

see that the rectification of the defects has been done properly and to give a final valuation report of these houses.

SRI PRAGADA KOTAIAH :— అధ్యక్షా, ఇంజనీరుగారు పరిశీలన చేసి వచ్చినతరువాత, చిన్నచిన్న మరామత్తులు జరిగినాయి అన్నారు. దూలాలు, కమ్ములు పూర్తిగా వంగిపోతున్నాయన్న విషయం, తరువాత గోడలన్నీ crack ఇచ్చినవిషయం, తలుపులు వంగిపోయిన విషయం, సున్నమంతా రాలిపోయినవిషయం ప్రభుత్వంవారు పరిశీలనచేయిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఇంతకుముందు చదివింది సరిగా విన్నట్లులేదు. ఉన్న defects ను సరిచేయమని instructions ఇచ్చాం. ఇచ్చినతర్వాత rectification సరిగా జరిగిందా లేదా తెలుపమని ఛీఫ్ ఇంజనీరును అడిగాము. రిపోర్టు ఇంకా రాలేదు.

SRI MAHABOOB ALIKHAN :—(Put the question ni urdu)

MR. SPEAKER :— మీరువేశే question మాకు అర్థంకావాలి. మీకు తెలుగు వచ్చునుగనుక తెలుగులో మాట్లాడండి. I must also be able to understand what you say. If you know Telugu, please ask in Telugu.

SRI MAHABOOB ALI KHAN :—Mr. Speaker, please excuse me. I do not know correct Telugu.

అధ్యక్షా, ఈ house building society వారిని ఇండ్లు స్వాధీనంచేసుకొన్నవారు త్వరగా కావలెను అని చెప్పినందున defects వచ్చినవి. శ్రీకోయిల్ పిళ్లై పోయిచూచి defects అన్నీ కంట్రాక్టరుతోనే తీసివేయించారు. వారు ఇంకా ఏమైనా రిమార్కు చేసినారా?

THE HON. SRI D. SANJIVAYYA :— ఏమీ రాలేదండి.

SRI PRAGADA KOTAIAH :— లేతకర్ర కావడంవల్ల రోజులు గడిచేకొద్ది, ఒకసారిచూచి, 10 రోజులు గడచినతర్వాత తిరిగి చూస్తే, దూలాలు, కమ్ములుకూడా క్రమక్రమంగా వంగిపోతుంటాయని, దానిని సంతృప్తికరంగా బాగుచేయడానికి అవకాశంలేదని, సున్నపుపాళ్లు సరిగాలేనందువల్ల సున్నమంతా రాలిపోవడం, గోడలు విరిగిపోవడం, లేతకర్రవల్ల తలుపులు అన్నీ వంకరపడిపోయి సందులు ఇచ్చి, ఇండ్లలోవారు స్వేచ్ఛగా కనబడడం, ఈవిషయం అంతా చిన్నచిన్న మరామత్తులతో సాధ్యంకాదని ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI D. SANJIVAYYA :—కోయిల్ పిళ్లైగారు ఇచ్చిన రిపోర్టులో నేవుంది. ఆయన ఇచ్చిన రిపోర్టులో lime plastering సరిగా లేదన్నారు. Replaster చేయమని చెప్పారు. Shutters కొన్ని సరిగా లేవని చెప్పారు. Rectification చేయవలెనని చెప్పినారు. ఆ విధంగా జరుగుతున్నది.

SRI G. YELAMANDA REDDI:—అధ్యక్షా, పనిపూర్తి అయినతర్వాత ప్రభుత్వము అజ్మాయిషీ చేసేదానికంటె పని ప్రారంభంలోను, మధ్యలోను ప్రభుత్వము సరిగా అజ్మాయిషీచేసి ఇలాంటి లోపాలు లేకుండా చేయకూడదా ?

THE HON. SRI D. SANJIVAYYA :—అది ప్రతిసారి జరుగుతూనే ఉంటుంది. ఒక stage అయినతరువాత P. W. D. Engineer వచ్చి structural soundness ఉన్నదా లేదా అనిచూచి, ఉన్నది అని certificate ఇస్తేనే further loans ఇస్తారు.

SRI C. SUBBARAYUDU :—ఆ కాలనీలో ఇదివరకు మునిసిపాలిటీ కసవు, చెత్తవేసిన కారణంచేత పాములు విశేషంగా కనపడుతున్నవి. అందు వల్ల అక్కడ ఉన్నటువంటి occupants చాలా భయపడుతున్నారు. నీటివసతి ఇంతవరకు ఏమి ఏర్పాటుచేయలేదు. కనక దీన్నిగురించి ప్రభుత్వము ఏమి చర్య తీసుకొంటుంది?

MR. SPEAKER :—You may put a separate question to the Hon. Minister for Local Administration.

SRI C. SUBBARAYUDU :—No, Sir. It is with regard to these building societies...... ..

MR. SPEAKER :—Sanitation and other things have to be dealt with by the Minister for Local Administration.

SRI C. SUBBARAYUDU :—The contractor is expected to remove them from the colony premises.

MR. SPEAKER :—If the Minister is willing, he may answer.

THE HON. SRI D. SANJIVAYYA :—అక్కడ రోడ్లను వేస్తున్నారు, electricity ఇచ్చినారు, water ఇచ్చినారు. అన్ని సదుపాయాలు జరుగుతున్నాయి. కనుక అదిలేదు ఇదిలేదు అని agitate చేస్తేప్రయోజనంలేదు.

25th July 1955]

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఈ defects point out చేసినారు. వాటిలో, C-class ఇళ్లలో 10 అడుగులు మొదలుకొని 12 అడుగులవరకు గోడలమధ్య దూరమున్నది. అందువల్ల దూలము జరిగిపోవడం జరిగింది. కనుక దానికి మధ్యన supporting pillar కట్టడం ఈ మధ్యనే జరిగింది. ఇప్పుడు అది వంగిపోవడం లేద నేసంగతి ప్రభుత్వానికి తెలుసునా ?

THE HON. SRI D. SANJIVAYYA :—తెలుసునండీ.

SRI S. VEMAYYA :—ఆ Engineer ను తనిఖీ చేయమని చెప్పినట్లుగా చెప్పారు. ఎప్పుడు ఆ reference పంపించారు. Terms of reference ఏమిటి ?

THE HON. SRI D. SANJIVAYYA :—Terms of reference ఏమిలేవు. Saniatry Engineer చెప్పినవిధంగా rectify చేయడం జరిగిందా, లేదా చూడమని మొదటనే అడిగాము. నేను exact గా చెప్పలేను.

SRI P. RAMACHARLU :—ఈ సొసైటీ ఇళ్ల వ్యవహారాలు కర్నూలులోనే గాక అనంతపురము, గుంతకల్లు మొదలైనటువంటిచోట్ల, ఈలాంటి complaints రాకుండా ఇళ్లుకట్టేవిధానం ఏదైనా ప్రభుత్వం ఆలోచిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—నాకేమీ complaints రాలేదు. వస్తేచూస్తాను.

SRI A. SATYANARAYANA MURTI :—Building కమ్ములు దూరముగా వేయడంచేత వంగిపోయినవి అని, అందుకు స్తంభాలు ఎత్తేరు అని చెప్పారు. Design కు వ్యతిరేకంగా పనిచేసినటువంటిది గనుక, అది మనుష్యులకు danger గనుక, ఆ విధంగా చేసినందుకు contractor కు ఏమైనా punishment ఇచ్చారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— దాన్ని rectify చేయమని చెప్పడమే sufficient punishment అనుకొంటాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— Structural soundness ఉంటేనేగాని further grants ఇవ్వమని చెప్పారు. Structural soundness ఉన్నది. అని చెప్పిన తరువాతనే, cracks వచ్చి స్తంభాలు వంగిపోవడం జరిగింది, కనుక ఆవిధంగా structural soundness ఉన్నదని certificate ఇచ్చిన Officer మీద చర్యతీసుకొంటారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—P. W. D. Engineer inspection చేసినపుడు గోడలు కొంతవరకు లేచి ఉంటాయి. తరువాత పైకప్పు వేశారు. పైకప్పు వేసినతరువాత, పైకప్పుయొక్క బరువునుబట్టి యీ cracks అన్నీవస్తు వుంటాయి. కాబట్టి Engineer inspect చేసినప్పుడు ఈ cracks ఏమిలేవు.

SRI PRAGADA KOTAIAH :— అధ్యక్షా, యీ భవనాలు కట్టే రోజులలోనే, General Body వారు ఒక sub-committee ని అక్టోబరులో వేయడము, ఆ sub-committee వారు తరువాత డైరక్టరుగా ఉన్నటువంటి నాగప్పగారు కలసి ఈ భవనాలన్నీకూడా సరిగా నిర్మాణం కావడం లేదు, పాళ్లు సరిగా లేవు, మరీ లేతకర్ర పెడుతున్నారు, అని వీటన్నింటిని గురించి ఒక inspection report పత్రికలలో ప్రకటించడం జరిగింది. దానిమీద ప్రభుత్వాను ఎందుకు చర్య తీసుకోలేదు?

THE HON. SRI D. SANJIVAYYA :— ఈ Sub-Committee సంగతి, వారుపంపిన రిపోర్టు సంగతి, పత్రికలలో ప్రకటించిన సంగతిమాత్రము నాకు తెలియదు.

SRI G. RAMI REDDI :— Engineering Department వారు అప్పుడప్పుడు పోయి తనిఖీచేసి రిపోర్టు ఇస్తూ ఉంటారు అని చెప్పారు. అటువంటపుడు ఈ అవకతవకలు జరగడానికి కారణం ఏమిటో సెలవిస్తారా?

THE HON. SRI D. SANJIVAYYA :—నేను ఇదివరకు వెంకటేశ్వర్లు గారు వేసిన ప్రశ్నకు సమాధానము చెప్పాను. అదే ఈ ప్రశ్నకుకూడా వర్తిస్తుంది.

SRI T. GOPALAKRISHNA GUPTA :— ఈ society కి technical adviser ఉన్నారా. ఉంటే contractor అప్పుడప్పుడు వాడి నటువంటి ఇళ్లసామగ్రిని పరీక్షిస్తున్నారా లేదా అని అడుగుతున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA :—"మామూలుగా ఈ societies అన్నీ autonomous bodies, వాటి internal administration ప్రభుత్వము అంతగా చూడదు. అన్ని సొసైటీలకు ఒక technical adviser గా ఒక Retired Engineer నో లేక Supervisor నో వేసుకొని ఉంటారు."

SRI P. NARASIMHAPPA RAO :— ఇంతవరకు మంత్రిగారు సమాధానం చెప్పుతున్నారు కాని ఇందులో వీరికి డబ్బు అప్పుగా ఇచ్చేంతవరకే ప్రభుత్వానికి సంబంధంగాని, మిగతవిషయాలలో ప్రభుత్వానికి ఏమి సంబంధం మున్నది?

25th July 1955]

THE HON. SRI D. SANJIVAYYA :— నేను అదే ఇంతకుముందు చెప్పాను.

*Resolution passed by the General Body of the Kurnool Co-operative House Building Society.*

241 C.

* 1293-F—Q :—SRI PRAGADA KOTAIAH :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state the action taken on the resolution passed at the meeting of the General body of the Kurnool Co-operative House Building Society held on the 24th April, 1955, expressing its lack of confidence in the Board of Directors of the said Society ?

THE HON. SRI. D. SANJIVAYYA :—The Government examined the representation and considered that no immediate change in the present nominated Board of Management of this Building Society was necessary especially when its term of office is to expire within a very few months i e. on 23th September 1955 when steps will be taken to constitute an elected Board.

SRI PRAGADA KOTAIAH :— అధ్యక్షా, అసలు general body వారు చేసినటువంటి ఫిర్యాదులు ఏమిటి ? ఇది autonomous body గనుక దీనితో ప్రభుత్వానికేమి జోక్యములేదు అన్నారు. ఉన్న పరిస్థితులలో, general body వారు తీర్మానం చేసినప్పుడు contractorsను తొలగించకుండ ఉండవలసిన అవసరం ఏమి వచ్చింది?

THE HON. SRI D. SANJIVAYYA :— ఇది చాలా పెద్ద తీర్మానం, చదువుతాను.

"This General Body notes that the present Board of Management was nominated nearly 3 years ago by the Registrar of Co-operative Societies for 5 years as against the term of one year for an elected body. This Board with its

autocratic President has been responsible for unsatisfactory administration, spending of members' moneys on unnecessary things and is in addition totally indifferent to the interests of members who are to-day amidst water famine in Prakasam Nagar which has also no lighting. The Board has failed in its fundamental duties to provide for essential amenities, such as, water-supply and lighting before notifying the members to occupy the houses. The President in particular has been conducting himself in a manner detrimental to the interests of members by indulging in attacks against all and sundry including the local Municipal Council which has asked him to withdraw his remarks against it made by him in his welcome Address to the Governor when Prakasam Nagar was opened. The President's behaviour towards members is intolerable. Hence, this General Body resolves to urge the Government to dissolve forthwith the present Board of Management including its President and hold election to the Board to restore a democratic pattern of administration to the State Capital Society. Pending holding of such elections, the Government are requested to appoint a Special Officer to administer the society in the interim period."

SRI C. SUBBARAYUDU :— Majority of the members కు confidence లేదు అని చెప్పినతరువాత, nominated members అయినంత మాత్రాన, వాళ్లను తొలగించడానికి Co-operative Act లో అవకాశం లేదా ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఇది nominated Board, అంతేకాకుండా, 325 సభ్యులు ఉంటే దాంట్లో 42 మందిమాత్రమే ప్రెసిడెంటు ఉండకూడదని వోటుచేసినారు.

SRI PRAGADA KOTAIAH :— ఎంతమంది అనుకూలంగా చేశారు? హాజరయింది 69 మంది, దాంట్లో 42 మంది అనుకూలంగాను, 16 మంది వ్యతిరేకంగాను వోటుచేశారు. ప్రజాస్వామిక వ్యవస్థలో సభ్యులు అవిశ్వాసమును ప్రకటించినపుడు వారిని తొలగించకుండా వుండడానికి ప్రభుత్వానికి అధికారమున్నదా ?

THE HON SRI. D. SANJIVAYYA :— అధికారం సంగతి అటు ఉండనివ్వండి, ఇక్కడ ఈ resolution లో "spending of members" monies on unnecessary things" అని ఉన్నది, ఈ reportను బట్టిచూస్తే ఇక్కడ "The total expenditure towards the establishment debited to construction account upto date works out to about $2\frac{1}{2}$ percent of the value of thework done. This is just half of the supervision charges allowed in the estimates of buildigns" తరువాత 4 సంవత్సరాలుగా అక్కడ ఖర్చు అయింది, contingencies క్రింద, 3,557-13-0 మాత్రమే. ఖర్చుచాలా తక్కువ. అందువల్ల, ఈ resolution లో చెప్పినటువంటిది సత్యదూరముగా ఉన్నది గనుక దాన్ని పాటించలేదు.

SRI G. YELLAMANDA REDDI :— ఇంత serious allegations general body చేసి majority ఈవిధంగా నిర్ణయంచేసినపుడు ప్రభుత్వము ఎందుకు దాన్ని honour చేయకూడదో సెలవిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఇది సత్యదూరము అని చెప్పుతున్నాను.

SRI N.C.SESHADRI :— ఈ Building Societies కు site allot చేసి share capital కట్టి రెండేండ్లు అయినప్పటికిని, ఈనాటివరకు buildings కట్టలేదనే విషయం మంత్రిగారికి తెలుసునా ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఒక్కొక్క building society వంద, రెండువందలు buildings కట్టవలసి ఉంటుంది. దానికి ప్రణాళికలు వేసికొని క్రమేణ 50, 60, 70 ఈ విధంగా కట్టుతూవస్తారు. అందువల్ల కొంత ఆలస్యం అవుతుంది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— అసలు ముఖ్యమైన సమస్య ఇది. ప్రజాస్వామికపరిపాలనలో ఉంటున్నప్పుడు ఒక autonomous body ఒక resolution unanimous గా pass చేస్తే దాంట్లో ఉన్న merits, demerits discuss చేయడానికి ప్రభుత్వానికి ఏమిహక్కు ఉన్నది? ఇది సరాసరి accept చేయవలసిందేగాని దీని లోపలికిపోవడానికి ప్రభుత్వానికి హక్కు ఉన్నదా? ఉంటే అది automonous body ఎట్లా అవుతుంది ?

THE HON. SRI D. SANJIVAYYA :— ఇది autonomous body, వారు pass చేసినటువంటి resolution యొక్క intention ఏమిటి, దాని substance ఏమిటి అనేది చెప్పినతరువాతగూడ ఇలాంటిప్రశ్న వేయడం ఆశ్చర్యంగా ఉన్నది.

## STARRED QUESTIONS.

*Publications brought out by the Information and Publicity Department.*

**242.**

* 411—Q :—SRI P. RANGA REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) the number of publications brought out by the Information and Publicity Department and the names of such publications ;

(b) whether these publications are supplied to the Members of the Legislative Assembly free of cost ; and

(c) whether these publications are intended for sale to the public ?

THE HON. SRI. B. GOPALA REDDI :—

(a) The number of publications brought out so far by the Information and Publicity Department is 25. A list of the publications is placed on the table of the House separately.

(b) The answer is in the affirmative except in respect of "Mee Hakku" which was published after the dissolution of the Assembly and before elections.

(c) Only Sri Venkateswara University Inauguration Souvenir was partly sold to the public. The other publications were intended for *free* distribution to public.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఇప్పుడు కొత్తగా పుస్తకాలు ప్రచురించటానికి ఆలోచిస్తున్నారా ? వద్దని అనుకుంటున్నారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—పుస్తకాలు ప్రచురించటానికి ఆలోచిస్తున్నారు.

---

* Vide appendix I at page 261 infra

SRI D. RAMABRAHMAM :—ఇప్పుడు ప్రస్తుతము ప్రభుత్వమువారు ప్రచురించిన Industries Information లో, చిత్తూరుజిల్లా పాపానాయుడు పేటలోవున్న పూసల పరిశ్రమనుగురించిగాని కుప్పములోవున్న పేటలో చందనాది తైలము పరిశ్రమగురించిగాని, రాళ్ల పరిశ్రమగురించిగాని అందులో ఏమీ గుర్తించ లేదు. మంత్రులు అక్కడ సంచారముచేయని కారణమేనా, అందుకు గుర్తు?

MR. SPEAKER :—THE HON. Member has not stated what he wants. He has given only some information. The Minister has noted the information. I proceed to the next question.

*Habitual offenders.*

243

* 257 SRI S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) Number of Habitual Offenders in the State for 1954 ; and

(b) on what grounds they will be removed from the list ?

THE HON. SRI. N. SANJEEVA REDDI :—

(a) There were 1835 Habitual Offenders notified under the Madras Restriction of Habitual Offenders Act, 1948 upto 31st December, 1954 ;

(b) A Habitual Offender will be removed from the list, if he is old, sick or infirm or is otherwise incapacitated from committing crime and if he has continued to be of satisfactory conduct for a period of three years after his last release from Jail.

SRI S. VEMAYYA :—లోగడ అమలులోవున్న C. T. Act కును, ప్రస్తుతమువున్న Habitual Offenders Act కును, తేడా ఏమిటి ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ప్రతిరోజుగూడా పోలీసుల ఎదుటకువెళ్లి రిపోర్టు చేసుకోవడము, వుంటుంది. కాని వీరికి అలాంటి యిబ్బంది యేమీ లేదు.

SRI B. SANKARAIAH :—ఎన్ని నేరాలుచేస్తే, ఏ విధంగాచేస్తే వారిని habitual offenders క్రింద declare చేస్తారు ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ఒకసారి జైలులో వుండి వచ్చినవారికి అది అన్వయిస్తుంది.

SRI S. VEMAYYA :—1335 కేసులు వున్నవని అన్నారు. అందులో District-wise గా figures యిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—మరొక ప్రశ్న వేస్తే, district-wise గా, కూడా చెబుతాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Habitual Offenders Act కులాలకే అనువర్తిస్తారా ? కాకపోతే ఒక్కొక్క వ్యక్తికి మాత్రమే అనువర్తిస్తున్నారా ? ఇప్పుడు వ్యక్తులకు కాకుండా కులాలకు అనువర్తిస్తున్నారు. అట్లాఅయితే దాని ఉద్దేశ్యము అదికాదు.

THE HON. SRI N. SANJEEVA REDDI :—వ్యక్తులకుకూడా అనువర్తిస్తున్నారు. మామూలుగా pick-pocket, normal గా offenders అయి, 3, 4 సార్లు జైలుకువెళ్లివస్తే , then only they will be called habitual offenders.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—నా point అది కాదండి. ఆ మాట నిజమే కాని, నేను అడిగింది యేమిటంటే, ఇదివరకు Criminal Tribes Actను కులాలకు కులాలవరకూ అనువర్తించేవారు. అది పనికిరాదని వ్యక్తులకుమాత్రమే అనువర్తించటానికి Habitual Offenders Act వచ్చింది . ఈ యాక్టును తీసుకునివచ్చి, కులాలకు అనువర్తించుచున్నారు. అది సరియైనది కాదు. దీనివిషయము యేదైనా ఆలోచిస్తారా ?

MR. SPEAKER :—Please bring specific cases before the House.

THE HON. SRI N. SANJEEVA REDDI :—No. The information my friend has got is wrong Sir,

*Sale of banjar lands.*

244

557-G. Q. SRI M. R. APPA RAO, M.L.A.,

(Put by Sri A. Kaleswara Rao) Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) whether there are any proposals to sell Banjar lands in the State by auction or otherwise ;

(b) if so, in how many instalments the buyers would be asked to pay ; and

(c) whether the occupiers will be given any preference over others when selling Banjar lands ?

THE HON. SRI. K. CHANDRAMOULI :—

(a) There is no proposal to sell banjar lands in auction. Project affected lands will however be assigned to landless poor subject to the payment of market value as was taken credit for them in the project estimate in their un-irrigated condition.

(b) The assignees of project affected lands will be allowed to pay the market value in 20 annual instalments together with interest thereon.

(c) Under the revised assignment policy, all occupiers of Government lands who are landless poor persons will be assigned the lands under their occupation upto 2½ acres of wet or 5 acres of dry, provided the occupation is otherwise unobjectionable.

SRI A. KALESWARA RAO :—ఈ ప్రాజెక్టుల క్రిందవున్న భూములను బజారుధరలకు అమ్ముతామని అంటున్నారు. అసలు బజారు ధరలంటే చాల హెచ్చుగా వున్నవిగనుక యిటువంటివిధానము పేదవారికి నష్టము కాదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—బజారు ధరలు కాదు, అప్పుడు credit తీసుకున్న value ను బట్టి ధర నిర్ణయిస్తారు.

SRI S. VEMAYYA :—ప్రాజెక్టు affected areas అని మంత్రిగారు సెలవిచ్చారు. ఇప్పుడు కొత్తగా కట్టిన ప్రాజెక్టు క్రిందివికూడా affected areas అని అంటారా ? పాతప్రాజెక్టుక్రింద area కూడా project affected area క్రిందకు తీసుకుంటారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—పాతవి అంటే పూర్వము ప్రాజెక్టులుకాదు. కొత్తగా కట్టినవిఅంటే, 1947 వ సంవత్సరంనుంచి అమలులోకి వచ్చినవే.

SRI K. V. S. PADMANABHARAJU :—అధ్యక్షా ! ఈ బంజరు భూముల అమ్మకము అనేది, Land Reforms వచ్చేముందు, వాటికి గరిష్ట పరిమితి నిర్ణయించేముందు, రానున్న చట్టమునకు విరుద్ధముగా వుండదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—Land Reforms కు బంజర్ల అమ్మకానికి యేలాంటి విరుద్ధత కనబడదు.

SRI G. YELLAMANDA REDDI :—"Otherwise Objectionable" అంటే ఏమిటో, వివరిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—"Objectionable" అంటే-చెరువులుగాని, డొంకలుగాని అటువంటివివుంటే, సరే, భూములు యివ్వటానికి 2½ యకరాలు అని నిర్ణయించినప్పుడు, అయిదు ఎకరాలు ఆక్రమించి వుంటే, అటువంటప్పుడు; వాటి విషయములో "Objectionable" అని అంటారు.

SRI G. YELLAMANDA REDDI :—బంజర్లుఅంటే, పొరంబోకులు కాకుండా సాగుకులాయికిగావుండేవి అన్నమాట. అందులో "Otherwise objectionable" అంటే మంత్రిగారు దాన్ని వివరించకుండా "చెరువులు" అని సమాధానంచెప్పారు. 2½ ఎకరాలకు లోపలకూడా "Objectionable" అని దీనిలో intend అయియున్నదన్నమాట. కాబట్టి "Otherwise objectionable" అంటే స్పష్టమైన నిర్వచనము యివ్వమని మంత్రిగారిని అడుగుతున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :—కొన్ని భూములు ప్రభుత్వానికి కావాల్సి వుంటాయి. డొంకలకొరకు దరఖాస్తు పెట్టుకుంటే యివ్వటానికి వీలుండదు.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, ఈ Project affected areasలో వున్న బంజర్లు అన్నిటిమీద, రానున్నచట్టము ప్రకారము Betterment

Levy వెయ్యబోతున్నారు కదా ? ఉచితముగా యివ్వటానికి ప్రభుత్వము పునరాలోచన చేస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇంతవరకు అటువంటి ఆలోచన యేమీలేదు.

SRI M. NAGI REDDI :—ఈ ప్రాజెక్టు ఏరియా క్రింద వచ్చేభూములు యిప్పటికి దాదాపు 40,50 సంవత్సరాలనుంచికూడా చేసుకునేవిగా వున్నవి. వాటికి A-Form తయారుచేయమని మునసబుకరణాలను అడిగితే, వారు చేయకుండా ఆలస్యముచేసినందువల్ల, అవి తయారుకాలేదు. అటువంటివాటిని అయినా మినహా యిస్తారా ?

మాగాణీ $2\frac{1}{2}$ యకరాలు, మెట్టఅయిదు ఎకరాలు వున్నవారిక్రింద కొన్ని భూములున్నవి. అటువంటప్పుడు ఆ భూములను ప్రభుత్వము తీసుకొని, భూములు లేనివారికి యిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—40, 50 ఎకరాలు వున్న వారి విషయములో వారి ఆక్రమణక్రిందవున్న కేసులు ఏవైనావుంటే, అటువంటివి తప్పకుండా విచారిస్తాము. ఒకగ్రామంలో పట్టాదారు వున్నాడనుకోండి, ఆయనకు ఒక ఎకరం మాగాణీవుంటే, యింకొక $1\frac{1}{2}$ ఎకరముమాత్రమే యిస్తారు. మెట్ట అయితే నాలుగు ఎకరాలు యిస్తాము. అదే, అంమలోవున్న విషయము.

SRI D. KONDAIAH CHOWDARY :—భూములకు మార్కెటు రేటు నిర్ణయించడములో, అంతకుముందు ఆక్రమణదారువుంటే వారికేయిస్తామని చెప్పారు. వారు ఏదైనా ఆ భూమిమీద improvements చేసివుంటే, సాధారణంగా మార్కెటు value నిర్ణయించేటప్పుడు, ఆ improvements కోసం కొంత concession యిచ్చి, మిగిలినదానికి మార్కెటురేటు నిర్ణయిస్తారా ?

THE HON. K. CHANDRAMOULI :—అసలు ప్రభుత్వం follow అవుతున్న విధానమే, అది.

SRI V. VISWESWARA RAO :—గత శాసనసభ ఏకగ్రీవంగా బంజరు భూములు పేదవారికి యిస్తామని ఒక తీర్మానంచేశారు. ఆ పాలసీని మానివేసి ఇప్పుడు శాసనసభ అంగీకారము లేకుండానే ప్రభుత్వము యీ విధంగా నిర్ణయించడము సరియైనదేనా ?

THE HON SRI K. CHANDRAMOULI :—ప్రస్తుత ప్రభుత్వం విధానము పూర్వప్రభుత్వవిధానాని కనుగుణంగా వున్నది. అది సరియైనదనే మేమందరము భావిస్తున్నాము.

SRI B. SANKARAIAH :—" Project affected area " అనేవి ఉదాహరణకు నందికొండ తీసుకుంటే గుంటూరునుంచి నెల్లూరువరకూ వరసగా ఎన్నోలక్షల యెకరాలు ఉంటివి. మా జిల్లాలో కోవూరుతాలూకా తీసుకుంటే అక్కడ project వున్నది. అక్కడ బంజరుభూములుకూడా పట్టాలకు యివ్వకుండా నిలిపివేశారు. అటువంటి బంజరుభూములను వెంటనే ఉచితముగా యివ్వటానికి ఆలోచిస్తారా ?

THE HON. Sri K. CHANDRAMOULI :—Project affected lands అంటే, కట్టబోయే ప్రాజెక్టుల క్రింద వచ్చేభూములు అన్నమాట అటువంటి వాటికి ధరలుకట్టుతారు.

11-30 a. m.

SRI P. SUNDARAYYA :—20 వాయిదాలమీద చెల్లించేవడ్డి వాటికి కూడా వడ్డీ కట్టవలసి వుంటుందా ? కట్టవలసివస్తే ఎంత కట్టవలసి ఉంటుంది ?

THE HON. SRI K. CHANDRAMOULI :—వడ్డీ కట్టాలి. వడ్డీని కలిపి వాయిదాలను నిర్ణయిస్తారు.

SRI B. APPA RAO :— 5 ఎకరాలు, 10 ఎకరాలు బీదలకు ఇస్తూ ఆక్రమణలలో వున్న బంజరులనుండి తదితరులను ప్రభుత్వమువారు తొలగిస్తామన్నారు. అది జమీందారీ ప్రాంతాలలో కూడా వర్తిస్తుందా ?

THE HON SRI K. CHANDRAMOULI :— మొత్తము రాష్ట్రము అంతటా వర్తిస్తుంది.

SRI. P. SUNDARAYYA :— మార్కెటు ధర అని నిర్ణయించిన తరువాత దానిమీద 20 యేండ్లకు అయ్యే వడ్డీకట్టి దానిని వాయిదాలలో వసూలు చేస్తారా ? లేక మార్కెటుధరపై యీ వడ్డీ మినహాయించి వసూలుచేస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :— Market Value నిర్ణయించి తరువాత వడ్డీకడుతారు. వడ్డీకట్టి మొత్తముచేసి దానిని 20 వాయిదాలు క్రింద వసూలుచేస్తారు.

SRI P. SUNDARAYYA :—ఇప్పుడు రొంపేరులో రు. 200 ల నుంచి, రు. 300 ల వరకు మార్కెటుధర అన్నారు. 20 యేండ్ల వాయిదాలలో కట్టా

లన్నారు. ఇప్పుడు ఈ రు. 300 లకుకూడా 5 రూపాయిలో, 6 రూపాయిలో వడ్డీ కట్టవలసివుంటుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :— రెంపేరు భూములకు ప్రభుత్వం ప్రత్యేకంగా వడ్డీలేకుండా చేశారు.

*Subsidy to private hospitals.*

245

* 157 SRI S. VEMAYYA :—

Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) the number of subsidised private hospitals in the state now ; and

(b) the amount of subsidy paid for the year 1954 to them.

THE HON. SRI K. VENKATA RAO :—

(a) 16.

(b) Rs. 2,69,815-8-0.

SRI S. VEMAYYA :— ఇందులో సబ్సిడీక్రింద ఎంత ఇచ్చారు ? అడిషనల్ గ్రాంటుక్రింద ఏదైనా ఇచ్చారా ?

THE HON. SRI K. VENKATA RAO :— సబ్సిడీని గురించి ప్రశ్న వేసి ఇంకొకటి అడిగితే ఏమి చెప్పను. మీరు రెండు భాగాల్లోకూడా సబ్సిడీగురించే అడిగారు. దానికి నేను జవాబుచెప్పాను.

SRI A. C. SUBBA REDDI :— ఈ 15 ఆస్పత్రులు ఏఏజిల్లాలలో ఉన్నవో సెలవివ్వగలరా ?

THE HON. SRI K. VENKATA RAO :—

| | |
|---|---|
| Union Mission Sanitorium, Madanapalle | Rs. 75,000 |
| T. B. Sanitorium, Visranthipuram, Rajahmandry | Rs. 30,000 |

| | Rs. |
|---|---|
| Free Maternity House, Rajahmandry ... ... ... ... ... | 2,000 |
| Seva Hospital Gudivada, Krishna district ... | 1,000 |
| St. Theres'as Hospital, Kurnool ... ... | 4,800 |
| St. Joseph's Maternity Hospital, Nellore ... | 9,600 |

ఇవి చాల ఇంకా మిగిలినవికూడా చెప్పమంటారా ?

| | Rs. |
|---|---|
| The Prodduturepeta Health centre, Chittoor district ... ... ... ... | 750 |
| Maternity Hospital, Anakapalle ... ... | 2,500 |

Prema Samajam, visakhapatnem దీనికి Percapita basis మీద నెలకు రు. 150 లు చొ॥న ఇస్తున్నారు.

| | |
|---|---|
| V. L. C. Mission Leprosy Hospital ... ... | 5,832 |
| Leprosy Hospital, Narsapur ... ... | 11,340 |
| Leprosy Home Ramachandrapuram ... | 40,291 |
| Salvation Army Hospital, Guntur district ... | 32.292 |
| Kesarepalli, Krishna district ... ... ... | 2,052 |
| Leprosy Hospital, Salur ... ... ... | 3,132 |
| Leprosy Home, Visakhapatnam ... | 13,365 |

SRI S. VEMAYYA :—ఈప్రయివేటు ఆస్పత్రులలో మిడ్‌వైఫరీ ట్రైనింగు ఇస్తున్నారు. ఆ ట్రైనింగుకు వెళ్లేటటువంటి విద్యార్థినులకు సీట్లు ఇచ్చే విషయంలో ప్రభుత్వము ఎలాంటి జోక్యము కలుగచేసుకోవడము లేదు. వాళ్ల ఇష్టము వచ్చినట్లు చేస్తున్నారు. ప్రభుత్వము జోక్యము కలుగచేసుకొని ఈమిడ్‌వైఫరీ కోర్సుకు సీట్లు ఇప్పించేదానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :— అసలు ప్రశ్నకు దీనికి ఏమీ సంబంధము లేదు.

*Minimum wages Act, 1948.*

246

* Q. No. 14 : SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state whether the Government propose to bring into force the Minimum Wages Act, 1948 in the State in respect of Agricultural Labour ?

THE HON. SRI. G. LATCHANNA :—The Government have already fixed in December 1954, minimum rates of wages for employment in agriculture under the Minimum Wages Act

in 14 villages which were located in low wage pocket areas of the State. The question of extending the provisions of the Act to agricultural labour in additional areas is under the consideration of the Government.

SRI S. VEMAYYA:— ఈ 14 గ్రామాలు ఏవో వివరంగా తెలుపుతారా? వాటినిగురించి ఏమైనా periodicals fix చేశారా? అవిఎట్లా పని చేస్తున్నాయో ప్రభుత్వానికి నివేదికలు వస్తున్నాయా?

THE HON. SRI G. LATCHANNA:—మొదటి భాగానికి జవాబు:-

ఓబూరు, కందుకూరుతాలూకా, నెల్లూరుజిల్లా.

గూడూరు, కందుకూరుతాలూకా, నెల్లూరుజిల్లా.

కావలి, కావలితాలూకా, నెల్లూరుజిల్లా.

నాగినేనిగుంట, ఉదయగిరితాలుకా, నెల్లూరుజిల్లా.

చిట్టిచెర్ల, వాయిల్పాడుతాలూకా, చిత్తూరుజిల్లా.

కమ్మలి, చిత్తూరుజిల్లా.

వల్లాపాలెం, గూడెంఏజన్సీతాలూకా, విశాఖపట్నంజిల్లా.

బుడాలసింగి, సోంపేటతాలూకా, శ్రీకాకుళంజిల్లా.

బంజరయువరాజపురం, సోంపేటతాలూకా, శ్రీకాకుళంజిల్లా.

కొత్తూరు, పార్వతీపురంతాలూకా, శ్రీకాకుళంజిల్లా.

వెంకటాపురం, నూగూరుతాలూకా, తూర్పుగోదావరిజిల్లా.

ధర్మవరము, పిఠాపురంతాలూకా, తూర్పుగోదావరిజిల్లా.

అరుణాచలపురం, నూగూరుతాలూకా, తూర్పుగోదావరిజిల్లా.

కత్తిగూడెం, నాగూరుతాలూకా.

Mr. SPEAKER:— ఏమైనా periodical reports ఉన్నాయా అని అడుగుచున్నారు.

THE HON. SRI G. LATCHANNA:— ఇప్పుడు పీరియాడికల్ రిపోర్ట్సు ఏవీ లేవు.

SRI G. YELLAMANDA REDDI:— అధ్యక్షా, ఈ గ్రామాలు నిర్ణయించడములో వ్యవసాయకూలీలు చాలా తక్కువగా వున్నటువంటి వెనుకబడిన ప్రాంతాలు నిర్ణయించారు. బాగా develop అయిన గుంటూరు, కృష్ణా, నెల్లూరు

జిల్లాలోని కొవ్వూరుతాలూకాలోని గ్రామాలు ఎందుకు నిర్ణయించలేదు. ఆ5కంగా చేయడంలో ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటి ?

THE HON. SRI G. LATCHANNA :—ఉద్దేశ్యము మాత్రము సరియైనదే. ముందు ప్రారంభించేటప్పుడు అది సక్రమంగా అమలు జరగునా అనే విషయమై experiment చేసుకోవడము మంచిదని, అందువల్ల తక్కువ wages ఉన్న చోట ఇవి ప్రారంభించమనే ప్లానింగు కమీషనువారి సలహాప్రకారం ప్రభుత్వముచేసింది యెల్లమందారెడ్డిగారి వుద్దేశ్యముపై మాత్రము కాదు.

SRI V. VISWESWARA RAO :— దీనిని తక్కువ గ్రామాల్లో నిర్ణయించారని తెలుస్తున్నది. Minimum Wages Act ప్రకారము వ్యవసాయ కూలీలకు ఇస్తున్నట్లు చెప్పడానికి మెషినరీ ఏమైనా ఉన్నదా ? ఏ విధముగా నడస్తున్నది.

THE HON. SRI G. LATCHANNA :— Wages fix చేశాము. ఎక్కడ అయినా అమలుజరగకుండా ఉన్నాయని ఎవరు అయినా తెలియచేస్తే తప్పకుండా విచారిస్తాము.

SRI P. VENKATASUBBAYYA :— వ్యవసాయకూలీలకు కనీస వేతనాలు నిర్ణయించారు. వ్యవసాయపంటలకు కనీస రేట్లు నిర్ణయించందే basis మీాద దానిని నిర్ణయించారు ?

THE HON. SRI G. LATCHANNA :— వ్యవసాయకూలీల కనీసవేతనాలు అనే సమస్యకు దీనికి ఏ మాత్రము సంబంధంలేదు.

SRI P. SUNDARAYYA :— ఈ కనీసవేతనాలు ఇప్పించడం ప్రతి వ్యవసాయకూలీకి భూమి ఇవ్వనంతకాలము అసంభవమని మంత్రిగారికి తెలుసునా?

THE HON. SRI G. LATCHANNA :—భూమి ఇవ్వడానికి, వ్యవసాయ కూలీలకు అంత సంబంధములేదని నా ఉద్దేశ్యము.

SRI P. SUNDARAYYA :— ఈ రోజు ప్రతిగ్రామములోనూ కూడా, ఈ14 గ్రామాలలోనూ కూడా, పనిలేకుండా, వేలకొలది వ్యవసాయకూలీలువున్నారని, మీారు పెట్టేటట్టువంటి కనీసవేతనాలువారికి ఇవ్వాలంటే కొస్తోకూస్తో భూమి వుంటే గాని ఆ నిర్ణయాన్ని అమలు జరుపలేరనే సంగతి ప్రభుత్వమునకు తెలుసునా?

THE HON. SRI G. LATCHANNA :—భూముల పంపకానికి కనీస వేతన నిర్ణయ సిద్ధాంతానికి సంబంధములేదు.

SRI P. SUNDARAYYA :—ఈ వ్యవసాయ కూలీలకు వారు ఏర్పరచిన కనీసవేతనాలు ఆయాగ్రామాల్లో ఇప్పించేదానికొఱకు ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ల లాగానే కనీసవేతనాల ఇన్‌స్పెక్టర్లను ప్రభుత్వము ఏర్పాటుచేస్తుందా ?

THE HON. SRI G. LATCHANNA :—ఇప్పుడు కనీసవేతనాల నిర్ణయవిధానము రాష్ట్రములో ఇతరచోట్లకూడా అమలు జరపాల్సిన విషయము పరిశీలనలోవున్నది. ఆ పరిశీలనలో, ఇప్పుడు గౌరవసభ్యులు వేసినప్రశ్నలు అన్నీ పరీక్షింపబడుతున్నాయి.

SRI A. SATYANARAYANA MURTHI :—కనీసవేతనాలు నిర్ణయించేటప్పుడు భూమిలో పండినటువంటిపంటయొక్క ధరనుబట్టి నిర్ణయిస్తారా లేక ఆ ధరకు సంబంధము లేకుండానే నిర్ణయిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ప్రస్తుతము నిర్ణయము జరుగుతున్నది. ఆయాప్రాంతాలలో ఉన్నటువంటి cost of living, అక్కడ వున్నటువంటి ధరవరలు, ఆహారపదార్థాల ధరవరలు, ఈరెంటిని బట్టి నిర్ణయిస్తారు.

SRI G. NAGESWARA RAO :—ఇప్పుడు 1½ రూపాయిలు కూలి నిర్ణయించిన తరువాత ఈ 14 గ్రామాలలోను ఎంతవరకు ఆరేటు అమలు జరిగింది? అసలు అమలు జరుపడానికి అవకాశము ఎంతవరకు కల్పించబడినది తెలియచేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఈ ప్రశ్న ఇంతకుముందు వచ్చింది. సమాధానము చెప్పాను.

SRI B. SANKARAIAH :—ఇప్పుడు ఫ్యాక్టరీలోవుంటే కార్మికులకు కూలి నిర్ణయించి అమలుజరిపే అనుభవము వున్నదికదా ? నిర్ణయాలు అమలు జరుపడానికి తగిన చర్యతీసుకోకుండానే అమలుజరుగుతాయని ప్రభుత్వం భావిస్తున్నదా? ఇకమీదట వీటిని అమలు జరుపడానికి ప్రభుత్వము వెంటనే చర్యతీసుకుంటుందా ?

MR. SPEAKER :—It has already been answered.

THE HON. SRI G. LATCHANNA :—ప్రతి పక్షనాయకుడు వేసిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానములలోనే దీనికి కూడా జవాబు వుంది.

SRI PRAGADA KOTAIAH :—ఎగుడు, దిగుడులను అనుసరించి ఈ కనీస వేతనములను మార్పు విధానము ఏమైనా ఉన్నదా ?

THE HON. SRI G. LATCHANNA :—అమలలో ఉన్న ప్రాంతాలలో ఏ విధముగా అమలు జరుగుచున్నది, ఇతర ప్రాంతాలలో కూడా అమలు చేయవలసివచ్చినప్పుడు ఏఏ సమస్యలను మనము గమనించాలనే భాగము పరిశీలనలో ఉన్నదని, ఇప్పటికి 3 సార్లు చెప్పాను. ఇది 4 వ సారి.

*Bus route from Markapur station to the Town.*

247

* Q. No. 612 : SRI N. VENKATAYYA :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state :

(a) whether any representation has been received on 28th September, 1954 from Sri N. Venkatayya, M.L.A., regarding throwing out of employment of 60 families of jutkamen and single bullock cartmen on account of the opening of a bus route for a small distance of 2½ miles from Station to Markapur town in Kurnool District ; and

(b) the action taken thereon ?

THE HON. SRI. D. SANJIVAYYA :—

The answer is in the affirmative.

It was recorded as no action was considered necessary.

SRI C. SUBBARAYUDU :—అక్కడ bus route యిచ్చినందువల్ల ఎంతోమందికి నిరుద్యోగము ఏర్పడింది కదా; వారందరికి వేరే వృత్తి కలుగజేసేందుకు ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA :—లేదండి.

*Poultry Farming.*

248.

* 279 (A)Q :—SRI S. VEMAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state;

The amount of money spent on (i) Government,

(ii) subsidised Poultry Farming in the State for 1954 ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(i) Amount spent on Government Poultry Farms: Rs. 41,669-13-10.

(ii) Amount spent on Subsidised Poultry Farms: Rs. 1,522-2-6.

SRI S. VEMAYYA :—ఈ subsidised poultry farms ఎక్కడెక్కడ ఉన్నాయి.

THE HON. SRI B. GOPALA REDDI :—చిత్తూరు జిల్లాలో బురకాయలకోటదగ్గర ఉన్నది.

SRI P. SREERAMULU:—ఏరకమైన కోళ్లున్నాయో తెల్పుతారా?

THE HON. SRI B. GOPALA REDDI :—అన్నిరకములైన కోళ్లు ఉన్నాయి.

*Architect to the Andhra Government.*

249.

* 547—Q :—SRI S. VEMAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state :

(a) the pay of "Vastu Sastra" (వాస్తు శాస్త్ర) Adviser per month ; and

(b) his qualifications ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The Consulting Architect is an Officer employed on contract and his pay has been fixed at Rs. 900 per month in the scale of Rs. 700-100-2-1,000 in addition to the dearness allowance of Rs. 100 per month.

(b) @. G. D. Arch : (Bombay)

L. A. I. I. A.

@. Government Diploma in Architecture ; Bombay.

L. Associate of the Indian Institute of Architects.

SRI S. VEMAYYA :—మన రాష్ట్రములో యీ qualifications ఉన్నవారు, మనకు పనికివచ్చేవారు ఎవరూ లేరా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—రాష్ట్రము ఏర్పడిన తర్వాత ఇటువంటి ఉద్యోగాలు కావాలని ప్రయత్నము చేసినాము. Service Commission కు చెప్పినాము. వారు advertise చేసినారు. applications వచ్చినవి. సరైన qualifications లేకపోవడంవల్లనే మరొకరిని contract మీద తెచ్చుకున్నాము.

SRI R. B. RAMAKRISHNA RAJU :—వీరికి వాస్తుశాస్త్రముకూడా తెలుసునా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—మొదట advance copy వచ్చినప్పుడు వాస్తుశాస్త్రమంటే చాలా బాధపడ్డాను. కాని తరువాత architecture అని తెలిసినది.

SRI S. K. V KRISHNAVATHARAM :—ఈ వాస్తుశాస్త్ర adviser తోపాటు, మంత్రుల swearing in ceomony కి, session పెట్టేటప్పుడు మంచిరోజు చూచుటకు, ఇంకేదైనా ముహూర్తములు పెట్టుటకోసము జ్యోతిషశాస్త్రజ్ఞుణ్ణికూడా నియమిస్తారా. ఇప్పటికే ముహూర్తములు సరిఅయినవి కావని దానివల్ల కొన్ని అనర్థకములు జరిగినవని ప్రజలు అనుకొనుచున్నారు. కాబట్టి దీని విషయం ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—మిత్రులు కృష్ణావతారంగారికి తెలియకపోవచ్చును. మంత్రులలోనే శాస్త్రజ్ఞులు ఉన్నారు, ఆ డిపార్టుమెంటు మన కళావెంకట్రావుగారిది.

*Money Lending by individuals.*

250.

* 724 - Q : SRI PRAGADA KOTAIAH :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

whether there is a proposal to prohib it money lending by individuals and to bring in a legislation to that effect ?

THE HON. SRI. K. CHANDRAMOULI :—

No, Sir. (లేదండి)

SRI K. V. S. PADMANABHA RAJU :—అధ్యక్షా! మద్రాసురాష్ట్రములో ఉంటునప్పుడు ఈ వివరములను సేకరించుటకు శ్రీ బి.వి.నారాయణస్వామిగారి

అధ్యక్షతన ఒక కమిటీఉండేది. అలాగే మన ప్రభుత్వములో కూడా ఏదైనా ఒక కమిటీఉన్నదా ? లేకపోతే వేయడానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—మద్రాసు రాష్ట్రము ఉమ్మడిగా ఉన్నప్పుడు కొంత ఆలోచనజరిగింది. తరువాత ప్రస్తుత ప్రభుత్వము కూడా యితర రాష్ట్రాలలో ఉన్నటువంటి money lending bills తెప్పించి Revenue Board ఆలోచించడానికి ప్రయత్నిస్తున్నది.

SRI PRAGADA KOTAIAH:—రైతులకు పరపతిసౌకర్యాలు పూర్తిగా సహకార సంఘములద్వారా కల్పించాలనే ఆశయము ప్రభుత్వానికి ఉన్నదికదా ; అలాంటి సమయములో వ్యక్తులద్వారా ఈవడ్డీ వ్యాపారము జరిగించటానికి ఏదైనా చట్టము తీసుకురావడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ? లేదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదని ఇదివరకే చెప్పాను.

SRI P. SUNDARAYYA :— వడ్డీవ్యాపారము చేసేవాళ్ళకు కనీసము licences ఇచ్చేటందుకు ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఒక సమగ్రమైన చట్టము తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

SRI L. LAKSHMANA DAS :—అసలు దేశములో ఎంతమంది money lenders ఉన్నారో, వాళ్లు ఎంతెంత అప్పయిస్తున్నారో తెలుసుకోడానికి ప్రభుత్వము ప్రయత్నిస్తున్నదా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరేప్రశ్న వేయాలి.

*Ex-T.B. patients Colony.*

251.

* 161—Q : SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether there are proposals with the Government to start an ex - T. B. patients' colony for each Sanitorium ?

THE HON. SRI K. VENKATA RAO :—

A suggestion has been made that a Rehabilitation centre for ex-T.B. patients should be started under the Second Five Year Plan. The matter will be considered by the Government in due course.

MR. SPEAKER :—Questions Nos. 252 and 253 can be answered together.

*Afforestation in Forest Areas.*

252.

* •644 - Q : SRI P. GOPALAKRISHNA REDDY : Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government are aware that the enforcement of the rules relating to afforestation in the forest areas in the estates taken over in Nellore district has caused difficulties to the ryots ; and

(b) If so, what steps do the Government propose to take to minimise those difficulties ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(a) So far as the Government are aware, the afforestation in the forest areas in the estates taken over in Nellore District has not caused any difficulties to the ryots who are now allowed to enjoy all the rights they had under the Zamindari regime.

(b) Does not arise.

*Disafforestation of Forests.*

253—

*903: Q.—SRI M. RAJESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state:

whether there is a proposal with the Government for the disafforestation of certain forests in the State and assign the same for agricultural purposes ?

THE HON. SRI B. GOPALA REDDI :— No, Sir.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా! రైతాంగమునకు ఇబ్బందులు కలుగజేయరని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఈ విషయములో ముఖ్యమంత్రిగారు నెల్లూరు వచ్చినప్పుడు Planning Board వారు, M.L. As. కూడా, నివేదించారు. దీనిని గురించి ప్రభుత్వము consider చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—Consider చేయడానికి ఆక్షేపణలేదు. తీసుకున్న జమీందారీలలో అంతకుముందు ఎటువంటి విధానము ఉన్నదో అటువంటి విధానమునే యీనాడుకూడా అనుసరిస్తున్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Forest areasలో ఉపయోగము లేనటువంటి భూములను సాగుచేసుకుంటున్నారు. సాగుచేసేవారికి ఆ భూములను యిచ్చేవిషయము ఆలోచిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—అక్కడక్కడఉంటే పరిస్థితులనుబట్టి ఆలోచిస్తారు. అంతేగాక ముఖ్యముగా అనేక స్థలములలో ఇంకా ఎక్కువగా అడవులు పెంచాలని గవర్నమెంటు ఆలోచిస్తున్నది.

SRI P. SUNDARAYYA:—ఆ రోజులలో రైతాంగానికి ఎట్టి హక్కులు ఉన్నాయో అటువంటి హక్కులు ఇప్పుడుకూడా ఉన్నాయన్నారు. జమీందారుల రోజులలో రైతులు ఈ forests విషయములో అనేకకష్టాలు పడుతున్నారు అనేది వాటిని రద్దుచేయడము ఒక కారణము. ఇప్పుడుకూడా అనేకకష్టాలు పడుతున్నారని మంత్రిగారి భావమా ?

THE HON SRI B. GOPALA REDDI :—సరైన నిర్ణయములుచేసి యిబ్బందులులేకుండా చేయవలెనని అనుకుంటున్నాము. అవి అమలుజరిగేలోపల ఇది వరకు పద్ధతే అనుసరించాలని మేము ఉత్తరువులు జారీచేశాము. త్వరలోనే నివారించ డానికి ప్రయత్నము చేస్తున్నాము.

SRI R. B. RAMAKRISHNA RAJU :—కొన్ని జాగాలలో ఆ ఉత్తరువు అమలు జరుగలేదని తెలుస్తున్నది. ముందు జమీందారీ ఇలాకాలో ఉన్నప్పుడు రైతులు ఏమిఅనుభవిస్తున్నారో ఆహక్కులకు భంగము కల్గినదని గవర్న మెంటుకు తెలుసునా?

THE HON. SRI B. GOPALA REDDI :—కొన్ని complaints వస్తున్నాయి. కాని అంతకుముందు ఎటువంటివిధానము అమలులో ఉన్నదో దానినే అనుసరిస్తున్నాము. అంతకుముందు ఇది ఉన్నది, అది ఉన్నది అని ప్రజలు చెప్పు చున్నారు కాని విచారిస్తే ఏమీలేదు. జమీందారులే కొంతపన్ను వసూలుచేస్తుంటే వారని చెప్పబడుతోంది. ఏమైనప్పటికి యీ కష్టమును నివారించడానికి ప్రభుత్వము ఉత్తరువు చేసినది.

SRI M. NAGI REDDI :—చెట్లుచేమలులేని forest బంజర్లను ఎన్నో ఏండ్లనుండి సాగుచేస్తున్నారు. ఉదాహరణకు వినుకొండతాలూకాలో ఒక

labour colonisation society 1943 నుంచి ప్రభుత్వ అనుమతిమీద ఇప్పటి వరకు పనిచేస్తున్నది. ఇప్పుడు ఎందుచేతనోగాని వాళ్ళను evict చేస్తున్నారు. 10 సం॥ నుంచి సాగుచేసుకుంటున్నవారికి మళ్లీ భూములు యివ్వడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఆలోచిస్తున్నారు. వారికి తాత్కాలికముగా, బహుశా వినుకొండ తాలూకాలో భూములు ఇచ్చినారేమో అని జ్ఞాపకమున్నది. కాని ఎక్కువ అడవులను వృద్ధిచేయాలని అనుకొనుచున్నాము. ఆంధ్రలో ఇప్పుడు 25% అడవు లున్నాయని, 33% వరకు ఉంటే బాగుంటుందని శాస్త్రిజ్ఞులు చెప్పుచున్నారు. కాని చాలాకాలమునుంచి సాగుచేస్తున్నవారినిగురించి ప్రభుత్వము ఆలోచిస్తుంది?

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా! రైతుల కష్టాలు నివారించడానికి ప్రభుత్వము విచారిస్తున్నదని మంత్రిగారు సెలవిచ్చారు. ఈ యిబ్బందులు తొలగడానికి estateలలో pending గా ఉన్న కేసులను ఆపమని మంత్రి లచ్చన్నగారు వెనుక orders pass చేసినారు. మళ్ళీ ఇప్పుడు కేసులు పెట్టమని order చేసినట్లు తెలుస్తున్నది. కాబట్టి అది settle అయ్యేవరకు ఈ కేసులు ఆపమని ఇప్పుడు ప్రభుత్వము పూర్వముమాదిరే ఆర్డర్లు పాస్ చేస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :—మేకల విషయమై కొంచెము ఉదారముగా ఉండమని ఉత్తరువులు చేసినాము.

SRI A. KALESWARA RAO :—ఈ అడవులలో రైతుల హక్కులు అనేవి ఒక్కొక్క estate.లో ఒక్కొక్కమాదిరిగా ఉన్నవి. అలాకాకుండా మామూలుగా వాళ్ళకట్టె, కంపతెచ్చుకోడానికి, గృహమునకు కావలసిన కలప సామాను తెచ్చుకోడానికి, పశువులను మేపుకొనుటకు - ఆంధ్రరాష్ట్రమంతా జమీందారీలలో ఉన్న అడవులనుంచే కాకుండా గవర్నమెంటు అడవులనుంచికూడా తెచ్చుకోడానికి ఒకేరూలు ఉండేటట్లు ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—అలాచేయడానికి ఆక్షేపణ లేదు. కాని నేనుచెప్పిన విషయం, అడవులను పెంచాలన్నది, జ్ఞాపకము పెట్టుకొంటే మంచిది. అందువల్ల రైతులకు ఇబ్బంది లేకుండా ఉండేటట్లు ప్రయత్నం చేస్తాము ?

SRI SHEIK MOWLA SAHEB — అధ్యక్షా! ఈ estate గ్రామాలు కొన్ని అడవులలోనే ఉన్నవి. అడవులను అభివృది చేయాలంటే, వాళ్ళ

లేచిపోతే, గ్రామాలు నజారతు అవుతవి. నజారతు అయిన తరువాత యీ అడవులు ఎందుకనే విషయం ప్రభుత్వం గుర్తిస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI :— అడవులు కేవలం గ్రామాలకోసము కాదు. మొత్తం దేశముకొరకు. ఆ మాదిరిగా ఎక్కడా నజారతు కాలేదని అనుకుంటున్నాను.

SRI P. NARASIMHAPPA RAO:—చాలా కాలంనుంచి కొండవాళ్లు సీతంపేట ఏజన్సీలో పోళ్లుకొట్టుకుని జీవిస్తున్నారు. పోళ్లు సాగుచేయడానికి వీలు లేదని ఆజ్ఞాపించారని చెబుతున్నారు. వాళ్లకు అదేవృత్తి కాబట్టి ఏదైనా ఆలోచిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—వారికి అట్టే ఇబ్బంది లేకుండా వుండడానికి చూస్తాము.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Forests పెంచడానికి ఎవరికీ అభ్యంతరంవుండదు. అయితే వున్నచోట్లనే intensify చేయడమా? సామాన్యపు పైర్లువేసే స్థలాల్లోకూడా forests వేస్తే కష్టంగా వుంటుంది. అందుచేత forests వున్నచోటనే intensify చేయడం బాగుంటుందనే సంగతి ఆలోచిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— Intensify చేయడం ఒకపద్ధతి; రెండవపద్ధతి area ను ఎక్కువచేయడం. లేకపోతే 33% ఎట్లావస్తుంది?

*Area covered by Nandikonda Project in Markapur Taluk.*

254—

* 611 Q:—SRI N. VENKATAYYA :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the extent of area that would be benefited by the Nandikonda Project in Markapur Taluk in Kurnool District ; and

(b) whether lift irrigation will be provided for the entire Taluk in future from the Nandikonda Project ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) 5,891 acres of dry.

2,945 acres of wet.

(b) There is scope to provide irrigation facilities to the areas west of the canal by lift irrigation after cheap power is available.

*Cess fund received from the Centre.*

255—

* 521 Q.—SRI S. NARAYANAPPA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether this Government have received cess fund from the centre for the year 1954-55 and if so, how much ;

(b) the amount received in the previous year ; and

(c) the various items of expenditure under each head ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) Yes, Sir.

for 1954-55————Rs. 49,03,830-9-0.

(b) Rs. 32,73,718 for six months from 1st October, 1953 to 31st March, 1955.

(c) A statement* is laid on the table of the House.

SRI S. NARAYANAPPA :—ఆంధ్రదేశంలో 656 చేనేత పారిశ్రామికుల సొసైటీలువున్నాయి. ఇందులో బకాయిలుపడిన చేనేత పారిశ్రామికులకు కూడా cess fund నుంచి share capital, అదనంగా నూలు, రంగులు వగైరాలు ఇచ్చేప్రయత్నంచేస్తే చేనేత పారిశ్రామికులకు పనికల్పించడానికి వీలువుంటుంది. ఆ విధానం అనుసరిస్తారా ?

THE HON. SRI K. VEKATA RAO :—ఆ విధానం అనుసరించడానికి వీలులేదు. ఆ విధానం అనుసరిస్తే మంచివాళ్ళను చెడ్డవాళ్ళను కలిపినట్లు అవుతుంది.

*Japanese Method of Cultivation.*

256—

* 736 Q:—SRI P. GOPALAKRISHNA REDDY :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the extent of land cultivated in this fasli under the Japanese Method of Cultivation in Nellore District ; and

*Vide Appendix II at page 184 *infra*,

(*b*) whether the Government are giving any subsidy to the ryots who are doing Japanese Method of cultivation ?

THE HON. SRI B. GOPALA REDDI :—

(*a*) 3,413 acres.

(*b*) No, Sir.

*Radio Broadcasting Station at Kurnool.*

257—

* 617 *Q*:—SRI P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

whether there is any proposal to locate a Radio Broadcasting Station at Kurnool ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

This Government requested the Government of India to provide a Medium-wave transmitter at Kurnool. But the Government of India have replied that it would not be possible to put a transmitter at Kurnool during the First Five Year Plan period.

SRI C. SUBBARAYUDU :—దానిని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని ప్రభుత్వం కోరుతుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—కోరుతూనే వున్నాము.

*Resolutions passed in the State Handloom Advisory Committee.*

258—

* 587 *Q*:—SRI S. NARAYANAPPA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(*a*) whether the Government are in receipt of the resolutions passed in the State Handloom Advisory Committee held on 4—12—1954 ; and

(*b*) if so, the action taken by the Government regarding the resolutions ?

THE HON. SRI K. VENKATA RAO :—

(*a*) Yes, Sir.

(a) whether it is a fact that there are no members in the State Handloom Board representing Tamil Weavers in Chittoor District ; and

(b) whether the Government will please consider the need to nominate a member from Chittoor District to the State Handloom Board ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) There is no member on the State Handloom Board representing Tamil weavers in Chittoor District.

(b) The members of the State Handloom Committee represent the interests of the handloom industry in general. Government do not consider it necessary to make nominations district-wise.

*Loans granted to Industrialists.*

261—

* 875 Q:—SRI PRAGADA KOTAIAH :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) the upper limit of a loan that can be granted to an industrialist running other than cottage industries under the State Aid to Industries Act ; and

(b) the amount of loans sanctioned and disbursed to such industrialists during the year 1954–55 ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) the present upper limit of a loan that can be granted under the State Aid to Industries Act to an industrialist running other than cottage industries is Rs. 2 lakhs in each case.

(b) The amount of loans sanctioned and disbursed to industrialists during the year 1954–55 is Rs. 1,16,500.

[Note : An asterisk (*) at the Commencement of a speech indicates revision by the member]

12.00 noon.

# BUDGET FOR THE YEAR 1955-56.

## Voting of demands for Grants—(Continued).

## DEMAND IX—HEADS OF STATES, MINISTERS AND HEADQUARTERS STAFF.

THE HON. SRI B. GOPALA REDDI :—Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I move—

"That the Government be granted a sum not exceeding Rs. 67,12,600 under Demand IX—Heads of States, Ministers and Headquarters Staff."

ఇది చాలా ముఖ్యమైన Demand. గవర్నరుకు సంబంధించిన ఖర్చు, మంత్రులమీద జరిగేటటువంటిఖర్చు, Chief Secretariat, Board of Revenue, Inspector GeneralLo of cal Boards and Municipal Councils, Public Services Commission, Local Fund Audit మున్నగునవన్నీ కూడా ఈ Demand క్రిందనే వున్నవి. ఈ demand లో వున్నటువంటి విషయాలు కొంతవరకు ఈ గవర్నమెంటుకు సంబంధించినవి కావు. అవి మనం vote చేసేటటువంటి విషయాలుకూడాకావు. President ఆమోదంతో మామూలుగా గవర్నరుమీద ఖర్చయేటటువంటి విషయాలు కొన్నివున్నాయి. Discuss చేయవచ్చు కాని vote చేయడానికి వీలులేని కొన్నివిషయాలున్నాయి. ఈ విషయాలు చర్చించేటప్పుడు గవర్నరుగారికి ఉచితమైనటువంటి హోదా, మర్యాద, మనం యివ్వవలసి ఉన్నదనేటటువంటి విషయాన్నికూడా గుర్తిస్తారని ఆశిస్తూ నేను Demand ప్రతిపాదిస్తున్నాను.

MR. SPEAKER :—The motion before the House is—

"That Government be granted a sum not exceeding Rs. 67,12,600 under Demand No. IX—Heads of States, Ministers and Headquarters Staff."

229—

(437) SRI P. SUNDARAYYA :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State. Ministers and Headquarters Staff by ... ... Rs. 1,00,000

(మంత్రుల జీతాలు, ప్రయాణపు ఖర్చులు, ఇంటి అద్దెలు చాల ఎక్కువగా ఉన్నందున, వాటిని తగ్గించుటగురించి చర్చించుటకు.)

230—

(438) Sri P. SUNDARAYYA :—Sri I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 8,800

(గవర్నరు పదవిమీద ఆయన కార్య కలాపాలమీద, గృహసిబ్బందిమీద ప్రయాణఖర్చులమీద, రాజభవనఖర్చులక్రింద చాలఅధికంగా అనవసరంగా ఖర్చులవుతూంది కాన.)

231—

(431) Sri P. SUNDARAYYA :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

ప్రభుత్వ కార్యకలాపాదులను, తెలుగులో నిర్వహించడానికి తగినచర్యలు తీసుకోలేదు కాన.

232—

(432) Sri P. SUNDARAYYA :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(ప్రభుత్వ కార్యాలయాలను, మద్రాసునుండి ఇంకా ఆంధ్రప్రాంతానికి తీసుకొని రాలేదు కాన)

233—

(433) Sri P.SUNDARAYYA :—Sir I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

1. పెద్ద ఉద్యోగస్థుల జీతాలు 500-600 రూపాయలవరకు జీతాలు తీసుకొంటున్నవారికి తగ్గించనందుకు.

2. చిన్న ఉద్యోగస్థుల జీతాలు, నాన్‌గెజెటెడ్ ఉద్యోగస్థుల జీతాలు అలవెన్సులు, వారి కుటుంబపోషణకు కనీస అవసరాలకు కావలసినట్లు పెంచనందుకు.

3. వారిపై రహస్య సర్వీసు నిబంధనలను రద్దుచేయనందుకు.)

234—

(434) SRI P. SUNDARAYYA :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600
for Heads of State, Ministers and Head-
quarters Staff by ... ... Rs. 100

(స్థానిక పరిపాలనను పెంపొందించకుండా, క్రింది పంచాయితీ బోర్డులవరకు ప్రభుత్వఉద్యోగులను, కార్యనిర్వాహక ఉద్యోగులుగా నియమించి, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల కెట్టి అధికారములు లేకుండాజేస్తూ ఉన్న ప్రభుత్వ విధానమును చర్చించుటకు.)

235—

(435) SRI P. SUNDARAYYA :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600
for Heads of State, Ministers and Head-
quarters Staff by ... ... Rs. 100

(ప్రభుత్వ ఉద్యోగస్థులు ప్రజల అవసరాలను తీర్చడానికి పూనుకోకుండా ప్రజలపై పెత్తనము చెలాయించేవారుగా ప్రవర్తిస్తున్నందుకు, కడకు ప్రజలచే ఎన్నుకోబడిన శాసనసభ్యులకుకూడ జవాబు వ్రాయడముగాని, వారు తెలియజేసిన సమస్యలపై తగిన చర్య తీసుకోవడము కాని లేనందుకు.

MR. SPEAKER :—Now we come to cut motion No. 236. It raises a controversial issue. It runs as follows :—

To reduce the allotment of Rs. 67,12,600
for Heads of States, Ministers and Head-
quarters Staff by ... ... Rs. 100

గవర్నరు పదవి, వారి కార్యకలాపాలకోసం డబ్బుచాలా ఎక్కువగా ఖర్చు అవుతున్నది కాన...

SRI P. SUNDARAYYA :—Ruling ఇచ్చేముందు కొన్ని విషయాలు మీముందుకు తీసుకురాదలచుకున్నాను. గవర్నరుకోసం ఖర్చుపెట్ట దలచినటువంటి పద్దులనుంచి తగ్గించాలని కోత తీర్మానము యివ్వలేదు. శాసన సభకు ఏ పద్దుపైనయితే vote చేసేదానికి అధికారం వున్నదో ఆ పద్దునుంచే 100 రూపాయలు తగ్గించమన్నాను. ఐతే President గారి order ద్వారా చేరిన items బడ్జెటులో voting కు రావు. వాటినిగురించి నేను కోత ప్రతిపాదించలేదు. కాని ఆ విషయంలో ఎంత ఖర్చవుతుంది? ఏరీతిగా అవుతుంది? President గారి order ప్రకారం ఖర్చుచేస్తున్నారా, లేదా? అనే విషయాలన్నింటినీ చర్చించేదాని కోసము నేను కోత ప్రతిపాదింపదలచాను. అవి చర్చించేదానికి Constitutionలోని 203వ ఆర్టికల్ బట్టి అవకాశం వున్నది. దానిలో

203—

(1) "So much of the estimates as relates to expenditure charged upon the Consolidated Fund of a State shall not be submitted to the vote of the Legislative Assembly, but nothing in the clause shall be construed as preventing the discussion in the Legislature of any of those estimates." అని ఉన్నది.

ఇది ఇక్కడున్న విషయం. Constitution ప్రకారం ఆ items ను శాసనసభ vote కు పెట్టడానికి వీలులేదని, ఆ estimates చర్చించేదానికొరకు శాసనసభకు సంపూర్ణమైన అధికారం వున్నది అని స్పష్టమౌతున్నది. ఆ సందర్భంలో కేవలం general గా చర్చించెదానికోసము కోత తీర్మానం ప్రతిపాదించ వీలులేదని ఒక వాదన తీసుకురావచ్చు. కాని general discussion అంతా parliamentary సంప్రదాయం ప్రకారంగా కొన్ని పాలసీలగురించి general గా ఆలోచించేదానికోసమే. ప్రతి ఒక్క department గురించి దానిలో చర్చించడానికి సమయంరాదు. నేను యిచ్చినటువంటి సవరణలో గవర్నరుకు యిచ్చినటువంటి డబ్బులో తగ్గించమని కోరడంలేదు. మంత్రులు దీనినిగురించి కేంద్రప్రభుత్వానికి యేమయినా చెప్పడంగాని, ఇతరత్రా గాని యేమీ చేయనందున దానిని చర్చించే అవకాశంకొరకు యీ రకంగా కోత తీర్మానం యిచ్చాను. కొన్ని items కు President గారియొక్క అనుమతికూడా లేకుండా, orders ఏమీ లేకుండా, charged items గా చూపించారనిచెప్పి ఋజువుచేస్తాను.

MR. SPEAKER :—That is not relevant to the subject.

SRI P. SUNDARAYYA :—ఈ కోత తీర్మానాన్ని ప్రతిపాదించుటకు అనుమతించాలని కోరుచున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU :—Chargeditems మీాద cutmotion లేక నే discuss చేయవచ్చుకదా ? మంత్రిగారి Motion మీాద cut motion యివ్వక నే discuss చేయవచ్చు. గవర్నరు జీతం తగ్గించే విషయం చర్చించేదికాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఏ సమస్యనయినా discuss చేయవచ్చు. Cut motion యివ్వడంలో ఒక వుద్దేశంవున్నది. అందుచేత cut motion ను rule out చేయడం సరైనదికాదని తెలియచేస్తున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, ఈ సందర్భంలో మనం తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరంవున్నది. దీనిపై vote తీసుకోడాన్ని నిషేధించవచ్చు. కాని చర్చించడానికి నిషేధించడాన్ని వీలులేదు. ఒక విషయం చర్చించడానికి మనకున్న మార్గాలు, ఒక proposition మూలంగా, తీర్మానంద్వారా, amendment ద్వారా లేకపోతే cut motion ద్వారా. ఏరూపంలోనయినాసరే చర్చించడానికి అవకాశంవున్నది. సుందరయ్యగారు చెప్పే దేమిటంటే, గవర్నరు సిబ్బందిపై ఖర్చు Charge item గా చేయడానికి వీలులేదు. అందుచేత cut motion తీసుకురావడానికి అవకాశంవున్నది. దీనిమీాద నా contention యేమిటంటే, యీ cut motion ను admit చేయకపోతే అసలు దీనిమీాద చర్చచేయడానికే వీలులేకుండా పోతుంది. మన పాతచరిత్ర తీసుకుంటే అసలు యీ గవర్నరుజీతంకూడా voted క్రిందకు తీసుకురావాలని కోరాము. ఏ పద్దుకూడా voted item కాకుండా వుండడానికి వీలులేదని చాలరోజులనుంచి ప్రయత్నంచేయడం జరిగింది. మాంటే ఫోర్డు సంస్కరణలుగాని, యితర సంస్కరణలుగాని చెప్పినది శాసనసభకు సర్వాధికారా లుండాలనే. ఏవేవి charged subject లో specific గా లేదు. అందువల్ల నేను cut Motion తేవచ్చు అనుకుంటున్నాను. Vote కువచ్చినపుడు త్రోసి పారవేయవచ్చు. అందుచేత యిది రావడానికి అవకాశంవున్నది.

MR. SPEAKER :—The question now before the House is whether this cut motion is admissible or not. We are not now discussing the scope of the discussion. We are now on the point whether the cut motion raised by Sri Sundarayya is admissible under the rules and under the Indian Constitution. Discussion, I want to bring to the notice of the House, is of two kinds, as indicated by the Constitution as well as the rules. One is, general discussion of the Budget. That is

over. So we are now not at that stage. We have now come to the stage of discussion on Demands. We are all aware that we have to conform to certain rules of relevancy. Here, the Hon. Chief Minister moved a Demand for certain expenditure under the Heads of States. That Demand is for an expenditure of Rs. 67,12,600. You must be aware, at the same time, that this Demand does not include any part of the expenditure on the Governor. The Demand is only for that sum which is votable. It does not cover charged amount, which is separately shown in the budget. So when we discuss this Demand we have also to observe the rules of relevancy and confine ourselves only to matters which are covered by the sum of Rs. 67,12,600. We cannot go beyond that. Otherwise the rules of relevancy will be ineffective and our discussion will have no limits or bounds. Taking that view of the matter, we cannot go into this question which Sri Sundarayya has raised under this cut motion. That is one aspect of the question.

The second is, there are several cut motions. As far as I could see, reading through the Parliamentary proceedings there are three kinds of cut motions. The first is of the kind as enumerated in one of the rulings given by the Speaker or President of the Parliament. It is to deny the grant altogether, not by a direct negative vote, but by reducing the whole grant to a ridiculous figure of one rupee, or half a rupee or a pie. That amounts to denying the grant. You cannot bring in a negative vote to deny the grant. By reducing it to a nominal sum of a rupee, or so, you are denying the grant. So that is one kind of cut motion. The other is to effect economy, as Mr. Sundarayya has done in the previous cut motion by omitting one item of expenditure, namely, Rs. 8,800. That is the second kind of cut motion. There is still a third kind, which is a token cut. The token cut generally raised any one specific issue. The rule regarding token cut motion is that only one specific issue should be raised, and on that specific issue the House would be called

upon to vote. Here, the specific issue raised by Sri Sundarayya relates to the expenditure on the Governor. Whether this House is competent to vote on that issue or not is the point for consideration. Article 203(1) of the Constitution of India specifically says, it should not be subject to a vote of the House. Under the guise of a cut motion as though it is a votable demand, Mr. Sundarayya has brought in that subject. I am afraid it offends the Constitution. Under Article 203(1) a charged expenditure should not be subject to a vote. Article 203(2) is clear on the point. It says :

> 'So much of the estimates as relates to other expenditure shall be submitted in the form of demand for grants.'

That is what the Hon. Chief Minister has done here. Under clause (2), he has brought in only that part of the expenditure which is votable. So this cut motion of Sri Sundarayya does not relate to votable expenditure. So in that view also we cannot consider this issue.

Sri Vavilala Gopalakrishnayya was raising the point, that voting is different from raising the issue. Now, supposing I allow him to raise this issue when this issue comes by way of a cut motion before the House, I cannot prevent him from voting thereon.

The third point is, can we vote on an issue like this? It means, can by a vote of this House an issue regarding the Governor's salary and other things, which is charged expenditure, be decided. That is what it comes to. It cannot be done. So, I rule the cut motion of Sri Sundarayya out of order.

237—

(35) SRI S. RANGANATHA MUDALIAR :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600
for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100.

(To discuss about the dislocation of normal district administration by reason of District Officials attending on Ministers in their tours).

239—

(54) SRI M. NAGI REDDI :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(అడ్మినిస్ట్రేషన్‌లో జరుగుతున్న అధిక వ్యయమును గురించి చర్చించుటకు.)

240—

(96) SRI M. NAGI REDDI :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(జిల్లాబోర్డుల ఎన్నికలను గురించి, పంచాయతీబోర్డు ఎన్నికలను గురించి, పంచాయతీ బోర్డుల హక్కులను గురించి, పంచాయతీ బోర్డులకు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు మధ్యన వస్తూన్న విభేదాలను గురించి చర్చించుటకు.)

241—

(133) SRI V. VISWESWARA RAO :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(ప్రభుత్వ పాలసీని గురించి చర్చించుటకు.)

242—

(147) SRI MD. TAHASEEL :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(1917 వ సంవత్సరపు ఆక్టు సరిగా అమలు పర్చనందుకు ఆ విషయమై చర్చించేందుకు.)

243—

(254) SRI PILLALAMARRI VENKATESWARLU :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(To discuss measures to reduce expenditure and reducing the salaries of Ministers by Rs. 500).

244—

(269) SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Sir I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(ఈనాటి ప్రభుత్వ కార్యవర్గ సెక్రటేరియేట్‌ను పునర్నిర్మించుటకు ఒకకమిటీని వేయవలెనని కోరుటకు.)

245—

(301) SRI VAVILALA GOPALAKRISHNAYYA :—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(మంత్రులు నెలకు, రు. 500 లను మించి జీతం తీసుకోవద్దని.)

246—

(319) SRI P. KODANDA RAMAYYA :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(To discuss the policy).

247—

(365) SRI S. VEMAYYA :—Sir, I beg to move—

To reduce the allotment of Rs. 67,12,600 for Heads of State, Ministers and Headquarters Staff by ... ... Rs. 100

(మంత్రులయొక్కయు, పెద్ద ఉద్యోగస్థులయొక్కయు జీతాలుతగ్గించి, చిన్న ఉద్యోగుల జీతాలు పెచ్చుచేయలేక పోయినందులకు.)

MR. SPEAKER :—Now the main Demand and the cut motions are before the House for discussion.

12·30 p.m.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, మనం చర్చచేసేటప్పుడు చాలా జాగ్రత్తగా చేయాలని మంత్రిగారు సూచించారు. తమరు కూడ అదేవిధంగా ఆదేశించారు. చర్చచేసేటప్పుడు ఏది discharged item, charged item మీద మనం చర్చచేయకవచ్చునా లేదా..........

MR. SPEAKER :—The Chief Minister has asked the House a grant of Rs. 67,12,000 for certain purposes. You discuss those purposes here. I have made it clear that we can discuss only matters which are placed before the House. It does not require any points of order.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, గవర్నరుగారు, మంత్రులు, వివిధ Heads of Departments, వీరియొక్క ఖర్చులను గురించి చర్చించేటప్పుడు ప్రభుత్వము చాలా డబ్బును, దుర్వినియోగం చేస్తున్నదని, చిన్నచిన్న ఉద్యోగస్థులకు, ప్రజోపయోగకరమైన పనులకు కావలసిన డబ్బును వినియోగించలేకుండా పోతున్నదనేది స్పష్టంగా చెప్పవలసియుంటుంది. ప్రభుత్వము ఎంత నిర్లక్ష్యస్థితికి వచ్చింది అనేదానికి ఒక ఉదాహరణ తీసుకొంటాము. President యొక్క order లో, గవర్నరుగారి వివిధ ఖర్చులక్రింద 2,11,500 రూపాయలకు మించకూడదనీ, తరువాత పన్నులు, electricity, వీటన్నిటికికూడ 1, 80, 000 రూపాయలకంటె ఎక్కువ ఖర్చుపెట్టకూడదనీ స్పష్టంగా నిర్వచించబడి యున్నది.

Sri P. Sundarayya] 25th July 1955]

అదేవిధంగా metre gauge, and broad gauge saloonsకు, 18,000 రూపాయలు మించి ఖర్చుపెట్టకూడదని ఈ order లో స్పష్టంగా ఉన్నది. ఇదివరకు పాతకాలమునాటి సాంప్రదాయాలు ఎట్టివైనా ఉండవచ్చును గాని, Government of India 1950 లో issue చేసిన Governor's allowances and privileges order ను, 16-1-1950 వ తేదీన Home Minister ఇచ్చినటువంటి notification ను, తరువాత ఆంధ్రరాష్ట్రమును ఏర్పాటుచేసేటప్పుడు ఆ రాష్ట్రానికి వర్తిస్తూ President గారు ఇచ్చినటువంటి order ను, ఈ మూడింటిని చూచినప్పుడు, గవర్నరుగారికోసం ఖర్చు సంవత్సరానికి, 2,11,500 రూపాయలకు మించకూడదని ఉంది. అందులో maintenance and repairs క్రింద, అనగా ఆయన ఉన్న ఇంటికి improvement చేయడానికి, తోటలు పెంచుకోడానికి, విద్యుచ్ఛక్తి, నీరుపనులు, ఇతర repairs, వీటికి 1,80,000 రూపాయలున్నూ, summary allowance, Military Secretary కి అతని సిబ్బదికి అయ్యేఖర్చు entertainment allowance వైద్యానికి కావలసిన సామగ్రి వగైరా, ఆయన కొన్నటువంటి furniture కు repairs చేసుకోడానికి, contract allowance, tour expenses, వీటన్నింటికి కలిపి 2,11,500 రూపాయలకు మించి ఖర్చుపెట్టకూడదని ఉన్నది. అంతకన్న మించి ఖర్చుపెట్టినట్లయితే 16-1-1950 వ తేదీన ఇచ్చినటువంటి order ప్రకారం "Except with the specific order of the Governor-General, which must be obtained in advance" Governor—General యొక్క అనుమతి ముందుగా తీసుకోవలసియున్నది. అది గవర్నరుజనరలు ఉన్నప్పుడు ఇచ్చినటువంటిఆర్డరు. ఇప్పుడు Presidentయొక్క అనుమతి ముందుగా తీసుకోవలెనని, ఇంతకుమించి ఏ మాత్రముకూడ ఖర్చుపెట్టకూడదని స్పష్టంగా order లో ఉన్నది. కాని 1954-55 లో ఈ రీతిగా ప్రెసిడెంటుగారు అనుమతించిన దానికన్నా అదనంగాఖర్చుపెట్టి ఆతరువాత సంవత్సరం ఫిబ్రవరినెలలో 'మేము అక్రమముగా అనుమతి లేకుండా ఎక్కువ ఖర్చుపెట్టినాము కనుక దీనిని సక్రమంగాచేయమని' ప్రెసిడెంటుగారివద్దకు పోవడము, దానిమీద ప్రెసిడెంటు ఒక ఆర్డరుపంపించడము జరిగింది. ఆ విధంగా పంపిన order లో

"In exercise of the powers conferred by Section......... the President hereby directs that the following amendment shall be deemed to have been made with effect from 1st April 1954 ;—

Sri P Sundarayya] [25th July 1955

In the Government of Andhra order, wherever the figure 80,000 occurs substitute by "1,20,000" అని order issue చేయబడింది. అందుచేత ముందుగా charged item గా చూపించవలసి నది ఖర్చుపెట్టేసి మార్చినెలతో ఆ financial year అయిపోతుం దనేటప్పుడు, ఫిబ్రవరినెలలో "మేము ఈరకంగా ఖర్చుపెట్టాము, orders కూడ మేము చూచుకోలేదు, ఇప్పుడు దయచేసి ఈ చిక్కులనుంచి తొలగిం చండి" అని అధ్యక్షునివద్ద మొరపెట్టుకొని ఆ amendment ను తీసు కొన్నారు. ఈ విధంగా ప్రభుత్వము ఎంత నిర్లక్ష్యంగా, ఎంత అజాగ్రత్తగా ఖర్చుపెట్టుతున్నదో తెలుసుకోవచ్చును. ఏదో ఒక తప్పుచేస్తే క్షమించవచ్చు ప్రజలు, ఢిల్లీప్రభుత్వము. కాని అంతటితో ఆగలేదు. ఈ order చూచినట్లయితే 1953-54 లో 3,04,750 రూపాయలుమాత్రమే ఖర్చుపెట్టుకోడానికి అధికారం ఉన్నది. కాని 3,09,394 రూపాయలు ఖర్చుపెట్టారు అంటే 4,644 రూపాయలు ప్రెసిడెంటు అనుమతి లేకుండా ఎక్కువ ఖర్చుపెట్టారన్నమాట. ఇవి విని ముఖ్య మంత్రిగారు పెదవులు చప్పరిస్తున్నారు. అంటే, కోటానకోట్లుగా దుర్వినియోగం అవుతున్నప్పుడు ఈ నాలుగువేలకు ఇంత ఆ దుర్దా ఎందుకు అన్నట్లయితే, దాన్ని గురించి మేము చెప్పగలిగింది లేదు. కాని ఈ విధంగా అక్రమంగా, అనవసరంగా ఖర్చుపెట్టినారు అనేది ప్రజలదృష్టికి, మంత్రివర్గందృష్టికి, ప్రభుత్వదృష్టికి తీసుకొని రావడం మాయొక్క ఉద్దేశ్యము, బాధ్యత అయిఉన్నది. 1954-55 సంవత్స రంలో ప్రెసిడెంటు order ప్రకారం 3,54,500 రూపాయలుమాత్రం ఖర్చుపెట్టుకోవలసిందని ఉన్నది. కాని 4,43,100 రూపాయలు ఖర్చుపెట్టబడినది. అయిదేళ్ల కొకపర్యాయమును, అనగా గవర్నరుయొక్క పదవీ కాలానికంతా, 25,000 రూపాయలు క్రొత్త furniture కొనుక్కోవడానికోసమై అవకాశంఉన్నది. అది సంవత్సరానికి 5,000 ప్రకారమైనా ఖర్చుపెట్టుకోవచ్చు లేక అంతా ఒకే సారైనా ఖర్చుపెట్టుకోవచ్చు. కాని 1953-54 మొదటి 6 మాసాలు ఎంత ఖర్చుపెట్టింది వివరాలులేవు. అది అంతా మొత్తం పద్దులో వచ్చేసింది. 1954-55 లో 3,800 రూపాయలకున్నూ, 1955-56 లో 3,800 రూపాయలకున్నూ క్రొత్త furniture కొన్నాము అన్నారు. దానికి వారికి హక్కు ఉన్నది, కొనవచ్చును. కాని, మొత్తము ఈ పద్దులో 3,54,500 ఖర్చుపెట్టవలసివుంటే, 4,43,100 రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అంటే, 88,600 రూపాయలు 1954-55 సంవత్సరంలో అదనంగా ఖర్చుపెట్టారు. అదేరీతిగా 1955-56 సంవత్సరానికి మన దగ్గరకు గ్రాంటుకు వచ్చినప్పుడు, 3,54,500 రూపాయలు ఖర్చుపెట్టవలసి ఉంటే 4,10,800 రూపాయలు Budget లో charged item క్రింద చూపించి

ఉన్నారు. అంటే 56, 800 రూపాయలు అదనంగా ఖర్చు పెట్టబోతున్నారన్నమాట. దీనికి కారణం ఏమిటి అని అడుగుతున్నాను. అధ్యక్షులు, ఢిల్లీ పార్లమెంటు ఏమి order ఇస్తున్నారో సరిగా పరిశీలించకుండా పాతకాలమునాటి సాంప్రదాయాలనే పెట్టుకొని గవర్నరుగారికి ఏమి ఖర్చు పెట్టినా, అడగడానికి ఎవరికీ ఏమి హక్కు లేదు అని ఇష్టంవచ్చినట్లు ఖర్చుచేస్తూ, దాన్ని ఆ పద్దులో చూపించడం జరుగుతున్నది.

ఇకపోతే 2,11,500 రూపాయలలోపల సర్వఖర్చులు రావాలని చెప్పినా కేవలం ఒక్క Military Secretary కోసం 80,000 రూపాయలదాకా ఖర్చుచూపించి వున్నారు. Secretariat staff కు 1953-54 సంవత్సరంలో రు. 32,677 లు, 1994-55 లో రు. 54,700 లు, 1955-56 లో, రు. 57,100 లు ఖర్చుచేసి వున్నారు. అది ప్రెసిడెంటుగారి ఏఆర్డరుప్రకారం charged items క్రింద చూపించటానికి ప్రభుత్వానికి హక్కువున్నదని నేను అడుగుతున్నాను. ఇదంతాగూడా ప్రెసిడెంటుయొక్క అనుమతిలేకుండా, యీ శాసనసభయొక్క అనుమతిలేకుండా, పాతసాంప్రదాయాలను పట్టుకొని—మనకు వేరే రాజ్యాంగచట్టము వచ్చినప్పటికినీ, పాత Constitution అంతా పోయింది, ఆ ఆర్డర్లుఅన్నీ రద్దుచేశామనికూడా స్పష్టంగా వున్నప్పటికిని—నీపాతసాంప్రదాయాల ప్రకారమే అదనంగా ఈ ఖర్చు అంతా చేయటమే జరుగుతున్నది. ఈఖర్చు, 1953-54 లో చేసినదిగాని, 1954-55 లో చేసినదికాని, ఎటువంటి పరిమితిలేకుండా ఖర్చుపెట్టటం జరిగింది. పైగా ప్రెసిడెంటు ఆర్డరుకే విరుద్ధంగా జరిగింది. ఈ శాసనసభయొక్క ఓటుకు యిది పెట్టగూడదు అని చెప్పినప్పుడు, ఇంతకన్నా గవర్నరు ఎక్కువగా ఖర్చు పెట్టకూడదు అని వివిధ items కు పరిమితులు ఏర్పాటు చేసినప్పుడు, దాని అర్థం యేమిటి ? అంతకన్న ఎక్కువగా ఖర్చుపెట్టుటకు అధికారముపున్నదా, లేదా అని అనడం సరికాదు. ఈగవర్నమెంటుకు అధికారమువున్నది. ఓటుకుపెట్టవచ్చు. సంపాదించుకోవచ్చు. కాని ప్రెసిడెంటుయొక్క ఆర్డరు వుద్దేశ్యముయేమిటి ? Cnarged items వుద్దేశ్యముయేమిటి? గవర్నరుకొరకు, గవర్నరు Staffకు యింతకంటె ఎక్కువ ఖర్చుపెట్టకూడదు, ప్రజాధనమును దుర్వినియోగము చేయగూడదు, గవర్నరుకువున్న హోదాను కాపాడటానికి యింతసొమ్ముఅయితే సరిపోతుందని నిర్ణయించిన తరువాత, దానికిమించి ఖర్చుచేయడము ,అనేది యేరీతిగాను సమర్థనీయంకాదు. మన రాజ్యాంగచట్టమునకు నిజానికి, మాటవరుసకు చూచినాగూడా—విరుద్ధము.

ధానిమాటలు చూచినా, దాని అక్షరాలు చూచినా, దానియొక్క తత్వాన్ని చూచినా, యీ రెండింటికి విరుద్ధంగా ప్రభుత్వం పోతున్నదని స్పష్టంగా చెప్పుతున్నది. ఇంతేకాకుండా ప్రభుత్వము మరొక కొత్తమార్గాన్ని అవలంబించింది. ఇక్కడ అనేకపద్దుల క్రింద capital ఖర్చుల క్రింద, civil works క్రింద, civil works లో original works క్రింద, civil works లో repairs క్రింద, వీటిఅన్నిటిక్రింద కూడా ప్రెసిడెంటుయొక్క అనుమతి లేకుండానే మరల డబ్బుఖర్చుపెట్టటం జరిగింది. విశాఖపట్టణంలో వేసవికాలపు గృహవసతికిగాను ఖర్చుచేయబడిన రు. 1,67,000 లు కాక, కర్నూలులో రాజభవనం అనేపేరుతో ఖర్చుచేసింది, అంతాచేర్చి యిప్పటికి రు. 11,48,339 లు అయింది. ప్రెసిడెంటుయొక్క ఏ ఆర్డరుప్రకారము యింత ఖర్చుపెట్టబడింది? దీన్ని charged item క్రింద యీ రెండు సంవత్సరాలలో ఏ హక్కునుబట్టి, ఏ ఆర్డరును బట్టి మీరు చూపించగలుగుతున్నారు? ప్రెసిడెంటు అనుమతి వున్నదాఅంటే, లేదు. శాసనసభ అనుమతివున్నదా, అదికూడా లేదు. ఎందుకంటే, అదిశాసనసభ యొక్క ఓటుకు సంబంధించినది కాదు. కాబట్టి అందుచేత యీ ఖర్చులు అన్నికూడా —Civil works లో గాని, Revenue Account లో గాని Capital Account లో గాని గవర్నరుకోసం ఖర్చుపెట్టిన యీ రు. 11.48,339 యిదిగాక యింకొక item క్రింద రు. 14,500 లు కూడా యిందులో కలుపుకోవలసివుంటుంది—అక్రమంగా, చట్టవిరుద్ధంగా ఖర్చుచేశారన్న సంగతి ముందు యీ శాసనసభదృష్టికి తీసుకొని రాదలచుకున్నాను.

తరువాత డబ్బుకూడా చాలా ఎక్కువగా ఖర్చుపెట్టారని చెప్పవలసివస్తున్నది. ఈ విషయము ప్రెసిడెంటుకు మీరు తెలియచేయవలసివుంటుంది. United Provinces లో మనరాష్ట్రంకంటె మూడురెట్లు జనాభా ఎక్కువవున్నది. మనకన్న చాలా ఎక్కువ ఆదాయంవస్తుంది. దానికి 60 నుంచి 65 కోట్లవరకూ ఆదాయమువస్తే, మన రాష్ట్రానికివచ్చేది 20 కోట్లుకన్నా ఎక్కువ లేదు. కాని అక్కడ ప్రయాణపు ఖర్చులకోసం రు. 4,000 లు మాత్రమే, saloons తో సహా అనుమతియిచ్చారు. ఆ రాష్ట్రంలో మీటర్ గేజివున్నది, బ్రాడ్ గేజివున్నది. ఇక్కడ మన రాష్ట్రంలో మీటర్ గేజివున్నది, బ్రాడ్ గేజివున్నది. అయితే వీటికి మన రాష్ట్రంలో saloons కు రు. 18,000 లు ఖర్చుపెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో యీ విధంగా ఖర్చుచేస్తున్నారు. ఇంతఖర్చు చేస్తున్నప్పటికిన్నీ, అది చాలదు అని, 1954-55 సంవత్సరములో మరొక రు. 16,000 లు అదనంగా యీ saloons కోసం ఖర్చుపెట్టారు. ఈ ఖర్చుకు permission ఎక్కడవున్నది అనే

Sri P. Sundarayya] [25th July 1955.

విషయము Budget memorandum అంతా వెదికిచూచినా, నాకెక్కడ కనబడలేదు, లేదా యింకొక ఆర్డరులోగాని చూపించబడలేదు. అదికాకుండా State Inauguration ఖర్చు క్రింద రు. 19,600 లు ఖర్చుచేసినటుబవున్నది. ఈఖర్చు ఏ ఆర్డరుల ప్రకారం చేశారో, ఆ ఆర్డరులు యేమీకూడా చూపించబడలేదు. వీటినన్నిటినిబట్టి చూచినప్పుడు గవర్నరుగారి పదవిమీద మనసంస్థానానికి, మోజుగా ఉన్నట్లు కనిపిస్తున్నది మనరాష్ట్రానికి గౌరవవుద్యోగిగా వుంచుకోటానికి,ఒక గౌరవచిహ్నంగా వారిని పెట్టుకునేదానికి కొంతఖర్చు పెట్టవలసిన అవసరంవుంటే వుండవచ్చు. అయితే ఈరీతిగా రు. 13,15,000లు ఈ $2\frac{1}{2}$ సంవత్సరాలలో, భవనాలక్రింద కాకుండానే, ఖర్చుపెట్టడం జరిగింది. భవనాలు తీసుకుంటే రు. 13,22,000 ఖర్చుపెట్టటం జరిగింది. మనది బీదరాష్ట్రంఅనేసంగతి మనకు అందరికి తెలుసు. మన రాష్ట్రగవర్నరుమీద లక్షలకొలది ఖర్చుచేయడంసబబా ? ఉద్యోగస్థులకు తక్కువ జీతాలుయిస్తున్న మన రాష్ట్రంలో ఈ రీతిగా ఖర్చుచేయడం యేరీతిగా న్యాయంఅంటారు? ఈవిషయాలన్నీ ప్రెసిడెంటుకు మీరు తెలియజేయవలసివుంటుంది. ప్రతిసంవత్సరం రు.3,54,500లు గవర్నరుపద్దుక్రింద ఖర్చుపెట్టడంఅంటే, మామూలు peonకు 35రూపాయలుఇస్తున్నప్పుడు గవర్నరుకు, ఆయన కార్యదర్శి వగైరాలకు, ఖర్చుపెట్టగలఅన్యాయం ఆయనవల్ల పనియేమైనా జరుగుతున్నదాఅంటే, యేమీలేదు. మంత్రులుచేయలేనిపని, ఆయన చేయగలిగింది, యేమిలేదు. దానికోసం నెలఒకటికి 35 వేల రూపాయలు ఖర్చు చేయడం అవుతున్నది. బంట్రోతి జీతానికి వెయ్యిరెట్లుగా గవర్నరుకుగాను 35 వేల రూపాయలు, ఖర్చుపెట్టడం అనేది యేరీతిగా నూ సమంజసముగాలేదు. ఇది యేరీతిగాను socialistic pattern of society కి, లేక హెచ్చుతగ్గులు సరిదిద్దుకోటానికి మార్గంకాదు. అందుచేత ఇప్పటికైనా ప్రభుత్వం ఈవిధంగా చట్టవిరుద్ధముగా ఖర్చుచేయడంమానివేసి, ఢిల్లీ ప్రభుత్వముకు ప్రసిడెంటుకు "మా రాష్ట్రంలో యింతఖర్చుపెట్టడం న్యాయంకాదని" తెలియచేయాల్సివుంది. అందుచేత యింతఖర్చు తగ్గించటానికి తగినచర్య ప్రభుత్వం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

తరువాత మంత్రుల జీతాలనుగురించి వున్నది. వాటి వివరాలలోకి నేను యిప్పుడు పోదలచుకోలేదు. ఈవిషయం యిదివరకు general discussion లోనే నేను చెప్పాను. మనం మంత్రుల సిబ్బంది జీతాలు ఖర్చు తీసివేసినప్పటికి, నెలకు ఒక్కొక్కరికి 2 వేలలు, ప్రయాణపుఖర్చులు, యింటి అద్దెలుచేర్చి, అవుతున్నది. అంటే తక్కువజీతం వచ్చేవారికంటె వీరికి 70 రెట్లు అధికంగా ఖర్చు అవుతున్నది. ఇంత ఎక్కువ వుండవలసిన అవసరంలేదు. అందుచేత

25th July 1955] [Sri P. Sundarayya]

allowances తో సహా వెయ్యిరూపాయలు తీసుకొంటాము. అని చెప్పండి. మిగిలినవారికి యిది ఒక ఆదర్శప్రాయంగా వుంటుంది. అంతేగాని పెద్దపెద్ద జీతాలు కావాలి అంటే, మేము యేమిచేయాలి? గవర్నరుహోదా, రాజ శీవి, చూపించటానికి డబ్బు అదేవిధంగా ఖర్చుచేయడం జరుగుచున్నది. పైగా ఈ గవర్నరుయొక్క రాజశీవి ఎంతవరకు పోతున్నదంటే, గవర్నరు వచ్చేటప్పుడు వీధులు అన్నీగూడా బందు చేయడము అవుతున్నది. ఇంక ప్రజలు ఎవరూ బైటవెళ్లటానికి వీలులేదు, ప్రజలు ఆదారిన పోవటానికివీలులేదు, బండ్లు ఏవీగూడా ఆదారినరాకూడదు; ఈవిధంగా వున్నది. ఢిల్లీలో అధ్యక్షునికి లేని గొప్పతనము, యిక్కడ మన గవర్నరుకు ఎందుకో నాకు అర్థముకావడములేదు. పాతకాలములో నైజామురాజులు అదేరకంగా వీధులలో పోతూంటే, ఒకపర్యాయము కోర్టులో ఒక కేసుకూడా వేయడం జరిగింది. మరల అదేపాదిరి మొదలుపెట్టారు. ఢిల్లీలో అధ్యక్షుడు వీధులలో పోతూంటే, ఆయనకారు వెళ్లుతున్నప్పుడు, బండ్లు ఆపుచేయడము, ఆకారు పోయినదాకా యితరకారులు, బండ్లు ఆపు చేయడము లేదే!

THE HON. SRI B. GOPALA REDDI :—ఢిల్లీలో broad road వున్నది గనుక.

SRI P. SUNDARAYYA :— ఢిల్లీలో broad roads వుంటే వుండవచ్చు. అయితే యిక్కడ సన్ననిరోడ్లు వున్నవి. అప్పుడు పెద్దకారుకాకుండా, చిన్న వీధులుకాబట్టి చిన్నకారులో పోవచ్చునుగదా! అక్కడ విశాలమైన రోడ్లుకాబట్టి అధ్యక్షుడు విశాలమైనకారులో పోతే, యిక్కడ చిన్నవీధులు కాబట్టి, చిన్నకారు అంటే, ఒక Baby Austin లోనో, లేకపోతే ఒక Baby Fiat లోనో పోతే, అన్నీ సక్రమంగా పోవటానికి వీలవుతుంది. పెద్దరాష్ట్రములో పెద్దరోడ్లలో వారు పోయివుండవచ్చు. ఇది చిన్నరాష్ట్రము కనుక చిన్నవీధులలో, చిన్నకార్లలో వెళ్లవచ్చు. ఆవిధంగాచేస్తే గవర్నరుగారి రాజశీవికి, హోదాకు ఏవిధంగాను భంగము రాదని అంటున్నాను.

ఇక మంత్రులకుఇచ్చిన ఇళ్ల విషయము ఒకటివున్నది. ఈ బడ్జటులో మంత్రుల యిళ్ల విషయం వెదికినాను. వీటికోరకు ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చుచేశారో తెలుసుకోవాలని బడ్జటు మెమోరాండము అంతా తిరగవేసిచూచాను. అది ఎక్కడనూ కనబడలేదు. ఈఇళ్ళు ప్రభుత్వముయొక్క స్వంతయిళ్లు అయితే వాటిని అభివృద్ధిచేయడానికి అంత ఖర్చుచేసినా, అది అనవసరంగా ఖర్చుపెట్టారని అన

[25th July 1955 [Sri P. Sundarayya]

టానికి వీలులేదు. కాని కొంతమంది మంత్రులు వసించేయిళ్లు, కొంతమంది పెద్ద పెద్ద ఉద్యోగస్థులు నివసించేయిళ్లు ప్రైవేటు వ్యక్తులకు చెందినవి. వాటిమీద 20 నుండి 30 వేలరూపాయలవరకూ ఖర్చుచేశారని ప్రజలు అనుకుంటున్నారు. వాస్తవముగా ఎంత ఖర్చు చేయబడిందిన్నీ యీ బడ్జటులో ఎక్కడచూచినా కనబడలేదు. కాని "maintenance" అని ఒక item పెట్టి, దీనిక్రింద 54100 రూపాయలు ఖర్చుచేసినట్లు కనబడుతున్నది. "Maintenance" చేయడము అంటే మంత్రులయిళ్లు repairs చేయడానికి 54 వేల రూపాయలు ఖర్చు పెట్టారా? ఇంకా ఏఏమంత్రులయిళ్లకు ఎంతెంత ఖర్చుపెట్టారో వాటి వివరాలు లేవు. ఇదంతా ప్రైవేటు వ్యక్తులయిండ్లమీద ఖర్చుపెట్టినట్లవుతున్నది. ఈ విధంగా ఖర్చుచేస్తే మనము యీయిళ్లు వదిలివేసేటప్పుడు వాటిమీద ఖర్చుచేసిన యీసొమ్ము తిరిగి వస్తుందా? అప్పుడు ఆడబ్బు అంతా ప్రభుత్వము దుర్వినియోగము చేసినట్లే అవుతుంది. అటువంటి యిళ్లు మంత్రులకు, సెక్రటరీలకు, కావలసివచ్చినప్పుడు యీ డబ్బుకుతోడు యింకా కొంచెమువేసి ప్రభుత్వానికి స్వంతముగానే కొనవచ్చునుగదా. ఇటువంటి ప్రైవేటుయిళ్లను, వీలుగావుంటే, కొనివేయండి. అది ప్రభుత్వపు ఆస్తిక్రింద అయినా వుంటుంది. ప్రభుత్వ ఆస్తిని అభివృద్ధిపరచటానికి అభిప్రాయబేధాలు వుంటే వుండవచ్చు. ప్రభుత్వము తరఫునకొంటే, అది ప్రభుత్వపు ఆస్తి అయివుండేది గదా! ఈ private houses క్రింద వేలకొలది ఖర్చు పెట్టారన్నమాట. కాబట్టి ఈ సొమ్ము ఎంత అయినప్పటికినీ, ఆ డబ్బుఅంతాగూడా ప్రభుత్వము దుర్వినియోగము చేసిందని చెప్పకతప్పదు. ఇవన్నీ ఒకప్రక్కనచేస్తూ మరొకప్రక్కన చిన్న చిన్న ఉద్యోగస్థులకు జీతాలు హెచ్చుగా కావాలంటే, ప్రభుత్వముదగ్గర డబ్బులేదంటున్నారు. ఈ విధంగా ప్రభుత్వముయొక్క డబ్బుఅంతా దుర్వినియోగముచేస్తే, యిక ప్రభుత్వమువద్ద డబ్బు ఎట్లావుంటుంది? ప్రభుత్వము దయతో కొన్ని లెక్కలు నాకు అందజేసింది. ఈ లెక్కలలో కొన్ని వివరాలు రాలేదు. ఉపాధ్యాయుల, ప్రభుత్వ పాఠశాలలోవున్న, high schools లో వున్న ఉపాధ్యాయులవి తప్పితే, మిగిలినవి అంటే District Boards యొక్క private institution యొక్క ఉపాధ్యాయుల వివరాలు యిందులోకి రాలేదు. Municipal and local board employees ను గురించినవిగూడా యీ లెక్కలలో లేవు. Revenue Board తాలూకు establishment యొక్క వివరాలు యిందులోకి రాలేదు.

25th July 1955] [Sri P. Sundarayya]

ఇదే రకంగా ఎంతోమంది చీఫ్ ఇంజనీర్లు ఈ డిపార్టుమెంటులో వున్నారు. ఇరిగేషను డిపార్టుమెంటుకు సంబంధించిన వివరాలు బడ్జట్టులో ఇవ్వలేదు. వీటన్నింటినీ మినహాయించినా 70 వేలమంది వుద్యోగస్థులువుంటే, అందులో 30 రూపాయలు లోపల జీతం తీసుకొనేవాళ్లు 19309 మంది వున్నారు. 30 నుంచి 70 రూపాయల లోపల జీతం తీసుకునేవాళ్లు 38,529 మంది వున్నారు. రూ. 70 లు నుంచి రూ. 150 ల వరకు జీతం తీసుకునేవాళ్లు 9941 మంది వున్నారు. అంటే దాదాపు 65 వేలమంది 150 రూపాయలలోపల జీతాలు తీసుకునేవారు వున్నారు. కాబట్టి 95 మంది మాత్రమే 1000 రూపాయలకుపైన తీసుకునేవాళ్లు వున్నారు. 326 మంది రూ. 500 ల నుంచి రూ. 1000 ల వరకు తీసుకునేవారు వున్నారు. 300 రూపాయలనుంచి 500 రూపాయలు తీసుకునేవాళ్లు 569 మంది వున్నారు. 150 నుంచి 300 వరకు తీసుకునేవాళ్లు 3950 మంది వున్నారు. ఈ పెద్ద వ్యత్యాసాలు తగ్గించేదానికి ముందు ఏ వుద్యోగస్తునికికూడా ఒక వెయ్యిరూపాయలకు పైన జీతం అవసరంలేదుకాన తగ్గించాలి. 300 రూ॥లు, 400 రూ॥లు వుండేవాళ్లకు కొంచెము తగ్గించాలి. రు. 150–300 మధ్యవుండేవాళ్లకు ఏమీ తగ్గించ నవసరములేదు. 150 రూ॥లలోపువాళ్లకు 30 రూపాయలనుంచి 70 రూ॥లవరకు వున్నవాళ్లకు, రూ. 20లు ఎక్కువచేయండి. రూ. 150 ల నుంచి 300 రూ॥ల వరకున్నవాళ్లకు రూ. 10 లు ఆరంభంలో ఎక్కువచేయండి. ఈ రీతిగా చేసినట్లయితే వ్యత్యాసాలు తగ్గించేదానికి వీలవుతుంది. దానికి ధనము లేదంటే, ధనవంతులమీద పన్నులువేయాలని మేము చెబుతున్నాము. పన్నుల బిల్లులువచ్చినప్పుడు, లేకపోతే ప్లానింగు చర్చతీసుకున్నప్పుడు ఏవిధంగా పన్నులువేయాలో చెబుతాము. బీదలమీద కాకుండా ధనవంతులమీదవేస్తే మనకు కావలసినంత డబ్బు రాకపోయినా కొంతవరకు అయినా డబ్బుసంపాదించుకోవడానికి వీలవుతుంది. అయితే ఈ రోజుల్లో కొన్ని కొన్ని దుబారా ఖర్చులు చేస్తున్నాము. వాటిని ప్రతిడిపార్టుమెంటులోకూడా పరిశీలించి తగ్గించాలి. లెజిస్లేటివు హాస్టలుక్రింద ఏరీతిగా అనవసరంగా తగిన ప్రతిఫలము లేకుండా ఎక్కువ ఖర్చుపెట్టుతున్నదీ గత ఉపన్యాసములోనే చెప్పాను. కొత్త అసెంబ్లీహాలు కట్టుకొనేదానికి ప్లానులు వేశారు. అంచనాలు తయారైనవి. 2 లక్షల 34 వేల రూ॥లు స్థలముక్రింద అయింది. 14 లక్షల 60 వేల రూ॥లు బిల్డింగ్సుక్రింద ఎస్టిమేటు వేశారు. ఫర్నిచరుక్రింద 5 లక్షలు అవుతుంది. Revised estimatos లు వచ్చేటప్పటికి 30 లక్షల రూపాయలకు ఏమీ తక్కువకాదు. మన రాజధానిలో శాసనసభా భవనమునకు 30 లక్షల ఖర్చుపెట్టినందుకు మేము ఏమీ అనడంలేదు. అవసరపు ఖర్చులుగురించి ముందు ఆలోచించవున్నాము. ఈరోజు 6,126 నుంచి కర్నూలు గుడారాలలో వుంటున్నారు. ఇంకా 1,000 మంది వూళ్లో చిన్నచిన్న అద్దెకొంపలు

25th July 1955] [Sri P Sundarayya]

తీసుకొని జీవిస్తున్నారు. ఇంకా మద్రాసులో 1000 మందికి పైగావున్నారు. వారిని ఇక్కడకు తీసుకువచ్చే దానికి ఇక్కడ వసతులు లేవంటున్నారు. ప్రభుత్వం మద్రాసులోవున్న అఫీసులను ఇక్కడకు తీసుకురావడానికి పూనుకొని ఈ 30 లక్షల పెట్టి ఇంకా 500 ఇళ్లు కట్టవచ్చును. ఇదంతా చేసినట్లయితే పెద్దఆఫీసులను ఇక్కడకు తీసుకువచ్చేదానికి వీలవుతుంది. ఇంకో 30 లక్షలను ఈ కర్నూలులోనే ఖర్చు పెట్టి ఆఫీసులను వెంటనే తరలించాలి. విశాలాంధ్ర వస్తుంది మనరాజధానిని హైదరాబాదుకు తీసుకుపోతాము అన్నట్లయితే అప్పుడు ఈఇళ్లు అన్నికూడా ఈపట్టణములో తక్కువ అద్దెకు కావలసినవాళ్లకు ఇచ్చుకోవచ్చును. ఈభవనాలు ఇక్కడ ఇంకొక మెడికలుకాలేజి పెట్టుకొంటే వుపయోగపడుతవి. ఏది అవసరమో చూడండి. ఈ లెజిస్లేటివ్ అసెంబ్లీ సంవత్సరానికి 90 రోజులకన్నా ఎక్కువ సమావేశముకాదు. క్రిందటి సంవత్సరము 63 రోజులే సమావేశము అయింది. అసెంబ్లీహాలుకు పెట్టే ఖర్చుతో యిప్పుడువున్న హాలునే ఇంప్రూవు చేసుకోవచ్చును. గాలరీలుపై నుంచి క్రిందకు కట్టుకోవచ్చును. సోఫాలు తీసుకోవచ్చును. ఇంకొక 50 వేలు ఖర్చుపెట్టుకొని వసతి కల్పించుకొని ఇంకో 2,3 యేండ్లు కాలము గడుపుకోవచ్చును. డిజైనులు తయారుచేసే బాధ్యత నన్ను తీసుకోమంటె వేసిచూపిస్తాను. కష్టము ఏమీకాదు.

THE HON. SRI N. SANJIVA REDDI :—మీరు తలక్రిందలుగా వేసి తీసుకువస్తారు. కాబట్టి దీనిని ప్రభుత్వమే చేయాలి. ఎప్పుడూ మన ప్రభుత్వం అపోజిషనుచేత చేయించడానికి సిద్ధంగాలేదు. మీరు తలక్రిందులుగావేసి ఒకదాని మీద ఒకటివేసి ఒకరిమీద ఒకరు కూర్చోమంటే సభ్యులు సిద్ధంగా లేరని చెబుతున్నాను.

SRI P. SUNDARAYYA :—మీరు ఇదివరకు ఒకపర్యాయము "టెక్నికలు విషయములలో నేను అంతగా లోపలకువెళ్లి వివరాలుచూడ్డములేదు. అంతా ఇంజనీర్లకు వదులుతున్నాను," అని చెప్పారు. ఈ విషయంలోకూడా మీరు ఇంజనీర్లను వదిలితే వాళ్లు మాతోచర్చించడానికి వీలుంటుంది. లేదా అన్ని 'టెక్నికలు విషయాల్లో జోక్యంకలుగచేసుకొని టెక్నికలుగా ఏ విషయం సాధ్యంకాదో చర్చించడానికి పూనుకుంటే మీకుకూడా నేను నచ్చచెప్పగలను. ఈ రూ. 30 లక్షలు ఖర్చుపెట్టి ప్రభుత్వఆఫీసులు ఇక్కడకు తేవాలి. ఇప్పటికే కర్నూలులో 2 కోట్లు ఖర్చుపెట్టారు. ఇంకా ఖర్చుపెట్టాల్సి వుంటుంది. కర్నూలు టౌనులోకి వెళ్లి చూస్తే త్రాగటానికి నీళ్లు దొరకవు. కుళాయిలదగ్గరచూచినట్లయితే 40,50 బిందెలు పట్టుకొని వుదయమునుంచి సాయంత్రమువరకు జనం వుంటారు. నేను రోజూచూస్తు

న్నాను. వీధులుకూడా చాలా గలీజుగా వున్నాయి. దీనికి కొంత డబ్బు ఖర్చుపెట్టి బాగుచేయిస్తే ఎవరు అయినా కాదంటారా? కాదనరు. ఏది అవసరమో అదిముందు చేయండి. వీరు కోరినట్లు అసెంబ్లీహాలుకోసము 30 లక్షలు ఖర్చుపెట్టడము ఏ రీతిగానూ సవ్యముకాదు. ముందు ప్రభుత్వ ఆఫీసులు ఇక్కడకు తెచ్చేదానికి ఖర్చుపెట్టండి. విశాలాంధ్ర రాకపోతే ఇక్కడ మనము పెద్దపెద్ద భవనాలు కట్టడానికి టైమువుంది. కర్నూలుమీద డబ్బు ఖర్చుపెడుతున్నారని మేము విమర్శించడము లేదు. ఏది ముందు, ఏది అవసరము అనే విషయాలు ఆలోచించి అవసరమైనపనులను వెనక్కునెట్టవద్దు అని కోరుతున్నాను.

ప్రభుత్వము తెలుగులో కార్యక్రమాలు ఆరంభించవలసివుంటుంది. మనకు సంపూర్ణ రాజకీయాధికారము 1947 వ సం॥ ఆగస్టునెలలో వచ్చింది. అంతకుముందు కూడా కాంగ్రెసుప్రభుత్వం అధికారంలో వున్నది. ఇప్పటికి 10 యేండ్లనుంచి మన కాంగ్రెసుప్రభుత్వ పరిపాలనలో దేశంవున్నది. ఆంధ్రరాష్ట్రంవచ్చి ఇప్పటికి 2 యేళ్లు అవుతోంది. ఈ కార్య కలపాలుకు ఇప్పట్నుంచిఅయినా ప్రయత్నం చేయకపోతే ఏ విషయం పూర్తికాదు. విశ్వవిద్యాలయంలో తెలుగులో బోధనచేసే దానికి అడ్డుఏమిటి ? తెలుగు టయిపురైటర్లు లేకపోవడము అడ్డా లేక తెలుగులో పారిభాషికపదాలు లేకపోవడము అడ్డా? గవర్నమెంటు తెలుగులో కార్యకలాపాలు జరుపకపోవడానికి కారణముఏమిటి ? తాము ఏ విషయం నిర్ణయించుకోలేదు కాబట్టి ఇంగ్లీషులోనే కార్యకలాపాలు అన్నీ సాగిస్తున్నారు. కాబట్టి ఇంగ్లీషు రాకపోతే వుద్యోగాలు ఇవ్వమంటున్నారు. అందుచేత ప్రభుత్వం ఒక నిర్ణయము తీసుకోవాలి. 1958వసం॥ము జనవరి 26వ తేదీవచ్చేటప్పటికైనా ప్రభుత్వ వ్యవహారాలు అన్నీకూడా తెలుగులోనే జరుపుతాము అని ఒక నిర్ణయం చేసుకోండి. అనుకొన్న తరువాత వచ్చే సంవత్సరములోపల ఈడిపార్టుమెంటులన్నీ తెలుగులోకి రావాలి. 1958 కి ఈవిధముగా రావాలి, 1959 కి ఈ విధముగా రావాలి, 1960 వ సంవత్సరము ఈ విధముగా రావాలి అని ప్రభుత్వము ఒక నిర్ణయముచేసుకుంటే ఆప్రకారముగా విశ్వవిద్యాలయములలోకూడా 1960వ సం॥ము వచ్చేటప్పటికి తెలుగులో తర్ఫీదు అవుతారు. ఇప్పుడే S. S. L. C లో తెలుగులో బోధన జరుగుతోంది. మరుసటి సంవత్సరమునుంచి ఇంటర్మీడియట్ లోకూడా తెలుగులో బోధన ప్రారంభిస్తారు. వాళ్లు చదువుకొని వుద్యోగులుగా వచ్చేటప్పటికి 4, 5 యేండ్లు పడుతుంది. 1960 నాటికి ఉద్యోగస్థుల రిక్రూట్ మెంటు జరుపడానికి సాధ్యమవుతుంది. ఈవిధముగా 5 యేండ్లకార్యక్రమము వేసుకొని 1960 వచ్చేటప్పటికి ప్రభుత్వకార్యకలాపాలు అన్నీ తెలుగులో వుండాలంటే అన్ని విశ్వవిద్యాలయాల్లోకూడా తెలుగుబోధనకు సాధ్యమవుతుంది. అన్ని భాషలను అభివృద్ధిచేసుకోడానికి వీలవుతుంది.

స్థానికసంస్థల విషయంలో అనేకవిషయాలు చెప్పవలసి వున్నది. స్థానిక సంస్థలు సక్రమంగా పనిచేయడములేదు. కొంతమంది సభ్యుల రిపోర్టులను తీసుకొని సక్రమంగా పనిచేసే స్థానికసంస్థలనుకూడా ఏరీతిగా సూపర్ సీడ్ చేస్తున్నారో నాతరువాత మాపార్టీతరపున నాగిరెడ్డిగారు వివరంగా చెబుతారు. స్థానికసంస్థలను గ్రామాల, తాలూకాల, జిల్లాలస్థాయిలో ఏర్పరచవలసివుంటుంది. దామాషా వోటింగుపద్ధతిని ఓటింగు జరుపవలసివుంటుంది. కౌన్సిలు చెప్పినట్లు అధికారులు వర్తించాలి. ఏవిధంగా అయినా వారు అంగీకరించకపోతే కౌన్సిలు లేక మంత్రివర్గము దృష్టికి తీసుకురావాలి. కాని నేను దీనిని అమలు పరచను అని, నెలలు, రోజులు జరిపేపద్ధతి అయితే ఈ ద్వంద్వపరిపాలన ప్రజలకు వుపయోగపడదు. మొదటి వుపన్యాసంలో చెప్పిన ప్రకారము ఇప్పటికైనా ప్రజాస్వామ్యం ముందుకురావాలంటే తప్పనిసరిగా ఈస్థానిక సంస్థలకు, ప్రజలచేత ఎన్నుకోబడిన సంస్థలకు ఎక్కువ అధికారాలు ఇచ్చి experiment చేయాల్సి ఉంది. దానికి తయారుకానంతకాలము ప్రజలచేత ఎన్నుకోబడినవాళ్లమీద నమ్మకములేకుండా వుద్యోగస్థులద్వారా పంచాయితీ వుద్యోగస్థుల దగ్గరనుంచి పైన చీఫ్‌సెక్రటరీదాకా వుద్యోగస్తులద్వారా, మేముఅన్నీ చూస్తాం అనే పద్ధతిలోనేవున్నట్లయితేమీరు ఎప్పుడూ ఏమార్పుకూడా ఈదేశంలో తీసుకురాలేరు. చేసే నిర్ణయాలన్నీకూడా కాగితములమీదే వుండిపోతాయి. అవి అమలులోకి రాలేవన్న సంగతి జ్ఞాపకముంచుకోవాలి.

తర్వాత ప్రభుత్వ ఉద్యోగస్తులవిషయములో మిమ్ములను కోరునది ఏమనగా, ప్రజలకు సేవచేయాలనే దృక్పథముతో వారు పనిచేసేటట్లుచేయాలని కోరుచున్నాను. అధిక సంఖ్యాకులకు లాభముచేయుటకుమాత్రమే వీరుప్రయత్నించవలెను. అది లేనంతకాలము యీప్రభుత్వవిధానములో మార్పుతీసుకొని రావడం సాధ్యంకాదు. పోలీసు విషయములోకూడా ఈవిషయమే వస్తుంది. కాని పోలీసు డిమాండు వేరుగా ఉండడమువల్ల దానిని గురించిన వివరములను అప్పుడు చెబుతా బడ్జెటును వివరంగా చూచాను కాని మంత్రుల portfolioలు విషయములోకూడాఏమీ సరిగా జరగలేదు. Local administration ప్రజలకు సంబంధించినది. అటువంటి దానికి ప్రత్యేకముగా మంత్రినిపెట్టి వారికి Excise శాఖకూడా ఇచ్చారు. Exciseకు స్థానికసంస్థలకు ఎలాంటి సంబంధములేదు. ఆ డిపార్టుమెంటును Police Department కు యిస్తే బాగుండేది. Public health, town planning, water supply, ఇవన్నీ Local boards కు సంబంధించినవి. అయితే public health శాఖకు వేరే వేరేమంత్రిలను వేశారు. దగ్గర సంబంధము ఉన్న కొన్ని కొన్ని

[Sri P. Sundarayya] 25th July 1955]

డిపార్టుమెంటులను ఒకేమంత్రికి యివ్వకుండా వేరువేరు మంత్రులకు ఇచ్చుట కాంగ్రెసులోని చీలికలను సూచిస్తుందా? లేకపోతే కాంగ్రెసువారు ఎటువంటి scientific basis లేకుండా యిష్టమువచ్చినట్లు వేయడమన్నది సూచిస్తున్నదా? కనుక ప్రభుత్వయంత్రాంగము సరిగా జరుగవలెనని మంచి పద్ధతిలో నుండవలెనని కోరుచున్నాను. ఇంకా ఇతరవిషయములను మిగిలిన సభ్యులు చెబుతారు.

SRI J. CHANDRAMOULI :—ఉపాధ్యక్షా! నేను యీ డిమాండును బలపరుస్తున్నాను. ఈ సందర్భములో నాకు తోచిన సూచనలను ప్రభుత్వమునకు మనవిచేయుచున్నాను. మొదటిది ముఖ్యమంత్రుల పర్యటనలను గురించి, Assembly Session లో ఉన్నప్పుడు మంత్రులు తరచుగా జిల్లాలలో పర్యటిస్తున్నారు. అందు మూలంగా మనకేమీ లాభము కన్పడుటలేదు. మంత్రులు వస్తున్నారని ప్రజలు వారి కష్టసుఖములను చెప్పుకోడానికి మంత్రులదగ్గరకు గుంపులు గుంపులుగా వస్తారు. తీరా వచ్చేసరికి వారి కష్టసుఖాలు చెప్పుకోడానికి ఏ మాత్రము అవకాశము లేకుండా ఉంటున్నది. అదికాకుండా అక్కడవున్న జిల్లా అధికారులు మంత్రులు పర్యటన చేసినంతకాలము వారితోపాటు తిరుగుచూ వారి కార్యకలాపములనుకూడా చూచు కొనుటకు అవకాశములేకుండా ఉన్నది. అందువల్ల యీ మంత్రుల పర్యటనలవల్ల ఉపయోగములేకుండా ఉండడమేకాక చాలా ఇబ్బందులుకూడా కలవు. దానికి బదులు మంత్రులు అందరూ కలసి ప్రతితాలూకా HeadQuarters కు పోయి అక్కడ conference లు పెట్టి వారిసంగతులు విచారించినట్లయిన ఇంతకంటె ఉపయోగముగా, లాభదాయకముగా నుండునని నాకు తోచుచున్నది. తరువాత జిల్లాలలో corruption విపరీతముగా నున్నది. దానినిగురించి చర్యలు తీసుకోవా లని ప్రభుత్వమును కోరుచున్నాము. అప్పుడప్పుడు corruption వాళ్ళమీద action తీసుకున్నట్లు పేపర్లలోపడుచున్నవి. కాని పెద్దఉద్యోగస్థులను విచారించి వారుమీద నేరారోపణలేదని తెలుపుతు ఏదో బంట్రోతులమీదనో, దఫేదార్లమీదనో చర్య తీసుకొని వారిని service నుండి dismiss చేసినట్లుగా పేపర్లలోపడుచున్నది. ఈ పైఉద్యోగస్థులు తప్పించుకొనుటకు కారణము వారికి ఉన్న పలుకుబడియా లేక కారణ మేమిటో తెలుసుకొనగలందులకు ప్రభుత్వమును కోరుచున్నాను. తరువాతM.L.A.లు జిల్లాలోని పెద్ద అధికారులను కలుసుకొనుట ఆచారముగానున్నది. వారు వారితో చెప్పిన విషయములనుగురించి ప్రభుత్వమునకు తెలియపరచుట చాల అవసరము. ఏలనన ప్రభుత్వముకూడా తగిన శ్రద్ధ తీసుకొని పని నెరవేరుటకుగాను తగు చర్య తీసు కొనుటకు వీలుండును. తరువాత ఇక్కడ మన కర్నూలులో అనేక భవనములు

క్రొత్తక్రొత్తగా కట్టుచున్నారు. అయితే అవి staff కొరకు కట్టిన మాకు ఎట్టి అభ్యంతరములేదు. ఈ ప్రభుత్వమువారు ప్రస్తుతము Assembly Hall ఉండగా మరల 16 లక్షలుపెట్టి క్రొత్త hall కట్టబోవుచున్నారు. అది అనవసరమని నా దృష్టికి తోచుచున్నది. విశాలాంధ్రకొరకు వేచి ఉన్నాము. ఫజల్‌ఆలీ కమీషన్ Report వచ్చినతరువాత దాని సంగతి తేలగలదు. మనము వాంఛిస్తున్నట్లు విశాలాంధ్ర రావడమే ఖాయమయినట్లయిన అప్పుడు మన ప్రభుత్వ ఆఫీసులు మొదలగునవి హైద్రాబాదుకు తరలించడము తప్పదు. అప్పుడే Assembly Hall కు అవసరముగా డబ్బుపెట్టుట అగును. కాన ప్రభుత్వమువారిని ఆ ఆలోచనను విరమించుకొనవలసినదిగా కోరుచూ ఇంతటితో విరమించుచున్నాను.

Sri K. V. S. PADMANABHA RAJU :— ఉపాధ్యక్షా! ప్రస్తుతము ఇప్పుడు పరిపాలనా demand ను గురించి మాటాడేముందు మనకురాష్ట్రము వచ్చి 2 సం॥లు అయినది. ఈనాడు రాజ్యధాని ఎచ్చట ఉన్నది, ఆఫీసులు ఎక్కడ ఉన్నవి అన్నదిప్రధానసమస్య. ఈనాడురాజధాని కర్నూలులోఉన్నది. కానిఆఫీసులు మద్రాసులో ఉన్నవి. Revenue Board Office Madras లో ఉన్నది. ఇంకా offices కూడా మద్రాసులోనే ఉన్నవి. దానిని గురించి ప్రకాశం మంత్రివర్గంలో అడిగినప్పుడు త్వరలోనే కర్నూలుకు మదరాసులోని ఆఫీసులను తరలించెదమని చెప్పారు. ఆమంత్రివర్గము పోయినది. మరల ఎన్నికలు జరిగినవి. నూతన మంత్రివర్గమును స్థాపించుకొన్నాము. ఇంకా ఆఫీసులు అక్కడనే ఉన్నవి. నేను ముఖ్యముగా మద్రాసులోని ఆఫీసుల నన్నిటిని shift చేయించవలసిందిగా కోరుచున్నాను. అయితే ఎక్కడకు మార్చాలని ప్రశ్నవస్తుంది. విశాలాంధ్ర కావాలని కొంతకు అంవరకు ఉన్నది. కాబట్టి Hyderabad కు వెంటనే office లను మార్చాలని కోరుతున్నాను. మద్రాసులోని ఆఫీసులను హైద్రాబాదు మార్చుటకు అక్కడ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు ఒప్పుకుంటారు. దానికి ఆయన తప్పక అంగీకరించును. అయితే Hyderabad లో buildings వున్నవా అని అక్కడ private buildings చాలా వున్నవి. నాటిని మనము తీసుకొనవచ్చును. మంత్రుల రాకపోకలకు తగినసౌకర్యములు వున్నవి. ఆవిధముగా వున్నట్లయిన విశాలాంధ్రకు పునాదిగా వుండును. అదికాక ప్రజలకుకూడా విశాలాంధ్ర ఎప్పటికైనా సంపాదిస్తాము అను నమ్మకముకూడా కలుగునని మనవి చేస్తున్నాను.

1 P.M.

ఈ నాడు నాయకులు విశాలాంధ్రగురించి ఇచ్చే statements లో "విశాలాంధ్ర రాకపోతే?" అంటున్నారు. "విశాలాంధ్ర రాకపోతే" అనడంలో అర్థంలేదు. మద్రాసులోవున్న ఆఫీసులను సాధ్యమైనంత త్వరగా హైదరాబాదుకు - private buildings ను rent కు తీసుకునైనా - మార్చాలని కోరుతున్నాను. ఆఫీసులను shift చేసే సందర్భంలో రివెన్యూబోర్డునుమాత్రం కర్నూలుకే తీసుకురావాలని కోరుచున్నాను. కర్నూలులో అసెంబ్లీహాలు కట్టడంలోని, బిల్డింగులు కట్టడంలో ప్రతిపక్షనాయకులు ఒక సలహాఇచ్చారు. అసెంబ్లీహాలు కట్టాలిఅంటున్నారు. మరొకవైపు విశాలాంధ్ర కావాలి అంటున్నారు. ఈ రోజునే శాసనసభా సమావేశాలకై నూతనభవనాలు నిర్మించవలసిన అవసరంలేదు. తప్పని సరిగా అవసరమయితే 40 లక్షలు ఖర్చుచేసిఅయినా నూతనభవనాలు ముమ్మందు నిర్మించుకోవచ్చును. రెండుమూడు సంవత్సరాల్లో మనం హైద్రాబాదుకు వెళ్ల బోతుంటే మన శాసనసభా సమావేశాలను ఇప్పుడు ఉన్నచోటనే జరుపుకోడంలో కష్టం, ఇబ్బంది ఏమివున్నదో నాకు అర్థం కావడంలేదు. శాశ్వతమైన బిల్డింగులు నిర్మించబోయేముందు విశాలాంధ్ర సమస్య తేలేవరకు వేచియుండాలని కోరుచున్నాను. అన్నీ తాత్కాలికంగానే వుంచడానికి ప్రయత్నం చేయాలి. ఆ దృష్టి తోనే ఆలోచించాలి. ఈ నాడు శాసనసభా భవనం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోంది. కొని కర్నూలులో tentsలో బాధలుపడుతున్న N.G. Os కు సౌకర్యాలు కలిగించడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నదా? శాశ్వతమైన శాసనసభా భవనం నిర్మిస్తే విశాలాంధ్ర ఏమి అవుతుంది? ఇందులోవుండే అంతరార్థం ఏమిటని అడుగుతున్నాను. ఇటువంటి ప్రధానవిషయాలలో సరియైన నిర్ణయాలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ నాడు administration లో నూతనమైన మార్పు తీసుకురావలసివుంది. మంత్రులు ఇచ్చే సమాధానాల్లో చాలా లోటుపాట్లు జరుగుతున్నాయి. వీటి నన్నింటినిసవరించి administration సరిగావుండే దానికి అనేక మార్పులు తీసుకురావాలి. దానికి ఒకవిధానం, పథకం తయారుచేయాలి. ఎప్పటి కప్పుడు ప్రకటనలు చేస్తున్నాం అంటే లాభంలేదు. మంత్రులు జీతాలు, departmental heads జీతాలు కొంతవరకు తగ్గిస్తేగాని దిగువవుండే సామాన్య ఉద్యోగస్థునకు నిరుత్సాహం కలుగుతుంది. ఉత్సాహంగా పనిచేయలేడు. "ఇప్పుడు మనదగ్గర తగినంతడబ్బులేదు. అందువల్ల ఏమీ చేయలేకపోతున్నాము" అంటున్నారు. ఈవేళ కాంగ్రెసువారు దీనిని socialistic pattern of society అని అంటున్నారు. ఇది ఏరకమైన socialist pattern of society అవుతుందో అర్థంకావడం లేదు. Inspector General of Police జీతం

రు. 2500ల నుంచి రు. 3000 ల వరకు వున్నది. అదే డిపార్టుమెంటులో Police Constableకు రు. 30-40ల వరకుమాత్రమే వున్నది. అంటే భేదం1:18 నిష్పత్తిలో వున్నది. Local Board Secretary జీతం రు. 2200 లు అయితే ఆ డిపార్టుమెంటులో peon లు జీతం రు. 18-25లు అంటే 1:122 నిష్పత్తిఅయిన దన్నమాట Revenue Board First Secretary జీతం రు. 3250 లు, అక్కడ peon జీతం రు. 18-25 లు, difference లు1:25 అవుతుంది. గవర్నరుగారికైజరిగే ఖర్చుగురించి సుందరయ్యగారు చెప్పారు. గవర్నరు గారినిగురించి మాట్లాడానికి వీలులేదు. వారిజీతం రు. 6500 లు ; తగ్గించినతరువాత రు. 5750 లు. అక్కడవుండే peon జీతం రు. 18-25 లు నిష్పత్తి 1:319 అవుతుంది. పైనవుండేవారికి దిగువవుండేవారికివున్న వ్యత్యాసం ఈ మాదిరిగా వున్నది. ఇది ఎటువంటి socialistic pattern అవుతుందో, ఏ పాశ్చాత్యదేశాలలో ఇటువంటి socialistic pattern వున్నదో తెలియదు. ఇది socialistic pattern of society అని ప్రజలలోనికి వెళ్లి చెబుతున్నారు.

THE HON. SRI B. GOPALA REDDI :—ఎంత తేడావుంటే Socialist Pattern అవుతుంది ?

SRI K.V.S. PADMANABHA RAJU:—1:10 వుండాలి. అప్పుడే Socialist Pattern of Society అవుతుంది.

THE HON. SRI B. GOPALA REDDI :—మీరు 10 రెట్లు అంటున్నారు. సుందరయ్యగారు 20 రెట్లు అన్నారు.

SRI P. SUNDARAYYA:—అసలు socialistic patternలో 1:10 మాత్రమే వుండాలి. ఇది కాంగ్రెసువారి socialistic pattern. కాబట్టి 1:20 వున్నా socialistic pattern అవుతుందని అంగీకరిస్తాము.

SRI K. V. S. PADMANABHA RAJU :—పెద్దజీతాలవాళ్లందరూ I.C.S. వాళ్లు, Government of India క్రిందవాళ్లు వున్నారు. వారి జీతాలు తగ్గించాము అని అంటున్నారు, అక్కడ పరిపాలించేది కూడా "Socialistic Pattern of Society స్థాపిస్తాము" అని చెప్పుకునే కాంగ్రెసు ప్రభుత్వమే. ఇక్కడ ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వానికి ఏమైనా సలహాలు పంపించారా ? లేదు. అలా పంపించివుంటే అభినందించి వుండేవాళ్లం. ఇంత disparity వున్నంతకాలం administration లో సరియైన పరిస్థితులు ఏర్పడవు.

ఈనాడు గవర్నరుగారి విషయాలు ఎవరూ చెప్పరు. ఆయన పెద్ద Constitutional Head. నాకు ఒక భోగట్టా తెలిసింది. త్రివేదిగారు ఈ మధ్య ఆంధ్రదేశం అంతా సంచారం చేయడంలో మహానందిదగ్గరకు వెళ్లిన సందర్భంలో గవర్నరుగారి మిలటరీ సెక్రటరీ-ఆయనపేరుతో నాకు నిమిత్తంలేదు.—అక్కడవుండే 10 విగ్రహాలను Deputy Tahsildars ద్వారా రాజభవనానికి చేర్పించారట.

THE HON. SRI B. GOPALA RDDI:—నిరాదరణగా ఉపేక్షచేయబడి మట్టిలో దొర్లేవాటిని గౌరవప్రదంగా రాజభవనంలో పెట్టారు.

SRI K. V. S. PADMANABHA RAJU :— గౌరవప్రదంగా రాజభవనంలో పెట్టారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అక్కడప్రజలు చెప్పుతున్నదాని నేను చెప్పాను. వారు ఆవిధంగా చేయడానికికూడా దానికి ఒక ప్రత్యేకమైన శాఖ వున్నది. ఆ డిపార్టుమెంటుద్వారా తీసుకురావాలిగాని Military Secretary తీసుకురావడం సరియైన విధానం కాదని మనవి చేస్తున్నాను. Administration లో వుండేలోపాలను సరిదిద్దాలంటే లంచగొండితనం మొదలైనవాటిని రూపుమాపాలి. దానికి anti-corruption tribunal ను ఒకదాని appoint చేయాలి. దానిపై గవర్నమెంటుకు అధికారంలేకుండా Service Commission మాదిరిగా పెడితే ఇది సాధ్యమవుతుంది. లేకపోతే ఇది సాధ్యంకాదు. ఈనాడు దేశంలో ఇటువంటి విధానం ఏరాష్ట్రం లేకపోయినా Travancore-Cochin state లో వచ్చింది. ఇంతటితో ప్రభుత్వం పడిపోయింది. అటువంటి anti-corruption tribunal ను ఇక్కడకూడా appoint చేస్తారని ఆశిస్తున్నాను. ఇప్పటి Act ప్రకారం లంచం ఇచ్చినవారు పుచ్చుకొన్నవారుకూడా దోషులే అవుతున్నారు. లంచం స్వార్థంకోసం ఇచ్చేవాణ్ణి ఇందులో కలపండి. అట్లా కాక High Court లో bail petition పెట్టడానికి రు 10లు ఇవ్వవలసివస్తే, ఆవిధంగా ఇచ్చి, తరువాత రిపోర్టును చేస్తే accept చేయాలి. ఈ clarification Act లో చేస్తేనే బాగుంటుందని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO :— You want to allow offering also.

SRI K. V. S. PADMANABHA RAJU :—ఇకపోతే offices shifting గురించి కొందరు సభ్యులు మా జిల్లాకు తీసుకురండి అంటే, మా జిల్లాకు తీసుకురండి అని చెప్పారు. అటువంటి దాంతో నేను ఏకీభవించలేను. మద్రాసు లోని office లు ఆంధ్రదేశానికి తేవలసిన అవసరం వున్నది. వీటిని హైదరాబాదుకు

[Sri K.V.S. Padmanabha Rao] [25th July 1955

తరలిస్తే ముందుముందు విశాలాంధ్ర వచ్చినపుడు హైదరాబాదుకు తొందరగా తరలిపోవడానికి వీలవుతుంది మనవిచేస్తున్నాను. ఇక తెలుగుభాషలో ప్రభుత్వ కార్యకలాపాలు నడిపించవలసిన అవసరం ఎంతయినావున్నది. భాషాప్రయుక్తరాష్ట్ర సిద్ధాంతాన్ననుసరించి సాధించిన యీ ఆంధ్రరాష్ట్రంలో 2 సంవత్సరాలైనా తెలుగుభాషలో పరిపాలన ఎంతవరకు నడుపుతున్నాం? జిల్లాలలో Collector లకు తమ కష్టసుఖాలు తెలుపుకోడానికి ప్రజలు తెలుగులో అర్జీలు పెట్టుకుంటున్నారు. మన శాసన సభలో ముఖ్యప్రసంగాలు తెలుగులో జరగని పరిస్థితులలో వున్నాం. క్రిందటి బడ్జెటు వుపన్యాసం తెలుగులో చదువబడింది. ఈ సారి ముఖ్యమంత్రి బడ్జెటు ఉపన్యాసం యింగ్లీషులో ప్రసంగించారు. భాషాప్రయుక్తమైన యీరాష్ట్రంలో తెలుగులో పరిపాలన నడిపి ముందంజ వేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

MR. DEPUTY SPEAKER:—మహబూబ్ అలీఖాన్ గారికి ఒకవిషయం నేను మనవిచేస్తున్నాను. ఇక్కడ రూల్సుప్రకారం హిందుస్థానీలో గాని, తెలుగులో గాని, యింగ్లీషులో గాని మాట్లాడాలి. మీరు ఉర్దూలో మాట్లాడుతూవుంటారు. వచ్చినంతమట్టుకు తెలుగులో మాట్లాడటానికి ప్రయత్నించండి.

SRI MAHABOOB ALI KHAN :—

صاحب صدر حکومت یہ موشن پیش کی ہے میں اس کی تائید کرتے ہوئے یہ عرض کروں گا کہ حکومت جو سوچ کر خرچ کرتی ہے وہ حکومت ہی کو زیبا ہے۔ مگر حکومت کنجوسی سے دیکھ دیکھ کر خرچ نہیں کرتی۔ دوسرے ممالک میں جو صرف ہم سمجھتے ہیں وہ لاکھوں نہیں بلکہ کروڑہا روپیہ خرچ کرتے ہیں جسکو ہم اصراف سمجھتے ہیں وہ حکومت ہی کو معلوم ہے دوسری حکومتوں کا خیال کرتے ہوئے ہماری حکومت جو خرچ کر رہی ہے وہ بالکل ہی کم ہے۔ ہاں البتہ میں عرض کرونگا کہ جو آفسیں مدراس میں ہیں وہ اگر جہاں کیاپیٹل رہتا ہے وہیں رہنا مناسب ہے چونکہ جو لوگ باہر سے آتے ہیں منسٹریل میں کام کی غرض سے وہ سکریٹریٹ میں کام دریافت کرنے کے بعد بورڈ آف ریونیو میں جانا ہو تو مدراس جاتا ہے وہاں سے پھر کچھ دوسرا کام دریافت کرنا ہو تو یہاں آنا۔ اکونٹنٹ جنرل آفس کو جانا ہو تو

پھر مدراس جانا حکومت پرچہ کی ہے پرچہ کی سہولت کا لحاظ کرتے ہوئے سب آفسیں یہاں جلد از جلد بنواکر وہ کرایہ جو دے رہے ہیں لائیں تو سہولت بھی ہوگی کرایہ بھی بچے گا۔ بعض لوگوں کا خیال ہے کہ اوشال آندھرا ہوگا تو یہ بلڈنگس بیکار ہوجائینگے۔ مگر میرا خیال ہے کہ اوشال آندھرا کا ہونا ایک ایسی مثال ہے کہ جنگل میں ایک آدمی جھاڑ سے بندھا ہوا ہے راستہ کے جانے والوں سے وہ کہتا ہے کہ تم یہاں آؤ مجھے کھولدو میں تم کو باندھ دیتا ہوں کیا یہ کوئی منظور کریگا آپ باندھا جانا۔ ہرگز نہیں۔ ایسا ہی اوشال آندھرا والے یعنی حکومت حیدرآباد کی آرگن اپنی خود مختاری کو زائل کرکے آندھرا میں ضم ہوکر ایک منسٹر یا زیادہ سے زیادہ دو منسٹر ہوں گے ایک آبپاشی کا دوسرا فارسٹ کا۔ وزیر اعظم کا ہونا ناممکن ہے کیا یہ وہ لوگ منظور کریں گے ؟ ہرگز نہیں۔ ہرگز نہیں۔

اوشال آندھرا ہوگا یا نہ ہوگا۔ حکومت جلد از جلد مدراس کے آفسوں کو یہاں بلڈنگ بنواکر لائیگی کرکے میں عرض کرتا ہوں اور دوسری بات اسمبلی ہال کیلئے بعض لوگوں کا خیال ہے کہ ۳۰ لاکھ روپیہ خرچ کئے جائینگے وہ بہت ہیں۔ میں یہ کہوں گا کہ بنگلور گویا ہمارے آندھرا اسٹیٹ سے بہت چھوٹا ہے باوجود اس کے وہاں کا اسمبلی ہال دیکھئے کتنا روپیہ خرچ ہوا ہے۔ اس کا خیال کرتے ہوئے ہماری اسمبلی کو یہ خرچ کچھ اضافہ نہیں۔ اسمبلی ہال سب سے زیادہ اہمیت والی چیز ہے چونکہ یہاں قانون بننے کی جگہ ہے ہمارے یم۔ یل۔ یے جو اس سشن کورٹ کا ہال یہ چھوٹے چھوٹے کرسیوں پر تکلف گوارا کرکے بیٹھ رہے ہیں یہ خود بہت بری بات ہے۔ اس لئے ہماری حکومت جلتنا جلد ہوسکے ہمارے یم۔ یل۔ یے کے اعزاز کا خیال کرتے ہوئے بہت خوشنما خوش اسلوب بہترین اسمبلی ہال بنوائے گی کرکے عرض کرتا ہوں۔

جے ہند !

SRI A. SATYANARAYANAMURTHI:—ఉపాధ్యక్షా! మహాశయులారా. నేను యీ demand ను బలపరుస్తూ కొన్ని విషయాలలో మాత్రం మంత్రులకు సలహాయిస్తున్నాను. ముఖ్యంగా మన మంత్రులు, గవర్నరు tour చేయడంలో చాల డబ్బు ఖర్చుఅవుతున్నది. కొత్తగా ఆంధ్రరాష్ట్రం రావడం, development schemes కు వినియోగపడవలసిన డబ్బు అనవసరంగా మంత్రుల tours క్రింద ఖర్చు అవడం జరుగుతున్నది. కాబట్టి యీ పరిస్థితులలో నేను సూచించే దేమిటంటే మంత్రులు సంవత్సరంలో యిన్ని రోజులనిగాని, వారి regime లో యిన్ని tour చేయాలని గాని నిర్ణయించుకొని ఆ విధంగా తిరిగి ఖర్చుచేయడం మంచిది. అలాచేస్తే ప్రజలు తమ కష్టసుఖాలు తెలుపుకొనుటకు కర్నూలువస్తే ఒకరైనా మంత్రులు అందుబాటులోవుంటారని మనవిచేస్తున్నాను. రెండోది corruption విషయం. దీనినితగ్గించవలసిన ప్రయత్నాలుచేయడం అవసరం. ఇవి తగ్గడంలేదు. ఎందుకంటే సాక్ష్యాలు రావడం లేదు. ఇప్పుడున్న చట్టంలో లంచంయిచ్చేవారినికూడా శిక్షించేవిధానమున్నది. అందుచేత నేను చెప్పేదేమిటంటే పూర్వం మహారాజులుచేసినట్లు మన మంత్రులు ఎవరికీ తెలియకుండా C. I. D. ల వలె తిరిగి ఎవరికీ తెలియకుండా information సంపాదించాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా Public Works Department, Railway Department లలో లంచం లేనిదే ఏపనీ జరగదు. 1947 లో స్వరాజ్యం వచ్చినతరువాత చాల మార్పువచ్చి లంచం తీసుకోడానికి భయపడేవారు. 1,2 సంవత్సరాలతరువాత మరల భయంపోయి యధాప్రకారంగా లంచగొండితనం సాగుతున్నది. ఈ నాడు P.W.D. contractors సంగతి చూడండి. క్రొత్తగా తారువేసినరోడ్డుకు season రాకుండానే తారు పోయడం జరుగుతున్నది. అందువల్ల మంత్రులు ప్రత్యక్షంగా కాకుండా రహస్యంగా పోయి పరిస్థితిచూడాలని మనవిచేస్తున్నాను. తరువాత development విషయంలో ఎన్నో కొత్తస్కీములు వేస్తున్నారు. దుబారా ఖర్చు తగ్గించితే వచ్చిన savings తో యీ స్కీములను ఎక్కువగా అమలుపరచవచ్చునని సూచిస్తూ ఆ విధంగా చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

SRI P. NARASIMHAPPA RAO:—ఉపాధ్యక్షా! ఈ budget డిమాండును గురించి నేను support చేస్తున్నాను. కొన్నివిషయాలు మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇప్పుడు మంత్రులు అసెంబ్లీటైములో tour చేస్తూఉన్నారు. ముఖ్యంగా వారు ఏ area కు వెళ్లితే ఆ area ల M. L. A. లు వారివెంట ఉండడం ముఖ్యమనిచెప్పి మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే ఆ area కు వెళ్లినపుడు ఆ M.L.A. లేనపుడు అక్కడ మంచి చెడ్డలను తెలుసుకోడానికి అవకాశంఉండదు.

Sri P. Narasimhappa Rao] [25th July 1955

అందువల్ల మంత్రిగారు tour కు వెళ్లేటప్పుడు M. L. A. లు అక్కడ ఉండేటప్పుడు పోవలసినదిగా కోరుతున్నాను. రెండవది మంత్రులు పర్యటనచేసే విషయంలో నెలకు ఒక జిల్లా చొప్పున, ఒక్కొక్క మంత్రి ఒక జిల్లాకు ఇన్నిరోజులని వేసుకొని మొత్తంమీద 11 జిల్లాలకు అందరు మంత్రులు touring వెళ్లేటట్లుగా చూడవలసిందని కోరుతున్నాను. తరువాత expenses చాలా హెచ్చుగ అవుతున్నాయి. ఎందుచేతనంటే ఇష్టం వచ్చినట్లు దగ్గర, దగ్గర villages కు tours చేయడము హెచ్చు అవుతున్నది. పనులుకూడ చాల delay అయిపోతున్నది. వచ్చిన files ఏమి అవుతాయి? సాధారణంగా శ్రమపడి 2, 3 రోజులు తిరిగివచ్చారంటే, files చూచి మామూలుగా సంతకాలు పెట్టివేయడంగాని Secretary ల మీదనే ఆధారపడి ఉండడంగాని చాలమట్టుకు జరుగుతుంది. పైన ఎవరో కొంతమంది తప్ప files చూడరని, గుడ్డిసంతకాలు పెట్టివేస్తున్నారని చాలమట్టుకుఅనుకొంటున్నారు. ఆ విషయంలో కూడ నేను మనవిచేసేది ఏమంటే, files అన్నికూడా చూడవలసిందని మేము కోరుతున్నాము. Secretary ల మీద ఆధారపడకూడదని మనవిచేస్తున్నాను.

SRI G. RAMI REDDI :— ఉపాధ్యక్షు మహాశయా, ఈ డిమాండు విషయమై ఆక్షేపణలు నేను ఏమీ చెప్పదలచుకోలేదు. కాని కొన్ని సూచనలు మాత్రం మీద్వారా మంత్రిగారికి చేయదలచుకొన్నాను. అవి (1) మంత్రుల సంచారకార్యక్రమం (2) anti-corruption Department (3) రాజధానికి ఇతరముఖ్యమైన ఆఫీసులమార్పు. ముఖ్యంగా అవినీతి, లంచగొండితనం, వీటిని నిర్మూలించడం ఎట్లు అనే ప్రశ్నవచ్చినపుడు అనేకులు అనేకవిధాలుగా చెప్తున్నారు. ముఖ్యంగా దానిని anti-corruption department ద్వారా మాపుచేయవలెనని కోరుతున్నాను. నా అనుమానం ఏమంటే anti-corruption department ఉంటే ఏమిచేయ్యాలని. కనుక దీనికి నాకు తోచినసలహా చెబుతున్నాను. మనము ఒక పనివానిని నియమించుకొన్నప్పుడు, అతనిని ఏర్పాటుచేసుకొన్నప్పుడు వానికికడుపునిండ అన్నంపెట్టి అటువెనుక వానికి ఏవిధమైన కఠినతరమైనశిక్ష విధించేదానికి పూనుకున్నప్పటికినీ, అది ధర్మ మనిపించుకుంటుంది, న్యాయమనిపించుకుంటుంది. అది కాక, ఒకవైపు కడుపుమాడుతూ బిడ్డలు ఆలో లక్ష్మణా! అని అల్లాడుతూ వుంటే భార్యనోరు మొత్తుకుంటూఉంటే ఇటు అధికార్లతిట్లు అటు ఇంట్లో భార్య చీవాట్లు వుంటున్నప్పుడు అట్టివానికి ధర్మోపదేశాలు చేస్తూ, నీవు కేవలం ధర్మంగా ఉండవలెనని చెప్పితే ఏమీ ప్రయోజనం లేదు. కనుక నే సాధ్యమైనంతవరకు తగ్గు జీతగాండ్రకు కడుపునిండా ఆహారందొరుకునట్లు జీతం ఏర్పాటుచేసి అటువెనుక anti-corrup-

tion Department గాని మరి ఏ డిపార్టుమెంటు అయినాసరే అతనిమీద ప్రయోగిస్తే బాగుంటుంది అని నాయొక్క సలహా. రెండవది మంత్రుల కార్యక్రమం గురించి అనేకులు అనేకవిధములుగా చెప్పారు. దీనికి నా సలహా ఏమంటే మంత్రులు గ్రామాలకు, పట్టణాలకుపోయినపుడు ఒక్కొరోజున, 12 గంటలలో జిల్లా అంతా తిరిగి మరునాడు రైలు ఎక్కి హెడ్‌క్వార్టర్సుకు పరుగెత్తేదానికంటే, ఒక్కొక్క జిల్లాకు సక్రమంగా కొద్దిరోజుల పాటుపర్యటనా కార్యక్రమము వేసుకొని, తాలూకాకు ఒక్కొక్కరోజు చొప్పున ఏర్పాటుచేసుకొని కడసారి ఒకరోజున జిల్లా head quarters లో జిల్లాఅధికారులను అనధికారులను అందరిని సమావేశపఱచి, ఈ ఏడురోజులపాటు మనం చేసిన కార్యక్రమం ఏమి, ప్రజలకు కావలసినటువంటి విషయాలు ఏమి, అని చర్చించి ఒక ఖణ్ణమైన అభిప్రాయానికివచ్చిన వారు పదే పదే రావాలసిన అవసరం ఉండదు. ఇది ప్రజాస్వామ్యం కాబట్టి ప్రజలు అప్పుడప్పుడు కోరుకుంటూ ఉంటారు. ఆ కార్యాలకుపోతే పోవచ్చును. అధికారా రీత్యా కూడా ఇదిమంచిదని నా మనవి. ఇక మూడవది ఆఫీసులమార్పు. ఇప్పుడు కర్నూలు రాజధాని. విశాలాంధ్ర నిర్మాణమైనప్పుడు ఆలోచించుకోవచ్చును గాని, రాజధాని నగరంఅన్న పేరు కర్నూలుకువచ్చినవెంటనే ఆఫీసులన్నీ రాజధానినగరంలోనేఉంచితే బాగాఉంటుంది. కాని అవి ఎక్కడెక్కడనో చెల్లాచెదరగా ఉంచడం లేక మద్రాసులో ఉంచడం అయితే ఈ రాజధానిపేరు అలంకారప్రాయంగా, నామ మాత్రంగా ఉంచినట్లే ఉంటుంది. ఒక బోర్డుమాత్రం కర్నూలుకు తగిలించి ఆఫీసులు అన్ని వేరువేరుగా పెట్టినట్లయితే, రాజధానినగరం అన్నటువంటి పదానికి పూర్తిఅర్థం ఉండదని నేను భావిస్తున్నాను. మీకు administration లో difficulties ఏమైనా ఉండవచ్చును. వాటిని మీరు ఆలోచించుకొని ముఖ్యమైన ఆఫీసులు అన్నికూడా సాధ్యమైనంతవరకు రాజధానినగరానికి తరలించితే బాగుంటుంది అని నేను మనవిచేసుకొంటూ ఉన్నాను. అట్లాకాకపోతే రాజధాని అలంకారప్రాయం అవుతుంది. ఈ డిమాండును ఆమోదిస్తూ, ధన్యవాదాలు అర్పించుకుంటూ విరమిస్తున్నాను.

SRI A. KALESWARA RAO:—ఉపాధ్యక్ష మహాశయా, నేను రెండుమూడు విషయాలను గురించి నోటీసుఇచ్చాను. కాని, సమయం బహు కొద్దిగా ఉండడంవల్ల కొంచెంగా మాట్లాడుతాను. తెలుగులో ప్రభుత్వపరిపాలన జరిగే విషయంలో అందరుచెప్పారు. ఇదివరకు నేనుకూడ చెప్పాను. కనుక దానినిగురించి మళ్ల ఇపుడు చెప్పవలసిన పనిలేదు. కాని ఉన్నటువంటిది అంతా ఏమంటే నేను తెలుగులో పంపితే, మళ్లా తెలుగులో వచ్చేటప్పటికి నాకు అర్థంకాకుండా వ్రాసిన

వాండ్లకు అర్థంకాకుండా అంతా తప్పుల తడకతో వస్తుంది కాబట్టి నేను ప్రభుత్వాన్ని తక్షణం చేయవలసినదిగ కోరేది ఏమంటే, ఈ Upper Division Clerks, Lower Division Clerks వంటి వాండ్లందరిని సెలక్టు చేసేటప్పుడు, వాండ్లకు తెలుగువచ్చునా, రాదా, దస్తూరి బాగా ఉంటుందా లేదా, ఒక పిటిషన్ వాండ్లదగ్గరకు వస్తే వాండ్లు చదువుకొని అర్థం చేసుకొని, దానిపై రిమార్కులతో ఆఫీసర్లకు పెట్టగలుగుదురా, లేదా అనేది విచారించి సెలెక్టు చేయాలి. ఇప్పుడు వున్నది ఎలాగు వున్నదంటే, వాటికి ఇంగ్లీషు రాదు; తెలుగూరాదు. ఇంగ్లీషు పరభాష, తెలుగు అసలే చదువుకో లేదు. కనుక వారి అశ్రద్ధవల్ల, ప్రభుత్వంయొక్క అశ్రద్ధవల్ల, వాండ్లకు ఏదీగూడా రాదు. కాబట్టి ఈ విషయంలో ఇకముందుఅయినను మన ఆంధ్రప్రభుత్వం తగినటువంటి చర్యలు తక్షణం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. విశాలాంధ్ర స్థాపననుగురించి తర్జన భర్జనలు చేశాము. ముఖ్యమైన సంగతి ఏమంటే, మన ప్రభుత్వంవారు, ప్రకాశం ప్రభుత్వంవారు వివరముల సేకరణకు కొంత ఖర్చుపెట్టారు. ఒక special ఆఫీసరును పంపించారు. వారు ఏదో భోగట్టా ఇచ్చారనుకోండి, లేకపోతే రిపోర్టు ఇచ్చారనుకోండి. వారు వ్రాసియిచ్చినది యేమిటని అడిగితే: 'అంతా రహస్య' మని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మరీ బాగా నేవుంది అని నేను ఒక చిన్న ప్రశ్నవేశాను. అసలు విశాలాంధ్ర కావలెనని, హైదరాబాదు రాజధానిగా ఉండాలని మీరు కోరారా? అని అడిగితే, 'అదికూడ రహస్యం' అన్నారు. కాని వారే హైదరాబాదు వెళ్లినపుడు అక్కడ విశాలాంధ్ర మహాసభ ఆఫీసులో, 'మా గవర్మెంటు, మా predecessors, విశాలాంధ్ర కావలెనని, Hyderabad రాజధాని కావలెనని కోరినాము' అని చెప్పారు. 'ఇది మమ్మలను bind చేస్తుంది, మాకు ఏమి అభ్యంతరంలేదు గనుక మీరు తృప్తిపడండి' అని వారు చెప్పిన మాట నేను Madras Mail లో చదివాను. అది జరిగిన మర్నాడే పత్రికలలో ఉన్నది. వారు దానికి refer చేసుకోవచ్చును. నేను దాన్నిగురించి Madras Mail లో చదివాను. ఆంధ్రపత్రికలో కూడ ఉన్నది. ఆంధ్రపత్రికలో చాల విపులంగాఉంది. గనుక కొంత వార్త్తము. ఇవి అన్నీ ఒకే హెడ్డింగుక్రింద ఉన్నాయి. అట్లా కాకుండా Mail పత్రికలో ఒక్కటే ముక్క వ్రాశారు. మమ్మలను bind చేస్తుంది కాబట్టి మేము విశాలాంధ్రను కోరుతున్నామనే మాటవుంది. నాకు Mail పత్రికవస్తుంది. ఆ మరునాడే నేను దాన్ని చదివాను. కాబట్టి నేను ఈ విషయమై స్థూలంగా చెప్పమని అడిగాను. ముఖ్యవిషయముల గురించి జవాబు చెబితేచాలు. ఆ పెద్ద రిపోర్టు అంతా తీసుకొచ్చి, యిక్కడ మనకు చూపనక్కరలేదు. అంతవరకు ముఖ్యమంత్రితో నేను ఏకీభవిస్తున్నాను. విశాలాంధ్రను గురించి మనము చాలా పని

చేయవలసిఉన్నది. సెప్టెంబరు ఆఖరున రిపోర్టు వస్తుంది. రాగానే మనయొక్క అభిప్రాయం ఢిల్లీవారు అడుగుతారు. అందులో నాకేమి సందేహంలేదు. విశాలాంధ్ర గురించి మన అభిప్రాయం యేమిటని అడగగానే, విశాలాంధ్ర కావలెనని, హైదరాబాదు రాజధాని కావలెనని అన్ని విషయాలు గట్టిగాచెప్పి మనము ఏకగ్రీవంగా తీర్మానంచేస్తామని నాకు గట్టి విశ్వాసంఉంది. ఇంకొక మాట చెప్పుతున్నాను. మద్రాసులో ఉన్న ఆఫీసుల విషయములో, వాటిని హైదరాబాదుకు తరలించినట్లయితే, విశాలాంధ్రస్థాపనకు చాలా వీలుగాఉంటుంది. రామకృష్ణరావుగారు విశాలాంధ్రగురించి ఎప్పుడో ఏదో చెప్పారు. కాని మీరు మళ్లీ ఇప్పుడు ప్రయత్నం చేయండి. ముఖ్యమంత్రిగారు, సంజీవరెడ్డిగారు ఇద్దరుపోయి రంగారెడ్డిగారితోను రామకృష్ణరావుతోను మాట్లాడండి. వాళ్లు తప్పకుండా ఒప్పుకొంటారు. నేను రంగారెడ్డిగారితో మాట్లాడాను. వారు విశాలాంధ్రకు వ్యతిరేకులుకారు. కాని కొంతకాలము వేరే ఉండనివ్వండి, తరువాత ఒకటిగానే ఉంటాము అని ఉంది వారికి. కాని విశాలాంధ్ర స్థాపనకు ఇప్పటినుంచి steps తీసుకోనేది వారికి ఇష్టమే. బహుశా 4, 5 ఏళ్లు కాలవ్యవధి అవుతుందేమో ? అంతకంటె ఏమిలేదు. బహుశా, ఈ సంవత్సరం ఆఖరులోగా Government of India ఈ విషయమై తీర్మానం ఇస్తుంది. అది వచ్చినట్టయితే మనకేమి చిక్కులేదు. మనకింకా ఏమైన సందేహాలు ఉంటే మనరాజధాని హైదరాబాదులో పెట్టుకొని అక్కడనుంచి పని చేస్తూ ఉంటే, మన వెంకటరంగారెడ్డిగారి కోరికనుకూడ మనం ఒక రాజీమార్గంగా ఫైసలు చేసుకోవడానికి వీలుఉంటుంది. ఈ సంవత్సరం ఆఖరులో ఎటూ రిపోర్టు రాబోవుతున్నది గనుక ఈ ఆఫీసులను అక్కడికి ఇక్కడికి కదిలించడం అంత సమంజసం కాదు. కర్నూలులోనే పెట్టండి అని కొందరు చెప్పారు. నిజమే, రాజధాని ఎక్కడ ఉంటే అక్కడ ఉండవలసిందే. కాని ఇక్కడ డేరాలలో ఉండేవాళ్లకే ఇళ్లు చాలనప్పుడు, క్రొత్తగా వాళ్లను తీసుకువచ్చి పెట్టడానికి కష్టంగా యుంటుంది. కాబట్టి విశాలాంధ్ర సమస్య తేలేవరకు, ఈ 4,5 నెలలవరకు, మద్రాసులోనే ఉంటేనే మంచిదని నా అభిప్రాయము. మన ఆంధ్రరాష్ట్రంలో 4 చోట్లకు వీటిని తీసుకుపోయి ఇబ్బందిపడేదానికన్నా ఒకేసారి తీసుకువచ్చి ఏదోఒకటి చేసుకొందాము. కనుక వీటిని మద్రాసులోమాత్రము అట్టేపెట్టకుండా, హైదరాబాదులో పెట్టండి. ఒకవేళ హైదరాబాదులో గనుక వాళ్లు దీనికి ఆక్షేపిస్తే, అక్కడ పెట్టడానికి సాధ్యం కాకపోతే, మద్రాసులోనే ఉంచండి.

తరువాత సరిహద్దుల విషయంలో, మనం కొంచెం గట్టిగా ప్రయత్నించేసి, రావలసిన ప్రాంతములను రాబట్టుకోవలసియుంటుంది. బళ్ళారి మొన్ననే పోయింది.

దానికి మనకు plebiscite కావాలి. మోక, రూపనగుడి, బళ్లారి ఫిర్కాలు, బళ్లారి పోయినాయి. తరువాత తుంగభద్రవరకు మనకు రావలసినటువంటి భాగము రావలసి యుంటుంది. దానికి ఏదైనా బిల్లుచేయండి. అట్లాగే ఒరిస్సాలో రెండు జిల్లాలు, కోరాపుట్టి, గంజాము, ఇవి మనవి. వందల సంవత్సరాలు మనతోపాటు ఉన్నటువంటివి. శ్రీకాకుళం సర్కారుదే అవంతా ఉత్తర సర్కార్‌లో భాగము. అది British Government కు వచ్చేముందు, నైజాముక్రింద, అంతకుపూర్వము ఔరంగజేబుక్రిందను, దానికి పూర్వము గోల్కొండక్రిందను ఉన్నటువంటిది. వాళ్లకు ఏదో చిన్న రాష్ట్రమువచ్చింది గనుక, అవసరానికి యిచ్చినటువంటిది. అదేవిధంగా మద్రాసులో కొన్ని మనకు రావలసినటువంటివి ఉన్నాయి. చెంగల్పట్టు, North Arcot District సేలంజిల్లాలలోను, చాందా బస్తరు ఇవి మనభాగమే. దక్షిణ బస్తరు విషయం మనం జాగ్రత్తగా ఆలోచించాము. ఆంధ్ర ప్రభుత్వము, విశాలాంధ్ర మహాసభ, ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ, ఈ మూడు ఒకటే రిపోర్టు వ్రాశాయి. ఒకటే చెప్పారు. ఇంద్రావతికి దక్షిణమున వున్నటువంటి, South bastur మనకు రావలెనని చెప్పాము. కనుక నేను మనవిచేసేది, మీరు ఒక కమిటీని వేయండి. మంత్రులు స్వయంగా పోయిచూడడానికి వీలు వుండదు కాబట్టి శాసనసభ్యులలో ముగ్గురితో ఒక కమిటీని ఏర్పాటుచేసి— రామకృష్ణరాజు గారిని దానికి head గా వేయండి. ఇంకా ఏపార్టీవారినైనాసరే ఆకమిటీలో వేయవచ్చు. Preliminary work అంతా వారితో చేయించి తరువాత ఆఫీసర్లు పోయి కొంత పనిచేయవలసి యుంటుంది.

ఆఖరున ఒక విషయంగురించి మనవి చేయదలచాను. ఒరిస్సా ఆంధ్రులు పడుతున్నటువంటి ఇబ్బందులుగురించి ప్రధానమంత్రికి మనవిచేసుకొన్నాను. వారు కూడా నభాకృష్ణ చౌదరీగారితో మాట్లాడారు. నేనుకూడా పర్లాకిమిడీకివెళ్లి మాట్లాడాను. 80 కేసులు Pending లో ఉన్నాయి. ఇంకా కేసులు withdraw చేయలేదని అక్కడ ఉండేవారు మాకు తెలియపరచారు. వారికి నేను అర్జీకూడ వ్రాసి ఇచ్చాను. వారు దానిని తీసుకువచ్చి present చేశారుకూడ. వారు ఆ విషయంలో ప్రధానమంత్రికి వ్రాసుకొన్నారు. నేనుకూడ ప్రధానమంత్రికి వ్రాశాను. నా ఉత్తరానికి జవాబులేదని ప్రధానమంత్రి దృష్టికి తీసుకురావలసివచ్చినందుకు విచారిస్తున్నాను. కాబట్టి యీవిషయంలోకూడ శ్రద్ధతీసుకొని, ఆంధ్రులకు ఒరియాలకు సంబంధాన్ని స్నేహాన్ని అభివృద్ధిచేయడానికి ఆ కేసులన్నీ తీసివేయించవలసి యుంటుంది. ఒరియాలమీద కేసులన్నీ పోయాయి. ఆంధ్రులమీదనే ఉన్నాయి.

పర్లాకమిడీలో ఉన్నాయి, బరాంపూరులో ఉన్నాయి, గుణుపూరులో ఉన్నాయి. కనుక వీటి విషయములో శ్రద్ధ ఉంచి ఈసమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

MR. DEPUTY SPEAKER :— సభ మరల మూడుగంటలకు సమావేశ మవుతుంది.

The House rose for lunch.

**After lunch (3 p. m.)**

MR. DEPUTY SPEAKER :—Sri Vavilala Gopalakrishnayya will now speak.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—ఉపాధ్యక్షా, రాష్ట్రవ్యాపితమైన ప్రభుత్వవిధానమునుగురించిన ఖర్చునుగూర్చి మనము చర్చిస్తున్నాము. దానికి నేను ఒక cut motion ను ప్రతిపాదించి మాట్లాడుతున్నాను. ముఖ్యంగా యీప్రభుత్వవిధానములో గవర్నరుండేది ఒక పాత సాంప్రదాయానికి చెందింది. దానికి అయ్యే ఖర్చు నేను వ్యక్తిగతంగా యేమీ చెప్పడము లేదుకాని అది అనవసరమని చెప్పక తప్పదు. రెండవది పాతవిధానాలలో charged and voted అనే పద్ధతి ఎప్పుడో గవర్నరుజనరల్ ప్రభుత్వములో వుంటూవచ్చిన పాతపద్ధతి, అది యిప్పుడు లేదుగనుక ఆవిధంగాచేయడం సరియైనదికాదని, అది ప్రజాస్వామికానికి విరుద్ధమని నేను మనవిచేస్తున్నాను.

అటుతరువాత ప్రభుత్వవిధానములో యీనాడు అనేకమంది Secretaries, Joint Secretaries, Under - secrtaries, Deputy Secretaries, Assistant Secretaries, Additional Secretaries, అనేవి, యివి యేవేవో పేర్లుపెట్టి యెంతోమందిచే యీపరిపాలన నడిపిస్తున్నారు. కాని యీ పదవులు, యీ పద్ధతులు అన్నీగూడా ఒకవిధంగా మారడం అవసరమని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. దీనినిగురించి మద్రాసుప్రభుత్వం, ఒక Cabinet Committee కలెక్టర్లతో సహావేసి ఆలోచిస్తున్నారని చెబుతున్నారు. అలాంటి కమిటీనే యిక్కడగూడా వేయాలి. అందువల్ల నేను చెప్పేది యేమిటంటే ప్రభుత్వ పరిపాలనా విధానము మొత్తంగా మార్చేపద్ధతిలో ఒక నూతనమైన విధానమో, లేకపోతే, Experts నో వేసి, మార్పుతీసుకుని రాకపోతే, యిది

[Sri Vavilala Gopalakrishnayya] [25th July 1955

చాలా యిబ్బందికరముగా వుంటుంది. పాతపద్ధతిలోనే పరిపాలన జరుగుతూంటే, కాగితాలు కదిలేపద్ధతి కనబడలేదు. ఇప్పుడు ఒక ఉదాహరణ చెబుతున్నాను. ఒక పిటిషను పంపినట్లయితే, అది ప్రభుత్వములో కదిలేపద్ధతి ఎక్కడా కనబడదు. ముఖ్యంగా రెవిన్యూబోర్డు రద్దుచేయక తప్పదని నా అభిప్రాయము. కారణ మేమిటంటే రివిన్యూబోర్డువారు చేసేపనే, యిక్కడ ప్రభుత్వ రెవిన్యూడిపార్టుమెంట్లు చేస్తున్నవి. గనుక యీ కొస్తపని ఒక్కరుచేసేది యిద్దరుచేయడ మెందుకు? ఆ విధంగా డబ్బు వ్యయం చేస్తున్నారు. గనుక యీ వ్యయం తగ్గించుకుంటే మంచిది. ఇది తప్పకుండా చేయాలని అంటున్నాను.

తరువాత పంచాయతీల సంగతికి వచ్చేటప్పటికి, వీటిమీద అజ్మాయిషీ అంతా Inspector General of Local Boardsకు ఒప్పజెప్పామని మొన్న మంత్రిగారు చెప్పారు. అంటే అధికారం అంతా మంత్రికి సంబంధము లేకుండా సర్వాధికారం ఆయనకే ఒప్పజెప్పానని మంత్రిగారు చెప్పారు. ఈ విధంగా చేయడం సరియైన సాంప్రదాయంకాదని నా అభిప్రాయం. అధికారం అంతా మంత్రిదగ్గరనే వుంచుకోనవలెగాని, తనకువున్న అధికారము Head of the department కు యివ్వడం సరియైనదికాదు. దీనికి నా అసంతృప్తి చెప్పకతప్పదు. అది సాంప్రదాయము కావచ్చు. ప్రభుత్వవిధానము కావచ్చు. కాని యీ రోజునవున్న పద్ధతిమారాలి. ఎందుకంటే మంత్రిగారు తనకువున్న సర్వాధికారాలు Heads of Departments కు యివ్వడం మంచిదికాదు. నేను దీన్నిగురించి మొదట్లోనే చెప్పాను. అది మీకు వినబడలేదంటే మరల దాన్ని repeat చేస్తాను. Interruption ఆపధంగాచేసివేశామని మంత్రిగారు చెబుతున్నారు. మన మిత్రులలో కొందరు వినలేదేమోగాని మొన్నఎసెంబ్లీలో చెప్పారు. పంచాయితీలకు elections విషయము, యింకా యితరవిషయాలు అన్నిగూడా ఆయనచేతికియిచ్చి, ఆయనకు అందులో సంపూర్ణమైన అధికారము యిచ్చామని, ఆయనే ఆ విషయాలలో final అని యీ ఎసెంబ్లీలో Local Boards మంత్రిగారు చెప్పారు. ఆ విధంగా చెయ్యడం మంచిది గాదని అంటున్నాను.

తరువాత పోలీసుపరిపాలన ఒకటివున్నది. ఈ పోలీసు విధానాలలో చాలా మార్పులు జరగాలని అంటున్నాము. ఆ మార్పు ఏవిధంగా జరగాలో అది మీరు చెప్పండిఅంటే అది మేము ఆలోచిస్తామని అంటారు. అది ఏమిటంటే, అది అతిరహస్యము అని అంటారు.

THE HON. SRI B. GOPALA REDDI:—అది మీరే ఆలోచించండి.

[25th July 1955

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— మేము ఆలోచిస్తూవున్నాము. అయితే, మీకు మీరు, మాకు మేము ఆలోచిస్తే చాలదు. మేము ఆలోచిస్తే అవి మా దగ్గరవుంటాయి. మీ గదులలో కూర్చుని మీరు ఆలోచిస్తే అవి మీ గదులలోనే వుండి పోతాయి. కాని వీటి రెంటిని మనం ఆలోచించి సమన్వయము చేయాలి. Interruption.

మంత్రిగారు ఎప్పుడు ఆలోచిస్తూనే వుంటారని అంటున్నారు. అంటే అవి ఆచరణలోకి రావని వారి అభిప్రాయమేమో. కాని నేను చెప్పేది, అది ఆచరణలో పెట్టాలనే. ఆచరణలో పెట్టినప్పుడే ఆ ఆలోచన ఉపయోగకరముగా వుంటుంది. లేకపోతే అది ఆలోచనక్రిందుగానే పోతుంది. గనుక అది మార్చవలసిన అవసరము వున్నది. ఈ పోలీసువిధానంలో చాలా మార్పులు రావాలి. ముఖ్యంగా Provincial Heads కు ఉత్తరములు వ్రాస్తే, ఒక్కదానికికూడ జవాబువుండదు.

THE HON. SRI B. GOPALA REDDI :—Economy !

SRI VAVILALA GOPALAKRISHNAYYA — Economy అని అంటే, అది చాలా బాగానేవున్నది. నన్ను చర్చలో ఒకప్రక్కకు లాగుతున్నారని అనుమానం వస్తున్నది. Economy అంటూ యేమిచేస్తున్నారో చెబుతాను. నాకు ఈ మధ్య ఒక కవరువచ్చింది. అది ఎంతో పెద్దదిగాను పొడవుగలదిగాను వున్నది. అందులో ఒక చిన్న కాగితమువున్నది. ఇదుగో అది నా చేతిలోనేవున్నది మీరు చూడవచ్చును. ఇంత చిన్న కాగితమునకు, అంత పెద్దకవరు అవసరమా లేదా అనేది చూడాలి. పైగా దానిపై postage రు. 0-6 6 అణాలు వేసివున్నది. ఈ చిన్న కాగితము పంపటానికి రెండుఅణాలతో సరిపోయ్యేదానికి రు. 0-6-6 అణాలు ఖర్చుచేయడము economy యా అని అడుగుతున్నాను. నిజంగా యీచిన్న కాగితము ఒక కవరులో పెట్టితే economy ఎంత వుంటుందో ఇది ఆర్థికమంత్రిగారు గమనించాలని చెబుతున్నాను. గనుక మీరు జవాబు వ్రాయవద్దుఅంటే, అది economy observe చేస్తున్నట్లేనా ? నాకు చూడగా ప్రభుత్వవిధానం యెట్లా వున్నదంటే, మనం వాటినిగురించి శ్రద్ధతీసుకోవడం దేనికి, యేదైనా జవాబు వ్రాసేటప్పుడు అందులో "ఔను" అంటే యేమి చిక్కువస్తుందో, "కాదు" అంటే ఏమి చిక్కువస్తుందో అందువల్ల commit చేసుకోవడం ఎందుకు, ఎదీ వ్రాయకుండావుంటే, యే చిక్కూవుండదనే అభిప్రాయం యీజవాబు యివ్వకపోవడంలో కనబడుతున్నది, ఇది మంచిపద్ధతి కాదు గనుక దీన్ని మార్చాలని అంటాను.

[Sri Vavilala Gopalakrishnayya] [25th July 1955

ఆతరువాత గవర్నమెంటు డిపార్టుమెంట్సులో, వివిధ subjects ఒక్కొక్క departments మధ్య పంచాము అని అంటున్నారు. ఇవి ఏవిధంగా పంచారో ఎవరికి వ్రాస్తే, ఎవరికి వెళ్లుతుందో అర్థముకావడములేదు. అయితే మంత్రులు అయినా ఏఏ portfolios ఎవరెవరు తీసుకున్నారో మాత్రము తెలుస్తూనేవున్నది. ఇది కూడా తెలియకపొయ్యేదే. ఇప్పుడు యీ బడ్జటుచర్చ వచ్చిందికాబట్టి, యిప్పుడు యీ portfolios తెలియటానికి అవకాశం కలిగింది. కాని యిదివరకు తెలియకుండావున్నది.

ఈరోజున secretariat విభజన సందర్భములో నేను ఒక విషయము చెప్పదలచాను. ఇంతమంది secretaries ను వేసేబదులు, departments ఎక్కువచేసేటప్పుడు sections ఎక్కువగాచేసి, superintendents ను ఎక్కువగా నియమించి, వారిపైన supervisionకు ఏ కొద్దిమందినో వేస్తే మంచిదని నా అభిప్రాయము. అంతేగాని యింతమంది secretaries పైన వుండడము అనవసరమని అంటున్నాను. మీరు ఇదివరకు ఏమి చెప్పారంటే పెద్ద ఆఫీసర్లను కదిలించటానికి finance కూడా చేతులలోలేదని చెప్పారు. కాని దానికి ఒకేపద్ధతివున్నది. చిన్న ఉద్యోగస్థులను చేర్చుకొని పనిచేస్తే కేంద్రప్రభుత్వము అడ్డమురాదుకాబట్టి, ఆవిధంగా ఎందుకుచేయకూడదు? ఆవిధంగాచేస్తే వచ్చేచిక్కులు ఏమిటో తెలియజేస్తే, అది నిజంగా యిబ్బందిఅయితే, అప్పుడు ఆయిబ్బంది సర్దే ప్రయత్నం చూద్దాము.

తరువాత రాష్ట్రపరిపాలనలో Audit డిపార్టుమెంటువున్నది. అంటే Auditor General కాదు. పంచాయితీబోర్డులకు సంబంధించిన audit department వారు వచ్చినప్పుడు వారికి సౌకర్యాలు అన్ని చూపిస్తే Audit బాగా జరుగుతుంది; సౌకర్యాలు చూపించకపోతే ప్రతిచిన్నదానికి పేచీలు వస్తాయి. కనుక దీన్నిబట్టి Audit లో వున్నపద్ధతితప్పా, లేకపోతే అందులో పనిచేసే వ్యక్తులదితప్పా, అని అడుగుతున్నాను. అందుకోసము నేను చెప్పేది ఏమిటంటే, యీ audit చేసే పద్ధతిలో చాలామార్పులు రావాలని అంటున్నాను. ఈనాడు అప్పీల్సు విషయములో secretariat కు direct గా అప్పీలుకు పోకూడదా? అప్పీలు పంపితే, దాన్ని అంతవరకు పోనియ్యరుగదా! మంత్రిగారికే యిస్తామంటే, అది బాగానేవున్నది. Secretariat కు direct గా అప్పీలుపోవటానికి వీలులేనప్పుడు రెవిన్యూబోర్డు గుండా పంపేటప్పుడు యేకారణమైనా Revenue Board కే పోతుంది. అది పొయ్యేటప్పటికల్లా, కొంతకాలం పడుతుంది. దానికి జవాబు ఎప్పుడు

యిస్తున్నది, లేనిదిగూడా తెలియదు. మనము క్రిందనుంచి petition పెట్టినట్లయితే అది క్రిందనుంచి తిరిగివస్తుంది. మరల కలెక్టరువద్దగాని, డిప్యూటీకలెక్టరువద్దగాని పెట్టితే, అది మరల తిరిగివస్తుంది. రెవిన్యూబోర్డుకు పెట్టినట్లయితే అదిగూడా తిరిగి వస్తుంది. మరల మంత్రిగారిదగ్గర పెట్టినట్లయితే అదిగూడా రెవిన్యూఇన్స్పెక్టరు దగ్గరకు వస్తుంది. ఆయనవద్దకు వచ్చినప్పుడు, ఆయన యిదివరకువ్రాసినమాటలే జ్ఞాపకమువుంటే, మరల అదే వ్రాసిపంపుతాడు. కనుక దీనికి విచారణఅనేది యెక్కడ కనబడలేదు. ఇటువంటి సందర్భములో విచారణకుగాను ఒకచోటు ఏర్పడితేకాని, ప్రభుత్వపరిపాలనలో ప్రజస్వామికమునకు ఒకవిధమైన అవకాశమువచ్చిందని అనటానికి వీలుఉండదు. ఈ accounts లోపలపోయినట్లయితే చాలాచిక్కులు వున్నవని నాకు తెలుసు. అవి యిప్పుడు నేనుచెబితే మీకందరకు విసుకుపుట్టుతుంది. టైముకూడా ఎక్కువగావున్నప్పుడుతప్ప మనము ఆ accounts చూచుకోటానికి వీలుండదు. ఈ accounts సరిచేయటానికి Estimates Committee ని ఒక దానిని వేయకపోతే, మనకు చాలానష్టము వస్తుందని చెబుతున్నాను.

అటుతరువాత Legislature ను గురించి వున్నది. ఈ డిపార్టుమెంటు యిప్పుడు గవర్నమెంటులో ఒకభాగముగా వున్నది. ఇది తగదు అని అంటాను. అప్పుడు subordinate department అనిపించుకుంటుంది. ఈడిపార్టుమెంటు ప్రభుత్వపరిపాలకుగాక శాసనములుచేయటానికి ఏర్పరచిన డిపార్టుమెంటుకాబట్టి, అసలు దీనికి గవర్నమెంటు డిపార్టుమెంటుకు సంబంధము లేకుండా ఒక independent body గా వుండాలని అంటాను.

THE HON. SRI B. GOPALA REDDI :— అదివేరుగానే వున్నది.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :— వేరే వున్నదంటే, సరే అయితే secretary యిక్కడనే ఉన్నాడు. కాని యీ డిపార్టుమెంటుయొక్క పరిస్థితిఏలాగున వున్నదంటే, ఏదైనా ఒక pencil అనేదికావాలంటే, దానికి sanction ఎవరుచేయాలి ? ఒక కాగితము అచ్చువేయాలంటేఅది శాంక్షనుచేయటానికి యిక్కడవీరికి అధికారములేదు. దానికిగాను ప్రభుత్వములోవున్న Home Department కు వీరువ్రాస్తే, అక్కడవున్నఆయన సంతకముపెట్టి Finance Department కు పంపాలి. అప్పుడు Finance Department శాంక్షనుయిస్తే అన్నిపనులు జరగటానికి వీలుఅవుతుంది. కాబట్టి దీనివల్ల ఎంతోకాలయాపన యిబ్బందికాబట్టి ఈడిపార్టుమెంటుకు సంబంధించిన అధికారం అంతా స్పీకరుచేతులలోవుండాలి అని అంటాను. వారి budget వారే present

తుంటాయి. అనేకవిషయాలు దీంట్లోవున్నాయి. అనేక ఉదాహరణాలు చెప్పడానికి అవకాశాలు వున్నాయి. అవకాశాలువున్నా నేను ఒక్కటిమాత్రము చెబుతాను. ఇప్పుడు ఈ స్కూల్సువిషయంలో దాతలు 1/3 వంతు ధనము ఇచ్చిన వెంటనే వాటిని తిరిగి తెరుస్తామని చెప్పి ప్రభుత్వము నిర్ణయముచేయడమువల్ల గోపాలరెడ్డిగారికి ప్రత్యేకంగా అభినందనలు అర్పిస్తున్నాను. అట్లు చేయడమువల్ల ప్రజలు కట్టవలసినసొమ్ము ఒకపర్యాయముకట్టారు. శ్రీకాకుళంలో రెండుస్కూళ్ల విషయంలో క్రిందటినెల మూడవతేదీకే కట్టవలసినధనాన్ని కట్టి ప్రభుత్వము పెట్టిన కండిషనులు అన్నీ fulfil చేసినా 25 తేదీవరకుకూడా స్కూళ్లకు ఆర్డర్లు జరీకాలేదు, అంటే అక్కడివిద్యార్థులు, స్కూళ్లలో జాయినుఅయ్యే విద్యార్థులు ఎంత ఆదుర్దాతో బాధపడుతున్నారో, ఆ నేవిషయం ఉద్యోగస్థులు కూడా గమనించివుంటే, తొందరతొందరగా 3, 4 రోజులనాటికి ఆర్డర్లు జారీ చేసివుంటే డబ్బు ఇచ్చేదాతలకు, చదువుకునే విద్యార్థులకు ఎంతో సుఖవంతముగా, ఆనందదాయకంగా వుండేది. కాని అటువంటి అవకాశములేకుండా చేశారు. అదేవిధముగా అనేకమైన ముఖ్యమైన కార్యక్రమాలలో ఏదిముందు చేయాలి, ఏది వెనుకచేయాలి అనే విచక్షణకూడా లేకుండా అన్నిటిని త్రోసిపారేసి అక్కడ ఏమిజరుగుతున్నదో తెలుసుకోవడానికికూడా ప్రయత్నముచేయకుండా వుండటము మూలంగా కొన్ని ఇబ్బందులు కలుగుతున్నాయి.

ఒకరోడ్డుకు 40 వేలరూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టింది. ఇక దానిని పూర్తి చేయడానికి 1000 రూ॥లు ఖర్చుపెట్టాలి. పూర్తిచేయవలసిన కార్యక్రమం రెండు సంవత్సరాలనుంచి పూర్తిచేయకుండా ఉన్నారు. ఎందుకు పూర్తి చేయడము లేదంటే దానికి ప్రత్యేకమైన ధనములేదనిచెప్పి, allotment లేదనిచెప్పి, నిర్లక్ష్యముచేయడమువల్ల 40 వేలు ఖర్చుపెట్టినదంతా ఏవిధంగా పాడవుతుందో ఏవిధముగా అది వుపయోగపడకుండా పోతుందో గమనించాలి. అది జిల్లా ఉద్యోగస్థులకు తెలియజేస్తే దానికి ప్రత్యేకమైన allotment లేదంటున్నారు. అటువంటివిషయములన్నీ నిజముగా సెక్రటరీయటు గమనించి ఎప్పటికప్పుడు కాగితాలకు వెంటవెంటనే వుత్తర్వులు జారీఅయ్యేట్లు చూడాలి. ముఖ్యంగా ఈ విషయాలను మంత్రులకు మనవి చేయదలచుకున్నాను. వారు చాలాయోగ్యులు, దేశసేవాపరులు అయినప్పటికి వుద్యోగస్థుల్లోవున్న ఈ అలస్యానికి గల కారణాలు తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ఏ తాలూకాకువెళ్లినా ఏజిల్లాకువెళ్లినా, లేకుంటే సెక్రటేరియట్‌లోనైనా ఆ కాగితము ఎందుకు ఆలస్యము అవుతున్నాదో అప్పుడప్పుడయినా మంత్రులు surprise visits చేసి ఆ విషయాలను తెలుసుకొని, వారు కూడా కాగితమువచ్చినతరువాత ఎందుకు ఒక్కొక్క టేబులుదగ్గర ఇన్నేసిదినాలు

ఆలస్యము అవుతున్నదో తెలుసుకుంటే పని వేగంగా జరుపుటకు అవకాశం వుంటుంది. అందుచేత మంత్రులు దీనిమీద ప్రత్యేకమైన శ్రద్ధవహించి, ఈ సెక్రటేరియటుమాత్రం సక్రమంగా నడిచేవిధానానికి సరియైన ఆలోచనలుచేసి దానిని సక్రమంగా నడిపించవలసినదని హృదయపూర్వకంగా మనవిచేస్తూ ఈ అవకాశము ఇచ్చినందులకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

3-30 p.m.

* SRI S. RANGANATHA MUDALIAR :—Mr. Deputy Speaker, Sir, in moving the cut motion, I did not mean in the least to suggest that Ministers should not tour. On the other hand, it is absolutely necessary for the better governance of the State that Ministers should frequently visit the various parts of the State with a view to knowing intimately the wants, the requirements and the needs of the subjects of this State, discover for themselves whether the people are living in contentment or seething in discontent, and also to find out how the common man reacts to their rule. But my submission is whenever Hon. Ministers programme to tour a particular district, they may kindly inform the district officers what specific subjects or specific works they are going to attend to and which particular officers they would be satisfied with, for giving them necessary instructions. The impression among the district officers is that all of them should go and be in attendance on the Ministers with the result not only the district officers, their section heads including the particular clerks dealing with particular subjects, all go in a sort of paraphernalia. In the end lots of money are wasted by way of travelling allowance. Besides, the district administration also is dislocated. When more than one Hon. Minister happens to visit a particular district, the district officers are obliged to be away from headquarters for months on end and it is rather difficult for the poor men to get access to the district officers at those times. Therefore it is necessary in the interests of economy and in the interests of avoiding dislocation consequent on all the district officers being in

attendence on the Ministers, that proper instructions should be issued by Hon. Ministers in this regard.

Coming to the heads of expenditure I wish to commend to His Excellency the Governor the need for dispensing with his Military Secretary and his establishment. The Military Secretary is a vestige of the British Imperialism ; it reminds us of the days when the British Provincial Governor happened to be also the leader of the army and he needed a Military Secretary to advise him on military matters. Now-a-days when the empire was seized from the British by non-violent and peaceful means of Gandhism, there is absolutely no reason why this vestige must be retained. There is no military matter which the local Governor is interested in and there is no need for any Secretary to advise him on military matters. It is only an ornamental vestige and I commend to His Excellency the need for dispensing with this paraphernalia. If this is done, a lot of money can be saved. An expenditure to the tune of Rs. 79,600 under the head "25-(d)" is provided for. For a Governor who has voluntarily renounced Rs. 15,000 by way of deduction from his salary it will be easy to consider this aspect of the matter and see that this ornamental appendage could be dispensed with in the interests of the State.

Under the head "25.J-D (6)" certain charges are shown as payable to other Governments ; which are the Governments that are to be paid and what are the charges, are not clarified in the Budget Memorandum, and the House will be much obliged to the Hon. Chief Minister if he can enlighten the Members in this regard. As no particulars are furnished in the Budget Memorandum, clarification is needed on this point.

Under the Head "Public Services Commission", certain honoraria have been mentioned.

THE HON. SRI B. GOPALA REDDI :—For examinations, etc.

25th July 1955] [SRI S Ranganatha Mudaliar]

SRI S. RANGANATHA MUDALIAR :—That is what I thought. But a huge amount is provided for when most of the examiners are public servants already drawing......

THE HON. SRI B. GOPALA REDDI :—There will be professors from the University and other colleges.

SRI S. RANGANATHA MUDALIAR :—There is a huge demand of expenditure for the Board of Revenue to the tune of Rs. 3,44,500. The abolition of this Board of Revenue is being agitated from the time of the inception of the Indian National Congress. Time and again a cry for the abolition of the Board of Revenue is heard. But it still remains persistently. The Government may kindly consider why this should not be abolished and a huge saving affected in this State.

Under the head "Elections—25 (r)", an amount of—Rs. 21,13,800 has been set apart. Where are the elections for the year 1955-56? I do not see any reason why such a large expenditure should be shown. Elections in this State were over and the next elections come only somewhere in 1959-60. Does this represent the amount set apart for elections to the Council of State coming off in 1956? The Government may kindly state whether this amount is to be spent for elections to the Council of State and whether this should not be taken from the Central Government.

THE HON. SRI B. GOPALA REDDI :—It is for the revision of electoral rolls in all the districts and also for the by-elections, which the Government of India will reimburse later.

SRI S. RANGANATHA MUDALIAR :—Money spent on elections to the House of the People and the Council of State should be reimbursed by the Central Government. Thank you, Sir.

* SRI N. VENKAIAH :—ఉపాధ్యక్షా! యీ డిమాండును నేను బలపరస్తున్నాను. కాని కొన్ని సూచనలు చేయదలచుకొంటిని. ఉద్యోగస్తుల జీతాల విషయములో ఒక ప్రమాణమును ఆలోచించడము చాలా అవసరము. ఏకో ప్రమాణము నిర్ణయించడము చేయలేకపోతే భూసంస్కరణలువంటి సంస్కరణములను

[Sri N. Venkaiah] [25th July 1955

తీసుకొనివచ్చి పరిమితిని నిర్ణయిస్తాముఅంటే ప్రజలలో ఆందోళన రావడము జరగు తుంది. క్రింది ఉద్యోగస్తుల జీతములను హెచ్చించుట ఎంత అవసరమో ఎక్కువ జీతములు పుచ్చుకొనేవారి జీతాలు తగ్గించడముకూడా అంతఅవసరము. కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించిన ఉద్యోగస్తుల విషయములో మనము కల్పించుకొనలేక పోయినను మన ఉద్యోగులవిషయములోనైనా ఒక ప్రమాణమును నిర్ణయించడము చాలా అవసరము. సుందరయ్యగారు రు. 1000/ ఉండాలని సూచించారు.

The Hon Sri B. GOPALA REDDI :—18 రూ॥ కనీసవేతనము, దానికి 100 రెట్లు ? ఈయవచ్చునా ?

Sri P. SUNDARAYYA :—100 రూ ఇస్తే దానికి 10 రెట్లు రు 1000/ అగును. కనుక 100/ చేయరాదా ?

3-30 P. m.

SRI N. VENKAIAH:—సుందరయ్యగారు ఇదివరకు 20 రెట్లకు అంగీకరించారు. రు 100/ కనీసవేతనమైన రు 2000/ గరిష్టప్రమాణము అవుతుంది. ఏ ప్రమాణమును తీసుకున్నప్పటికీ క్రిందివారిని ఎంతపైకితీసుకురాగలము పైవారిని ఎంతక్రిందకు తీసుకురాగలము అని ఆలోచించి చూచుకొనుట అవసరము. అప్పుడు గాని State లో, సంఘములో హెచ్చుతగ్గులు లేకుండా అన్నివృత్తులవారినికూడా ఒక ప్రమాణమునకు తీసుకొనివచ్చి ఒక సమసమాజమును నెలకొలపుటకు అవకాశము ఏర్పడును. అనవసరమైన పెద్ద ఉద్యోగాలు ఉన్నవని నా అభిప్రాయము. అయితే ఆ వివరములు ముందు వివరంగా తెలియజేస్తాను. ప్రత్యేకముగా ఒక విచారణకమిటీని వేసి దానిద్వారా ఎక్కడెక్కడ అనవసరములైన ఉద్యోగాలుఉన్నవో తెలిసికొనుట చాలామంచిది. ప్రభుత్వఉద్యోగ అంతరములు చాలావున్నవి. ప్రభుత్వములో జాగులేకుండా papers కు చకచకా disposal అగుటకు ఈ అంతరములు కొన్ని తగ్గించవలసిన అవసరమున్నదని నేను సూచిస్తున్నాను. కాబట్టి ఆలా చేసుకోడానికి papers చురుకుగా నడవడానికీతప్పక ఒక విచారణ సంఘాన్ని పెట్టడం మంచిది. ఇప్పుడు మన ఖర్చులుతగ్గించి పొదుపుచేసుకుంటున్నాంఅని చూపెట్టి ప్రజలకు పన్నువేయ డానికి పూనుకుంటున్నాము అనడం బాగుంటుంది. ప్రభుత్వము ఖర్చులో దుబారావున్నది, ఆలోచించకుండా చేస్తున్నారు, ఇంకా ఎన్నలు ఎందుకు ఆవేధోరణిలో ప్రజలఅభిప్రాయాలు వుంటున్నాయి. మన ఉద్యోగస్థులను ఏవిధంగా తగ్గించడానికి అవకాశంవుంటుందో జాగ్రత్తగా విచారించాము అని విచారణ సంఘంద్వారా రుజావుచేయవలెనని వుంటుంది. ఆఫీసులు మద్రాసులోవున్నాయి.

ఆంధ్రదేశంలో ఆఫీసులు పెట్టుకొనడానికి తగిన ప్రాంతాలు చాలావున్నాయి. ఆఫీసులు మద్రాసులో వున్నంతకాలం మన సేల్సుటాక్సు ఆదాయం ఎట్లా వృద్ధిచెందుతుంది? మనవాళ్లు ఖర్చుచేసేడబ్బు ఇతర రాష్ట్రాలలో వినియోగం అవుతోంది. కొనే ప్రతివస్తువు ఇతర రాష్ట్రాలలో కొంటున్నారుకాని మన రాష్ట్రంలో లేదు. మన ఆదాయం పెరగడానికి మన ఉద్యోగులు మన రాష్ట్రంలోవుండడం అవసరం. ఉద్యోగులకు తగినఇండ్లు రాష్ట్రములో అనేకచోట్లవున్నాయి అనేసంగతి ప్రభుత్వానికి తెలిసినవిషయమే ఆఫీసులు మార్చుటకు సంశయం ఎందుకో, బాధఎందుకో తెలియకుండావున్నది. 300 మైళ్ళ దూరంలో ఇతర రాష్ట్రాలలో ఆఫీసులు పెట్టుకునేదానికంటే దగ్గరలో 100, 200 మైళ్లదూరంలో ఆఫీసులను మార్చుకోడానికి సంశయం చెందవలసినపనిలేదు. మన దురదృష్టవశాత్తు సరియైన నిర్ణయం చేసుకోనందున సర్వసమగ్రమైన సుందరమైన రాజధానినగరాన్ని మనం నిర్మించుకోలేకపోయాము. ఒరిస్సా, పంజాబురాష్ట్రాలు 7,8 కోట్లు Central Government దగ్గర grant పొంది సుందరమైన రాజధాని నగరాలను నిర్మించుకున్నాయి. మనం ఒక నిర్ణయం చేసుకుని రాజధానిని నిర్మించుకోలేకపోయాము. ఫజల్అలీ కమీషను రిపోర్టు రాబోతుంది, మనం హైద్రాబాదుకు వెళ్ళిపోతాంఅని ఒక ప్రక్కన చెబుతున్నారు. కర్నూలు వారుకూడా హైదరాబాదు వెళ్ళడానికి సంతోషిస్తున్నారు. అట్టి పరిస్థితుల్లో, మూడుమాసాల అనంతరం ఏమిజరుగనున్నదో తెలుసుకోకుండా, పెద్ద పెద్ద నిర్మాణాలు ఇక్కడ చేయువలసిన పనిలేదు. రాష్ట్రములోని గ్రామాలలో అత్యవసరమైన మంచినీటి సదుపాయాలు, చిన్న ఉద్యోగస్థులకు కూలీలకు వుండడానికి గృహాలుపెట్టించుటకు డబ్బులేదంటున్నారు. కాని డబ్బులేదంటూ లక్షల లక్షల రూపాయిలు ఖర్చుచేసి భవనాలుకట్టించుట డబ్బును దుర్వినియోగపరచడమే అవుతుందని మనవి చేస్తున్నాను.

SRI G. BAPAIAH :—ఉపాధ్యక్షా! మనం ఆంధ్రులు. అతిథిపూజలో చాలా గొప్పవాళ్లం అనే బిరుదు మనకువున్నది. ఆ ఉద్దేశంతోనే గవర్నరుగారికి రు. 6000 లు జీతం ఇవ్వడానికి నిశ్చయించుకొన్నాము. అతిథి పూజకు ఒక limit వున్నదని వీరు రు. 1500 లు cut చేసుకున్నారు. మనం విపరీతంగా ఖర్చు చేయకూడదు అనే పాఠం నేర్పినట్లు వారు cut చేసికొన్నారు. మన అందరికి ఆదర్శకంగా వుండాలనే ఉద్దేశంతోనె ఆ పనిచేసినట్లు కనిపిస్తోంది. ఉద్యోగస్థులజీతం మనం హెచ్చించుటకు వీలులేదని మనం అనేముందు మనమంత్రులు, మెంబర్లు కొంచెం ఆదర్శప్రాయంగాచూపిస్తే బాగుంటుంది.మనం విధించబోయే పన్నులకుగాని పెద్దవాళ్ల జీతాలు తగ్గించటానికి చిన్నవాళ్లజీతాలు హెచ్చుచేయడానికి ప్రయత్నముచేయడానికి socialistic pattern of society అనే ఉద్దేశానికి ఆదర్శకంగా వుండేట్లా కొంత

percentage మంత్రులు, మెంబర్లు సమ్మతితో cut చేసుకుంటే బాగుంటుందని నా ఉద్దేశం. మంత్రుల విశేషంగా క్యాంపులుచేస్తున్న కారణంచేత district officers, వారి అనుచరవర్గం ఈ విషయంలోనే engage అవుతున్నారు. మంత్రులు వచ్చారు కదా కష్టసుఖాలు చెప్పుకోవాలని తెలకొలది సమావేశమవుతున్నారు. అందువల్ల ఒకరి మాటా వినడానికి అవకాశంలేదు. ఇక్కడకువచ్చి చెప్పుకోవాలంటే రు 10 లు ఖర్చు అవుతాయనే ఉద్దేశంతో వారిలో కొంత percentage తగ్గి ఆవిధంగా కొంతమంది మాటలు వినడానికైనా అవకాశంవుంటుంది. అందువల్ల కొంచెం క్యాంపులు తగ్గించుకొని ఆఫీసులలోవుండే old pads తెప్పించి సెక్రటేరియటు చక్కగా పనిచేసేట్లు, ఎక్కువ అనుభవం సంపాదించి చురుకుగా పనిచేసే ఏర్పాట్లు చేయాలని మంత్రులను కోరుతూ విరమిస్తున్నాను.

* SRI M. NAGI REDDI :—ఉపాధ్యక్షా! ఉన్న కొద్ది వ్యవధిలో local boards కు సంబంధించిన వ్యవహారంమీద మాట్లాడుతాను. జిల్లాబోర్డుల ఎన్నికల విషయంలో వీటిని పునర్నిర్మాణం చేయాలనే అభిప్రాయం ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పటినుంచి వస్తోంది. ఇపుడు కాంగ్రెసు ప్రంటులోవున్న నాయకులు opposition లో వున్నకాలంలో జిల్లాబోర్డుల ఎన్నికల జరపడానికి ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తోంది అని అడిగిన రోజులు వున్నాయి. ఆంధ్రరాష్ట్రం వచ్చింది. ఆంధ్రరాష్ట్రం వచ్చినతరువాత ఒక ప్రభుత్వం పడిపోయింది; మళ్లీ రెండవ ప్రభుత్వంవచ్చింది. ఇన్నిరోజులుగడిచినా ఎన్నికలి విషయంలో ఇప్పటికీ జాగుచేయడం జరుగుతోంది. డిసెంబరునాటికి పూర్తిచేస్తామని లోగడ చెప్పారు. మళ్లీ పంచాయితీ బోర్డులద్వారా ఎన్నికలు జరుపుతాం కాబట్టి అన్నిగ్రామాలకు బోర్డులు పునర్నిర్మాణంచేసి ప్రాతినిధ్యం ఇవ్వడానికి వీలుగావచ్చే ఏప్రెలునాటికి జరుపుదాం అంటున్నారు. ఆ విధంగా పత్రికాప్రకటనలు వస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యం అవుతుందా? ఎప్పటికప్పుడు పొడిగించడం సక్రమమా? ఈ విషయం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. వయోజన వోటింగుపద్ధతిమీద మద్రాసు రాష్ట్రంలో జిల్లాబోర్డుల నిర్మాణంచేస్తే ఆంధ్రదేశానికి వచ్చేసరికి చేతులు ఎత్తడం ద్వారా ఎన్నుకొనబడిన పంచాయితీమెంబర్లు, ప్రసిడెంటులద్వారా ప్రతినిధులను ఎన్నుకొనే జిల్లా బోర్డులను ఏర్పాటుచేయాలనడం ప్రజాస్వామికం కాదు. వయోజనవోటింగువచ్చినతరువాత వయోజన వోటింగుమీదనే జరపాలికాని ఈ విధంగా జరుపడం సరియైననిర్ణయంకాదని తప్పనిసరిగా ఎన్నికలు వయోజనవోటింగు పద్ధతిమీద జరపాలని కోరుతున్నాను. ఎప్పటికప్పుడు ఎన్నికలు పొడిగిస్తూ, జిల్లాబోర్డులను special officers ద్వారా పరిపాలించడంవల్ల పరిపాలన సక్రమంగా జరగడంలేదు.

జిల్లాబోర్డుల ఆసుపత్రులు, రోడ్లుచూస్తే ఈ విషయం స్పష్టంగా తెలుస్తుంది. జిల్లా బోర్డుల క్రిందవుండే రోడ్లు, ఆసుపత్రులు ప్రభుత్వంవారు తీసుకోవాలని, ఇపుడు సౌకర్యాలు సరిగాలేవని గౌరవసభ్యులు చెప్పారు. జిల్లాబోర్డు రోడ్లమీద 20 మైళ్లు ప్రయాణంచేస్తే చలిజ్వరంవస్తుంది. పల్నాడు తాలూకాలో దాచేపల్లిలో ఆసుపత్రికై building కట్టి నాలుగుసంవత్సరాలైనది. ఇంతవరకు Hospital ను ప్రవేశపెట్టలేదు. అపుడే building కూడా కూలిపోతోంది. ఆసుపత్రులు రోడ్లు ఈ పరిస్థితుల్లో వున్నాయి. ఈజిల్లాబోర్డులకు వయోజనవోటింగుపద్ధతిపై వోటింగు జరపాలని మనవిచేస్తున్నాను. పంచాయితీబోర్డు లనేవి ప్రతిగ్రామానికి సంబంధించిన విషయం. పంచాయితీబోర్డులకు అన్ని హక్కులూ ఇచ్చినట్లే కనిపిస్తుంది. ఈ హక్కు ఇచ్చాము; ఆ హక్కు ఇచ్చాము అంటారు. సరిగ్గాచూస్తే ఏ హక్కు ఇవ్వనట్లు తెలుస్తుంది. అంతా local self-government అంటారు. ఏ విషయంలో చూసినా పంచాయితీబోర్డులకు స్వయంగాచూసే విషయాలులేవని, అంతా ద్వంద్వప్రభుత్వంగా వున్నదని స్పష్టంగా తెలుస్తోంది. 64 వ సెక్షను ప్రకారం నాలుగురకాల పోరంబోకులను పంచాయితీబోర్డులకు స్వాధీనంచేశారు. అవి శ్మశానాలు, మందబయళ్లు, పచ్చికబయళ్లు, కళ్లాలప్రదేశాలు మిగతా ఏరకాలైన బంజరులు స్వాధీనం చేసుకోవాలన్నా కలెక్టరు అంగీకారం కావాలి. సెక్షను 64 ప్రకారం ఇతర బంజరులను స్వాధీనం చేసుకోవాలంటే కలెక్టరు పర్మిషను ఉండాలి. పల్నాడు తాలూకా నడికుడి గ్రామపంచాయితీబోర్డుకు కొన్ని బంజరులను స్వాధీనం చేయాలంటే ఇంతవరకు ఏమి అజాపజా లేదు.

చెట్లునాటాలి, అడవులు పెంచాలి అని ప్రధానమంత్రిగారు చెబుతున్నప్పటికీ బంజర్లలో, పోరంబోకులలో చెట్లు నాటడానికి కలెక్టరు గారి permission తీసుకొనే పరిస్థితి పంచాయత్ బోర్డుయాక్టు 65 section క్రింద వున్నది. ఇక పన్నులు వసూలు చేయాలంటే కొంతఇబ్బందిగా ఉన్నది. 10 వందల income లేనటువంటివి వున్నాయి. Village officers కు నూటికి 6-4-0 చొప్పున కమీషను యిచ్చేవసూలు వేయవచ్చు. రూపాయికి ఒకణాయిస్తే మాకేం జరిగేదిలేదని village ఆఫీసర్లు వసూలుచేసేదిలేదు. 3 సంవత్సరాల తరువాతకూడా వసూలు కాకపోతే Panchayat Board President పై surcharge చేసి అతని వద్ద వసూలు చేస్తారు. మునసబు కరణాల నడిగితే పన్నుచెల్లిస్తే వసూలుచేస్తాం, లేకపోతే లేదు అంటారు. కలెక్టరుకువ్రాస్తే "They are not held responsible. They are not your subordinates" అని చెబుతారు. Act లో Village officers ల assistance యిచ్చి యేమీ ప్రయోజనంలేదు. వసూలయేటటువంటి పరిస్థితి యేమీ లేదు. Panchyaat Board Act లోని section 71 ప్రకారం స్పష్టంగా ఇలా ఉంది :—

[Sri M. Nagi Reddi] [25th July 1955

"గవర్నమెంటువారు ఆసందర్భమునందు వసూలుచేసిన మొత్తమందు భూమి పన్నులు నీటిపన్నులతోసహా 12½% కు తక్కువగాని ఒకమొత్తము ప్రతిసంవత్సరం ప్రత్యేకించబడవలెను. అట్టిమొత్తంనుంచి రెండవతరగతి పంచాయతిలకు జనసంఖ్యను బట్టి, గ్రాంటులు ఇచ్చుటకు నిర్దేశించబడిన పద్ధతినిబట్టి పంచిపెట్టవలెను."

ఇలా స్పష్టంగా Act లో నిర్ణయం జరిగినా Act ను త్రోసివేస్తూ ప్రభుత్వం ఇంతవరకు 12½% యివ్వడంజరగడం లేదు. ఒక్కొక్కప్పుడు grants విషయంలో అధికారులమీద ఆధారపడవలసిన అవసరం వున్నది. 133 Section ప్రకారం stamp duty లేనటువంటిదస్తావేజులు register చేయడానికి Panchayat Board executive authority కి అధికారం యిస్తాం అన్నారు. అయితే Provincial Registrar అనుమతితో అని ఒక condition వున్నది. ఎంతవరకు యిది జరుగుతున్నదో అని రెండు సంవత్సరాలక్రితం నేను వ్రాస్తే "మీకోర్కెను అంగీకరించడానికి వీలులే"దని reply వచ్చింది. వీలులేదని చెప్పడానికి Registration officer కు 1½ సంవత్సరాలు పట్టింది.

THE HON. SRI B. GOPALA REDDI :— మీ భోగట్టా కనుగొనవద్దా?

SRI M. NAGI REDDI :—ఇందులో కమ్యూనిస్టు అవునా ! కాదా అని కనుక్కొనేదేమీలేదు. పోనీ Congress వారికి ఏమయినా యిచ్చారా అని అడుగుతున్నాను. బంజర్లమీదగాని, డొంకలపైగాని, చెరువులపైగాని, రోడ్లు వేయడానికి పంచాయతిబోర్డుకు అధికారంలేదు. రోడ్లు వేయడానికి Encroach ను evit చేయడానికి పంచాయతీబోర్డుకు అధికారంలేదు. రెవెన్యూ డిపార్టుమెంటు వారు (B) form లు వ్రాసుకొని, మామూళ్లుపోతాయని వాళ్లకే hand over చేయడానికి అంగీకరించారు.

డొంకల విషయంలోను పుంతల విషయంలోను మొత్తం పట్టాభూములు కానటువంటి యావత్తు ఆక్రమణలను పంచాయతీబోర్డులు స్వాధీనంచేసికొనంతవరకు నూదిమొన మోసినంతపనికూడా చేయడానికి అవకాశం లేనటువంటి పరిస్థితులున్నాయి. ఈనాడు గ్రామాల్లో పంచాయతీబోర్డులకు వస్తూనటువంటి చిక్కులు అనేకంవున్నాయని మనవి చేస్తున్నాను. అదేవిధంగా village survey చేయాలంటే, అడుగులు వేయించాలంటే వీలులేదు. ఒకవైపున జమీందారీ ప్రాంతాలలో settlement survey లు జరగడంలేదు. కలెక్టర్లతో ప్రెసిడెంట్లు correspondence పెడుతున్నారు. ఇంతవరకు గ్రామాలు సర్వేచేయడానికి అవకాశంలేకుండాపోయింది. అందువల్ల గ్రామాల్లో వుండే బంజర్లు, డొంకలు, పుంతలు, కొండలు ఆక్రమణ ప్రాంతాలలో

assessed waste lands, శిస్తులు కట్టనటువంటి ప్రతి పోరంబోకును పంచాయతీ బోర్డులకు స్వాధీనం చేయకపోతే యేమి ప్రయోజనం వుండదు. అదేవిధంగా చేపల వేలం విషయం పంచాయతీబోర్డుకు అధికారం యిస్తే వారికి అదనంగా ఆదాయం వస్తుంది. రెవిన్యూవారి క్రింద 0-12-0, 0-8-0 కు మించి ఆదాయం రావడం లేదు. అందుకని minor irrigation tanks కూడా యివ్వాలని కోరుచున్నాను. ఇక works execution విషయంవచ్చినపుడు చాల కష్టంగావున్నది. ఉమ్మడి మద్రాసులో 250 రూపాయలకు మించని పనులకు estimate లు తయారుచేయించి D. P. O. Approval తో చేయించవచ్చునని ఉండినది. ఇది కష్టంగావుందని మద్రాసు రాష్ట్రం maintenance works 750-800 వరకు, మామూలుపనులు 500 వరకు పెంచడం జరిగింది. పై ఆఫీసరు అనుమతి, technical sanction కావాలంటే ఆలస్యం జరుగుతుంది. కాబట్టి Schedule of rates కు లోబడి 500 రూపాయలలోపు పని ఆ పంచాయతీబోర్డు ప్రెసిడెంటు చేయించునటువంటి అవకాశాన్ని కలుగచేయాలని కోరుతున్నాను. తరువాత పదిరూపాయలపైన ఖర్చుచేయడానికి పైవారి approval కావాలి. Republic day ఆంధ్రరాష్ట్రావతరణోత్సవంగాని, Health Week గాని జరగాలంటే 25 రూపాయలకు మించకుండా చేయాలిఅని దానికిపైవారి approval కావాలంటే చేయగలిగిందేమివున్నది? ఆటల పోటీలుపెట్టి పిల్లలను ప్రోత్సాహించాలన్నా వీలులేదు. తరువాత వరదవచ్చి రోడ్డుకొట్టుకుపోయినా పైవారి శాంక్షను వచ్చేవరకు కూర్చోవలసినదేనా ? అదేవిధంగా first aid విషయంలో quinine, అయిడోఫారంకొనే అవకాశంలేదు. ఇక పంచాయతీబోర్డు కోర్టుల విషయంలో యిదివరకు పంచాయతీబోర్డు ప్రెసిడెంట్లు illiterate గా వుండకూడదని వుండేది. యిప్పుడదిలేదు. ఈ వేలుముద్రదారులవల్ల వారికీ, executive officer కు తేడాలువస్తున్నవి. వారు Judgement వ్రాయాలి కనుక వారు చదువుకొనేవారుగానే వుండేటట్లు చేయాలని కోరుతున్నాను. ఈ వేలుముద్రదారుల తీర్పులపై High cowrt లో Writ పడితే పేచీవస్తుందని చెప్పారు. అందుచేత వీరికి కనీసం చదువను వ్రాయను విద్యరావలెను. ఎందుచేతనంటే Panchayat Board president is an executive authority. ఇంకా మన అసంబ్లీలో, పార్లమెంటులో అయితే చదువురానివారయినాసరే వినుకుంటూపోతే సరిపోతుంది. కాని Panchayat Board President కు చదువురావాలి. తరువాత summons పంపడంలో Registered post ద్వారా పంపరాదని Act లో వున్నది. అందువల్ల ఆలస్యం జరుగుతున్నది. Summons Registered post ద్వారా పంపేలాగ provide చేయాలని సూచిస్తున్నాను. ఇంక removal of president విషయంలో రాజకీయ పక్షపాతంతో వ్యవహా

రించారని స్పష్టంగా కనుపిస్తున్నది. ఒక ఉదాహరణ, నరసాయపాలెం President ను remove చేశారు. చెల్లునాటడంలేదని, సంవత్సరంలో ఒకనెలలో meeting పెట్టలేదని remove చేశారు. సంవత్సరమంతా నెలకు రెండుసార్లు meeting పెట్టి అనివార్యమైన పరిస్థితులలో ఒకనెలలో పెట్టనికారణంచేత, బోర్డు సభ్యులంతా అది తప్పుకాదని ఏకగ్రీవంగా తీర్మానంచేసినా ఆ Presidentను తీసివేశారు. కాంగ్రెసుపార్టీవారు పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగా వున్న అన్ని పంచాయితీబోర్డులు ప్రతి నెలా meeting పెడుతున్నారని సభ్యులు చెప్పగలరా? కాని, కమ్యూనిస్టులు సభ్యులుగావున్న ఉప్పలపాడు కానీండి, వేటపాలెం కానీండి, దాపులూరుకానీండి, మేడికొండూరు కానీండి, యీ పంచాయతీబోర్డు ప్రెసిడెంట్లకు యిలాంటి notice యివ్వడం జరిగింది. దానివల్ల కమ్యూనిస్టు సభ్యులుగావున్న పంచాయతీబోర్డులలో యిట్టి removal కార్యక్రమం జరుగుతున్నట్టు కనిపిస్తున్నది.

An Hon. Member On: apoint of order, Sir, గౌరవసభ్యులకు కూడ అట్టి నోటీసువచ్చిందా!;

SRI M. NAGI REDDI :—రాలేదండి. చాల విచారకరమైన విషయం. మామీద అలాంటి పరిస్థితులు రావలసినటువంటి అవసరంకూడ లేదని మీకు మనవిచేస్తున్నాను. దానితోపాటు విశాలాంధ్ర దినపత్రిక అనేది అఖరుకు మన అసెంబ్లీ లైబ్రరీకికూడ రావటం మనకు తెలుసు. అది నిషేధించబడని పత్రిక. అట్లాంటి దానిని ఈ వేళ కొన్ని పంచాయితీబోర్డులు, ఈ ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక Express వంటి వాటితోపాటు, విశాలాంధ్ర తెప్పించుకోటం అనేటటువంటిదికొన్ని రీడింగురూములు, లైబ్రరీలలో జరుగుతూంటే, కొంతమంది Deputy Panchayat ఆఫీసర్లు వాటికి surcharge వ్రాయటం అనే టటువంటిది జరుగుతున్నది. మరి అది ఎక్కడి ప్రజాస్వామ్యమో ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. నిషేధించబడనట్టి ప్రతి పత్రికను తెప్పించుకొనేటటువంటి అధికారాలు ఉండవలెననిచెప్పి, అలాంటిది జరుగకుండుటకు మంత్రిగారు తగినచర్య తీసుకోనవలెనని కోరుతున్నాను. Class I పంచాయతీలలో Executive ఆఫీసర్లకు ప్రెసిడెంట్లకు ఈవేళ చాలా తగాదాలు రావటం అనేది స్పష్టంగా కనబడుతున్నది. Excutive officer లు, ప్రెసిడెంటు క్రిందలేదా ఒక పంచాయితీబోర్డు క్రింద ఒక secretary లాగా పనిచేసి వాండ్లుచెప్పింది అమలుపరచేటట్లు ఉండాలిగాని, వాండ్లు పంచాయితీచేసిన తీర్మానాలను అమలుపర్చనివాండ్లుగా వుండకూడదు. ఎన్నుకోనబడినటువంటివాండ్లు ప్రెసిడెంట్లు, మెంబర్లు పది నిమిషాలు

మాకుఇస్తూ, ఇతర పార్టీల సభ్యులకు 15 నిమిషాలు మాట్లాడుటకు అవకాశం ఇస్తున్నారు. కారణం చెప్పగలరా ?

MR. DEPUTY SPEAKER :—చెప్పిందే చెప్పుతుండేవారికి హెచ్చు వ్యవధి అనవసరం. కొత్తవిషయాలు చెప్పుతుండేవాండ్లకు కొంత కాలంఎక్కువ ఇస్తాం.

SRI M. NAGI REDDI :— అందువల్ల వాండ్లకు వాండ్లకు వైరుధ్యం రావడం స్పష్టంగా కనబడుతున్నది. Executive ఆఫీసర్లు అందరుకూడా పంచాయితిబోర్డులకు seccretary ల వలె పనిచేసేటట్లు ప్రభుత్వంచూడాలిగాని వాండ్లు తీర్మానాలుచేస్తే అవి అమలుపఱచకుండా ఉండకూడదు. ఈ వేళ తెనాలి తాలూకాలో అనేక గ్రామాలలో, కాంగ్రెసు వాండ్లు ప్రెసిడెంట్లుగ ఉన్న గ్రామాలలోనే, excutive ఆఫీసర్లు పంచాయతి బోర్డులుచేసినటువంటి తీర్మానాలను అమలు పరచకుండా చూస్తున్నట్టి విషయాలున్నవి. అందుకని executive ఆఫీసర్లు సెక్రిటరీలుగా పనిచేసి పంచాయతీలు చేసేటటువంటి తీర్మానాలను అమలుపర్చేటట్లు ప్రభుత్వంచూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

4 P. M.

SRI M. PALLAM RAJU:—ఉపాధ్యక్షా! మహాశయా, మనము గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొని రావలననే పద్ధతిలో పంచాయితి చట్టం చేసిఉన్నాము. దానిని గురించి గృహనిర్మాణం అయింది తప్ప గృహానికి కావలసిన పరికరములు ఏర్పాటుచేసుకొని కట్టడిలో ఉంచుకోలేక పోయాం. ఈ డిమాండ్లలో స్థానిక పరిపాలనశాఖ మంత్రిగారికి డిమాండు అంటూలేదు. అది చాలా శోచనీయం. అనేక విషయాలు ఈ స్థానిక పరిపాలనశాఖ నుగురించి మాట్లాడవలసి ఉన్నప్పటికి కూడ కొంతభాగము Health Demand లోను కొంత General Administration లోను కొంత Civil Works లోను split చేసిచూపెట్టారు. వారు సమాధానము ఇవ్వడానికి ఏమి అవకాశం లేకుండాపోతున్నది. ఇప్పుడు గ్రామ పరిపాలనా విధానము ఏలావున్నదో ఇపుడు మాట్లాడిన నాగిరెడ్డిగారు కొంతవరకు చెప్పారు—ఏవిధంగా దానిని నవరించడానికి వీలో తెలియకుండా ఉండే పరిస్థితులలో ఉంటున్నది. అధ్యక్షులుగా చదువు రానివారు, ఉన్నారు. బహుసమర్థులు ఉన్నారు, పదవిని చమత్కారంగా వాడుకొనగలిగినవారు ఉన్నారు. అన్ని రకాల ప్రెసిడెంట్లు ఇప్పుడు ఎన్నికై ఉన్నారు. వారిని కంట్రోలు చేయడానికి ఏ విధమైన మార్గం కనుపించడం లేదు. పదేపదే పంచాయితీ పరిపాలనా విధానంలో జరిగే లోటుపాటులను సర్దుబాటు చేయడానికి ఏమిటి మార్గమని కొంచెము

Sri M. Pallam Raju] [25th July 1955

అనుభవశాలురందరు ఆలోచించి చెప్పవలసినదిగ Inspector - General గారు కోరుతూవచ్చారు. పూర్వము ఉన్నటువంటి స్థానికపరిపాలనశాఖ మంత్రిగారికికూడ మెమోరాండాలు పంపించాము. ఇప్పుడు నాగేశ్వరావుగారికి కూడ పంపించి ఉన్నాము. Inspector-General of Local Boards కుకూడ పంపించి ఉన్నాము. అనూచనలను పాటించి,ఆర్థికమంత్రి సలహాపుచ్చుకొని, మంత్రి గారు budget లో provisions ఏమీకూడ పెట్టినట్లుకనిపించలేదు. ఇపుడు ఈ demand లో చూడగా, ఈపరిపాలనావిధానానికి కావలసినవారి అన్నిపోస్టులు కూడా ఇందులోనే సూచింపబడినవి. ఆడిటు శాఖ కూడా ఇందులోనే సూచింపబడినది. ఇప్పుడు పంచాయతీలలో జరుగుతూ ఉన్నటువంటి ఎక్కువ లోపాలకు కారణం sanctioning authority, auditing authority ఒక్కరుకావడమే. ఇదే ఎక్కువగావచ్చినలోపం. Supervision కు వెళ్లివారు, పంచాయితీప్రెసిడెంట్లు ఓకే మార్గానికి గాని, ఉద్దేశానికి గాని వచ్చారంటే, ఖర్చు కాబడుతో ఉండేటటువంటి సొమ్ము ఏవిధము ఖర్చువుతున్నదో పరిశీలించిచూడడానికి అవకాశం లేదు. దానికి నేను ఈ డిపార్టుమెంటువారికిచేసిన సూచన ఇది ఇపుడు local fund audit department ను విస్తరణచేసి పంచాయితీబోర్డులనుండే నూటికి ఒకరూపాయ చొప్పున అయినా తీసుకొని Local Fund Examiner గారికి ఇవ్వండి. Department ను అభివృద్ధిచేసే అధికారం Supervising authority ఒకటి వుండక దానిని తనిఖీచేసేఅధికారులు వేరుగఉన్నపుడే తప్ప ఈ corruption పట్టుకోడానికి అవకాశం ఉండదు. ఈ జరిగేటటువంటి తప్పుడు పద్ధతులను అరికట్టుటకు అవకాశం ఉండదని మనవిచేస్తున్నాను. వచ్చే budget నాటికైనా స్థానిక పరిపాలనా మంత్రిగారు,ఆర్థికమంత్రిగారు ఆలోచించి ఈ శాఖకు ఎక్కువగా provide చేయవలసినదిగ కోరుతున్నాను. ఏవిధముగ చూచినప్పటికి కూడ ఈ శాఖను కట్టుబాటులో ఉంచలేక పోతున్నాము. వాండ్లకు తరిఫీదుకూడా ఇవ్వవలసి ఉంటుంది. Executive ఆఫీసర్లు అవసరమేగాని వారు సెక్రటరీలుగా తప్ప, ప్రెసిడెంట్లు కౌన్సిలుపైన వారు అధికారం చెలాయించరాదు. వారిని ధిక్కరించి వ్యవహారం చేసేపరిస్థితులు ఉండకూడదు. మామూలుగా ఇంజనీరింగు శాఖకు 2½% తీసుకొన్నట్టుగానే ఏ 1½ లేక 2% ఈ supervisions auditing కు కూడా తీసుకొనే ఏర్పాటుచేసి నపుడే ఈ పంచాయితీ చట్టం చేసినఫలితం ఉంటుంది. కాబట్టి ఆలా చేయవలసిందని సూచనచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*SRI S. BRAHMAYYA :—మాననీయ ఉపాధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన 'Heads of states, Ministers and

headquarters staff యొక్క demand ను నేను బలపరుస్తున్నాను. ఈ demand కేవలం ముఖ్యమంత్రిగారికే సంబంధించింది కాదు. మంత్రులందరికి సంబంధించింది. కాని దీనిమీద చర్చ జరుగుతున్న సందర్భంలో మంత్రులందరు గైరుహాజరు కావడం అంత సమంజసంగా లేదని వారికి మీద్వారా మనవిచేస్తున్నాను. ఈ demand సందర్భంలో మేము మా యొక్క విజ్ఞాపనలు, మా యొక్క ఆవేదన మంత్రులకు విన్నవించుకొంటున్నప్పుడు వారు లేకపోయినట్లయితే, మేము ఎంత ఆవేదనను వెలిబుచ్చుకొన్నా, అది వ్యర్థమే అవుతుంది. అయినా ముఖ్యమంత్రిగారు వారితరఫున ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారు గనుక వారు ఇతర మంత్రులందరికి మా యొక్క ఆవేదనను, విజ్ఞాపనలను తెలియజేస్తారని విశ్వశిస్తున్నాను.

ఈ ప్రజాస్వామిక రాష్ట్రములో మంత్రులకు శాసనసభ్యులకుకూడ వినాభావ సంబంధముండాలి. ఇటువంటి సత్సాంప్రదాయాన్ని అలవరుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మంత్రులవద్దకువెళ్లి ఏదైనా విన్నపమును, విజ్ఞాపనను విన్నవించుకొనేటప్పుడు దానిని వినేటటువంటి సత్సాంప్రదాయాన్ని అలవరుచుకోవలసిన అవసరమున్నది. ఉత్తరాలు వ్రాసేటప్పుడు వాటికి కనీసం ప్రత్యుత్తరమైన వ్రాస్తే ఎంతో సంతోషం అవుతుంది. మేము చెప్పినటువంటి ప్రతిపని జరగాలి అనేదికాదు. అదిసాధ్యంకాదుకూడ. కాని ఈపరిస్థితులలో చేయడానికి వీలులేదని జవాబు అయినా వ్రాస్తే మాకు తృప్తికలుగుతుంది. తరువాత ప్రజానీకానికి సంబంధించినటువంటి విషయాలలోకూడ, ఆ నియోజకవర్గములోనుంచి ఎన్నుకోబడినటువంటి సభ్యుల అభిప్రాయాన్ని తెలిసికోవాలి. మేమువచ్చి ఒక విషయాన్ని విన్నవించుకొంటాము, మీరు ఆలోచించి orders issue చేయండి అంటే, వారితో సంప్రదించకుండానే పెడచెవినిబెట్టి, సంవత్సరములతరబడి ఉంటున్నదానిని విచారించకుండా ఈ నెలరోజులలోనే orders జారీచేశారు. ఇరవైఏళ్లగా ఉన్నటువంటి విషయాన్ని గురించి, చెప్పుకొంటామన్నప్పటికికూడ, వినకుండా తొందరపాటుతో ఎందుచేత ఈవిధంగా చేయవలసివచ్చిందో కారణం నాకు గోచరంకావడం లేదు. అక్కడ ఉన్నటువంటి పరిస్థితులు ఆ నియోజకవర్గముయొక్క సభ్యునికే తెలుస్తాయి గాని మంత్రులైనంతమాత్రంచేత, కేవలం రికార్డుచూచి నిజపరిస్థితిని అర్థం చేసుకోవడం కష్టమని నేను మనవిచేస్తున్నాను.

తరువాత విశాలాంధ్రను దృష్టిలో ఉంచుకొని కొంత మనవిచేస్తాను. విశాలాంధ్ర సమస్య త్వరలోనే తేలిపోతున్నది. అందుచేత ఇప్పుడు కర్నూలులో భూమి సేకరణ చేసేటటువంటి విషయంలో దీనిని కొంత నిలుపుదల చేస్తారా అని ప్రశ్నిస్తే, అటువంటి సమస్య ఏమిలేదని అన్నారు. అది పత్రికలలో పెద్దపెద్ద అక్షరాలతో

Sri S. Brahmayya] [25th July 1955

వేయబడింది. నిన్నటి ఆంధ్రపత్రిక సంపాదకీయములోకూడ వ్రాశారు. ఇప్పుడు విశాలాంధ్రసమస్య కనుచూపుమేరలో ఉన్నది. వస్తుందనేటటువంటి నమ్మకము ప్రతి ఆంధ్రునికి ఉన్నది. ఈ మధ్య హైదరాబాదు నగరంలో తెలుగుభాషాసమితి వార్షికోత్సవసందర్భంలో అక్కడ మంత్రులుకూడ దానిలో పాల్గొన్నారు. రంగారెడ్డిగారు విశాలాంధ్రకు సుముఖంగాఉన్నట్లు వారియొక్క అభిప్రాయాన్ని బహిరంగంగా ప్రకటించారు. కనుక మనకు విశాలాంధ్రరాబోతున్నది, దానికి హైదరాబాదు రాజధాని కాబోతున్నదని మనకు తెలుస్తూ ఉండికూడ ఇక్కడ లక్షలకొలది డబ్బుపెట్టి శాశనసభ భవననిర్మాణానికిని, సభ్యులకు hostel నిర్మాణానికిని ఖర్చుపెట్టడమనేని అంత సమంజసమైంది కాదని మనవి చేస్తున్నాను. అయితే ఇంతవరకు ఖర్చుపెట్టిన దానికి నేను ఆక్షేపించను. ఇది తాత్కాలిక రాజధానిగా ఏర్పాటు చేసుకొన్నాము. దానికి కావలసిన ఏర్పాట్లు చేసుకోవలసిందే. ఈ పట్టణముకూడ అభివృద్ధి చెందవలసిందే. అంతేకాదు. ఆంధ్రదేశములో ఉన్నటువంటి ప్రతిప్రధాన పట్టణము ప్రతిజిల్లా headquarters పట్టణము అభివృద్ధిచెందవలసిందే. కనుక కర్నూలు పట్టణమును అభివృద్ధిపరచుటకు ఇంకా కొన్నిలక్షలు ఖర్చు పెట్టినా ఫరవాలేదు. అందుచేత విశాలాంధ్ర సమస్య తేలేవరకు ఈ శాసన సభాభవన నిర్మాణమునుమాత్రము నిలుపదలచేయవలసిందని మీ ద్వారా మంత్రివర్గానికి మనవి చేస్తున్నాను.

తరువాత మద్రాసులోఉన్న కార్యాలయాలను తరలించాలి అని పదేపదే చెప్పుతున్నాము. ఏ విధంగా అయితే కర్నూలును తాత్కాలిక రాజధానిగా ఉంచుకొన్నామో, అదేవిధంగా, మద్రాసులోని కార్యాలయాలనుకూడ ఇతరపట్టణాలకు తాత్కాలికముగా తరలించి, మద్రాసులో వాటికి అవుతున్నఖర్చును తగ్గించవలసిన అవసరమున్నది. ప్రతిజిల్లా కేంద్రపట్టణములోను అనేక భవనాలున్నాయి. కనుక మద్రాసులో ఉన్నటువంటి మన కార్యాలయాలన్నీకూడ ఒక్కొక్కటి ఒక్కొక్క చోటుకు తరలించండి. సిబ్బందికికూడ తగినటువంటి వసతులు ఏర్పాటు చేసేటటువంటి బాధ్యత శాసనసభ్యులైన మేము వహించవలసియున్నదని మనవి చేస్తున్నాను. ప్రతి పట్టణములోను అవకాశాలున్నాయి. కనుక మేము చెప్పేమాటలను పెడచెవిని పెట్టకుండా దూరదృష్టితో ఆలోచించి చేయవలెనని మనవిచేస్తున్నాను.

తరువాత State Legislature గురించికూడ Demand ప్రతిపాదించబోతున్నారు. తిరిగి నాకు అవకాశము ఇవ్వరు కాబట్టి, దాన్నిగురించి ఇప్పుడే ఒకమాట మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఎన్నుకోబడినటువంటి శాసన సభ్యులలో నలుగురు స్త్రీ సభ్యులుకూడ ఉన్నారు. వారు మధ్యాహ్నం 1½ గంట విశ్రాంతి

కాలములో ఎక్కడ ఉండవలసిందో, దాన్ని ఏ విధంగా వినియోగించవలసిందో తెలియకుండా ఉన్నది. ఈ విషయంగురించి మంత్రులు ఎవరు ఇదివరకు ఆలోచించ లేదు. ఇక్కడ మంత్రుల గది అని ప్రత్యేకంగా ఒక గది ఉన్నది. అయితే అందులో ఎప్పుడుగాని ఏ మంత్రికూడ కన్పించడం లేదు. కనుక ఆ గదిని స్త్రీ సభ్యులకుగాను ఇచ్చినట్లయితే, వారు మధ్యాహ్నం ఫలహారం చేయుటకుగాని, భోజనం చేయుటకుగాని, విశ్రాంతి తీసుకొనుటకుగాని అనుకూలంగా ఉంటుంది. కనుక ఆ విధంగా ఏర్పాటు చేయవలసిందిగా సభ్యులందరి తరఫున మనవి చేస్తున్నాను.

ఆఖరున ఇంకొక విషయం మనవి చేస్తాను. అది మన రాష్ట్రానికి మన ప్రభుత్వానికి సంబంధించినటువంటి విషయం కాదు. Out of the way గా మాటలాడుతున్నానని అనుకోవచ్చును. అయినా ఇది మనము ఆలోచించవలసినటువంటి విషయమని చెప్పుచున్నాను. గోవాలో ఇప్పుడు జరుగుతున్నటువంటి భీభత్సముగురించి చెప్పుతున్నాను. అది కేంద్రప్రభుత్వముయొక్క బాధ్యతే అని నాకు తెలుసును కాని మనం ఆ విషయంలో ఏమిచేయజాలకపోయినను, మనయొక్క సానుభూతినైనా ప్రకటించినట్లయితే బాగుంటుంది. దాన్నిగురించి ఎంతోమంది సత్యాగ్రహులు తమ ప్రాణాలు సైతము ధారపోస్తున్నారు. వాళ్లు కారాగారాలలో ఉండి అనేక బాధలకు గురి అవుతున్నారని మనం పత్రికలలో వింటున్నాము. కనుక వారికి కొంత విరాళాలు ఇవ్వడానికి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. అది వీలు లేకపోతే కనీసం మనసానుభూతినైనా ప్రకటించండని మనవి చేస్తున్నాను.

SRI S. K. V. KRISHNAVATARAM :—ఉపాధ్యక్షా, నేను ఈ డిమాండును బలపరస్తూ పరిపాలనా శాస్త్రమును నుద్దేశించి కొన్ని సూచనలు చేస్తున్నాను. పరిపాలనా విధానంలోకూడ మనం కేంద్రీకరణ సిద్ధాంతాన్ని అంగీకరిస్తున్నాము. అయినప్పటికిని ఇప్పుడు మనకు మంత్రులు ఏడుగురుఉన్నారు. ఒక్కొక్క మంత్రిచేతిలో 4, 5 portfolios ఉన్నాయి. కొంతమంది Law Minister దగ్గరకు deputation వెళ్లవలసివస్తే Law Minister ఎవరా అని సందేహం వచ్చింది. నామటుకు నేను తెలుసుకోలేకపోయాను.

THE HON. SRI B. GOPALA REDDI :—కోర్టులనుగురించి అయితే సంజీవరెడ్డిగారే.

SRI S. K. V. KRISHNAVATARAM :—సంజీవయ్యగారుకూడ Courts తోటి సంబంధమున్నదని చెప్పుతున్నారు. ఏది ఏమైనప్పటికి, Chief Minister గారికి మామూలుగా ఎక్కువ పరిపాలనా బాధ్యతఉన్నది. ప్రభుత్వానికి

ఆయనఅధినేత. అలాంటి పరిస్థితులలో ఆయనచేతిలో Education, Forests, Agriculture, ఇంకా ఎన్నో portfolios ఉంటున్నాయి. అలాగే సంజీవరెడ్డి గారి విషయం చూచినప్పుడు, వారు మొన్న మాట్లాడుతూ Irrigation విషయంలో నేను ఏమిలోతుకు వెళ్ళలేను, ఈ విషయంలో నాకేమీ తెలియదు అని అంగీకరించవలసివచ్చింది. దీనికి కారణం, ఆయనచేతిలో ఎక్కువ portfolios ఉంచుకోవడమే. ఇతర మంత్రులుకూడ తమ చేతులలో ఎక్కువ portfolios ఉంచుకొనడంవల్ల పరిపాలనా సౌష్టవమునకు పటుత్వమునకు భంగము కలుగుతున్నదని నేను నమ్ముతున్నాను. కాబట్టి Ministry లో జిల్లాకు ఒకమంత్రి ఉండేటట్లు చేసినట్లైతే ప్రభుత్వపరిపాలన చాలా పటిష్ఠంగా జరుగుతుంది. ప్రజలుకూడ చాలా సంతృప్తి చెందుతారు.

SRI S. NARAYANAPPA :—ఒక జిల్లావారు ఇద్దరు ముగ్గురు మంత్రులుగా ఉంటే ఏమి చేయవలసివుంటుందో సెలవిస్తారా?

Sri S. K. V. KRISHNAVATARAM :—కనుక ఆవిధంగా చేసినట్లైతే Cabinet అంతా కూర్చొని వివిధ విషయాలుగురించి ఆలోచించేటప్పుడు ప్రతిజిల్లాకు ఒకప్రతినిధి ఉంటారు ఆ జిల్లాలకు సంబంధించిన విషయాలన్నిటిని సమగ్రంగా దీర్ఘంగా ఆలోచించడానికి అవకాశాలు ఉంటాయి. అందులో ఇప్పుడు మనము మంచి Planning period లో ఉన్నాము. కాబట్టి ఇటువంటి పద్ధతి ప్రస్తుతము ఎంతైన అవసరమని నేను గట్టిగా నొక్కిచెప్పుచున్నాను.

తరువాత Deputy Ministers చాలాఅవసరం. చాలా రాష్ట్రాలలో వీరు ఉన్నారు. వారు రాష్ట్రపరిపాలనలో Trained personnel గా ఉంటున్నారు. ఒకసారి భాష్యం అయ్యంగారు A Minister or a Copyist does not require any qualifications" అని చెప్పారు. అదేవిధంగా Minister అనేవానికి విద్యవిషయంలో ఒక Graduate కావాలనిగాని, లేక Double Graduate కావాలనిగాని నేను చెప్పడములేదు. మామూలుగా ప్రాథమికంగా తెలుగువస్తే చాలు కాని trained అనేదిచూస్తే అది ఎంతో ప్రాథమికంగాను సావకాశం కలుగజేసినవారుగా వుండడము అనేదిఅవుతుంది. Deputy Ministers అంటే చాలా సావకాశం కలిగించిన వారవుతారు. కేంద్రప్రభుత్వములో గూడా యీరోజున మనరాష్ట్రానికి Representation లేకుండావున్నది.

కాబట్టి యీ విషయాన్ని కూడా చాలా దీర్ఘంగా ఆలోచించాలని కోరుతున్నాను.

తరువాత మద్రాసునుంచి ఆఫీసులు shift చేసే విషయములో ఆ కార్యకలాపాన్ని వెంటనే నిర్వహించవలసిందిగా కోరుతున్నాను. Hyderabad కు shift చేస్తే చాలా చిక్కులు వస్తాయి. ఇప్పటికి గుంటూరులో కొన్ని ముఖ్యమైన ఆఫీసులు అంటే Road Traffic Board, Endowments Board మొదలైనవి. తీసుకొనివచ్చిపెట్టారు. ఇప్పటికే writ jurisdiction trouble రావడం జరిగినందున, కొత్త ఆఫీసులను Shift చేయడంవల్ల ప్రయోజనంలేదు. హైదరాబాదుకు తరలిస్తే, jurisdiction trouble వుంటుంది కాబట్టి, యిప్పుడప్పుడే అక్కడికి shift చేయవద్దని అంటున్నాను. అక్కడకు తీసుకొనివెళ్లితే, మనకు అక్కడ ప్రతిష్ఠవుండదు. కాబట్టి యీ పనిమాత్రం చేయవద్దని అంటున్నాను.

తరువాత T. A. విషయంలో ఎక్కువఖర్చులు పిచూంచడమే కాకుండా యింకా Administration ఖర్చులు చాలా చూపించబడ్డవి. అవి ఎంతవరకు కంట్రోలుచేస్తే అంతే మంచిదని అంటున్నాను. తరువాత ప్రజలు ప్రభుత్వానికి పెట్టుకున్న అర్జీల విషయములో, అవి విచారించేందుకు Liasion కమిటీలుకూడా District levelలో, State level లో ఏర్పాటుచేసి, ఆ కమిటీలు యిచ్చిన పిటిషనులను ప్రభుత్వానికి అందజేయాలి ఈవిధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య Liasion committees అవసరమని అంటున్నాను. తరువాత ప్రభుత్వము యీ పిటిషనుల విషయములో యేమిచేస్తున్నది ? ప్రజలకు తెలియపరచటానికి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య యిటువంటి కమిటీలు అవసరమని అంటున్నాను. Information and Publicity Department ద్వారా ఎప్పటికప్పుడు యీ పిటిషనులు, వాటి విచారణ ఏఏ Stages వున్నవో ప్రజలకు తెలియపరచడమనేది అవసరమని చెబుతున్నాను.

తరువాత పంచాయతీబోర్డుల administration లో పంచాయితీలకు ఎక్కువగా అధికారాలు కావాలని అంటున్నారు. ఇట్టి సందర్భములో యీ District Panchayat Officers ను Gazetted Officers గా చేయడం మంచిది. ఆ విధంగాచేస్తే, వారికి ఒక status కూడా యిచ్చినట్లు అవుతుంది. మన రాష్ట్రములోవున్న 17 వేల గ్రామాలలో కొన్నివేల గ్రామాలకు పంచాయితీలు ఏర్పాటు జరుగుతున్నది. ఇంకను చిన్న చిన్న గ్రామాలు రెండు

Sri S. K. V. Krishnavataram] [25th July 1955

మూడుకలిపి, ఒక పంచాయితీని ఏర్పాటుచేసేటప్పుడు యీ District Panchayat Officers కు Gazetted rank యివ్వకపోతే, ఆయనకు status వుండదు. ప్రతిష్టఅనేదిగూడా వుండదు. అతడు చేయవలసిన కార్యాలు అన్నీ సరిగా జేయటానికి వీలయిన పరిస్థితులలో వుండదు.

తరువాత యీ District Boards కు direct elections వల్ల అనవసరమైనఖర్చు చేయడమేగాని, దానివల్ల ప్రయోజనములేదు. Indirect గా యీ District Councils అని యీ మధ్యప్రభుత్వం సూచించిన విధంగాచేస్తే బాగుంటుందని నేను నమ్ముతున్నాను. మొన్ననే elections జరిగాయి: ప్రజలు వారి ఉద్దేశ్యాలుగూడ తెలియపరచారు. ఇంతటిలోనే మన కమ్యూనిస్టుసభ్యులు, తిరిగి elections కావాలని అనడంలో అర్థములేదు. ఎప్పటికప్పుడు ప్రజలవద్దకు మూడేసి నెలలకొకసారివెళ్లి మీకు ఏ పార్టీ మీద నమ్మకమువుంది, ఏపార్టీ పవర్ లో వుండాలి, ఏపార్టీ పరిపాలనచేయాలి అని వారిని ఎప్పటికప్పుడు అడగడం, వారిని యిబ్బందిపెట్టటం, దీనివల్ల ప్రభుత్వానికి ఎక్కువఖర్చు, ప్రజలకు అనవసరమైన వ్యయం, ప్రయాసేగాని, వేరేలాభంలేదు. కాబట్టి యీ సూచనలను జాగ్రత్తగా ప్రభుత్వము పరిశీలించవలసిందిగా కోరుచున్నాను.

SRI E. AYYAPU REDDI :—అధ్యక్షా మహాశయా, ఈపద్దును నేను బలపరుస్తున్నాను. అమాత్యులవేతనాలు ఆర్థికంగా, ఆకర్షణీయంగాలేవు,' అని అభిప్రాయపడేవారిలోనే నొకరిని. అంటే Socialistic pattern of society కి నేను వ్యతిరేకిననిగాని, సంఘములలోవున్న వ్యత్యాసములను తగ్గించకూడదనే అభిప్రాయము కలవాడిననికాని, నేను చెప్పడములేదు. కాని యీ దినసు సమాజంలో వ్యక్తిగతంగా ఇతరవృత్తులలోవున్న వారి ఆదాయానికి పోల్చి చూచుకుంటే, అమాత్యులకు యిచ్చేవేతనాలు చాలవనే నా అభిప్రాయము. అంతేకాకుండా ఏ చిన్నపట్టణములోనైనా బాగా practice వున్న వకీలుకు గాని, డాక్టరుకుగాని వస్తూన్న ఆదాయముతోగాని, లేక ఏ మంచి పట్టణములోనైన మంచి క్లినిక్ పెట్టువున్న వ్యక్తికివస్తున్న ఆదాయముతోగాని యీ అమాత్యుల వేతనాలను పోల్చిచూస్తే, వీరికివచ్చే ఆదాయము అంతగొప్పదికాదని తెలుస్తుంది. అంతేకాకుండా మద్రాసువంటి పట్టణములలో నెలకు వెయ్యి రూపాయలు ఆదాయమువచ్చే వృత్తులను లెక్కపెట్టటానికి మనకు వీలులేకుండా పోతుందేమోనని అనుకుంటున్నాను. అక్కడ ఒకనెలకు 20 వేలు, 30, వేలు

25th July 1955] [Sri E. Ayyapu Reddi

సంపాదించే డాక్టర్లు ఉండవచ్చు. లక్షలకొద్ది సంపాదించే సినిమా తారలు కూడా వుంటున్నారు. కనుక సంఘములోవున్న వ్యక్తులయొక్క నికరాదాయమును, అంతకంటే బుద్ధి ప్రాబల్యాన్ని వుపయోగించవలసిన వృత్తులవల్ల వచ్చేఆదాయాన్ని పోల్చి చూచుకుంటే, అమాత్యులవేతనాలుఅంత గొప్పవి కావని నా అభిప్రాయము. కాని దానికిమాత్రం మనము నిరంతరం కృషిచేయవలసిన అవశ్యకతవున్నదని, నేను గట్టిగా నమ్ముతున్నాను. మన మంత్రులయొక్క పదవులు ఎల్లకాలము వుండవు. Pension అనేదికూడా యివ్వకుండా క్షణక్షణానికి మారిపోయే అవకాశం వున్నప్పుడు, ఒక మంచివృత్తిలో వున్నటువంటివారిని యీ రాజకీయాలలోకి దిగమనికోరితే, నిరాకరించినవారు అనేకులున్నారు. ప్రముఖన్యాయవాదులు చాలా మందిని. జడ్జిపదవిని స్వీకరించమనికోరితేగూడా అవసరంలేదని నిరాకరించిన వారు చాలామంది వున్నారు. అందువలన, వారికివచ్చే జీతాలు నామమాత్రముగా ఏ వెయ్యిరూపాయలో, అంతకుపైగానో వుండి, అందులోనుంచి Incometax వగైరాలుపోను, ఏ మాత్రము మిగలటానికి అవకాశము లేనందువలన అమాత్యులవేతనాలు ఎక్కువఅని చెప్పటానికి అవకాశములేదు. ఈ పద్దునుగురించి, వచ్చిన కోత తీర్మానాలు అంతసమర్థనీయంకావని అంటున్నాను. ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించిన ఆఫీసులు యిప్పుడు మద్రాసులో వున్నంతవరకు అన్నిగూడా కర్నూలుకో, యింకా ఏ యితర పట్టణములకో మార్చాలని చాలామంది సభ్యులు సూచించారు. కాని మన మంత్రులు యిటీవలనే మద్రాసు రాష్ట్రానికి పోవడము, అక్కడి మంత్రులు యిక్కడికిరావడము జరుగుతున్నందువల్ల యీ యిద్దరిమధ్య కొంతమటుకు అన్యోన్యము సుహృద్భావము పెంపొందించుకోటానికి చాలా ప్రయత్నాలు జరుగుచున్నవి. మన ముఖ్యమంత్రిగారు మద్రాసుకు పోతూవుండడమువల్ల మద్రాసులోని మంత్రులు యిక్కడికి రావడము పరస్పర స్నేహభావమునకు మార్గదర్శకముగా వుంటున్నది. అంతేకాకుండా మనమంత్రులు అప్పుడప్పుడు మద్రాసుకుపోయి, అక్కడ మెరీనాబీచికిపోయి విశ్రాంతి తీసుకోవడము, అక్కడవున్న Music parties లో పాల్గొనడమో అక్కడ వారందరిని కలుసుకొని, మాట్లాడుతూండడము మనకెంతో శ్రేయోదాయకముగుచున్నది. అదీ కాకుండా యీవిధంగా పోయివచ్చినవారికి ఒక Tonical effect కూడా కలుగుతున్నదని, అంటే చురుకుతనం పుట్టించుతున్నదని శ్రీమతి అమ్మన్నరాజాగారు కూడా అభిప్రాయమిచ్చారు. వారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. కాబట్టి మన ప్రభుత్వమునకు సంబంధించిన ఆఫీసులు యింకనూ మద్రాసులోనే వుంచడము మంచిదని నా అభిప్రాయము.

SRI R. B. RAMAKRISHNA RAJU :—అటువంటి టానిక్కులు యీ స్టేటులో సప్లయి చేయడానికి ప్రభుత్వము ఏర్పాటుచేస్తారా?

SRI E. AYYAPPA REDDI :—ఇక్కడ State లో ఏర్పాట్లుచేసే బదులు, మనకు మద్రాసులోవున్న కళా tonicsను అయిన తెచ్చివుంచుకుంటే మంచిదని అనుకుంటున్నాను.

తరువాత యిక్కడ కర్నూలులో వున్న భవనాలను గురించి చాలామంది సభ్యులు మాట్లాడుతూ, యిక్కడ పెద్దపెద్ద భవనాలను నిర్మించి, చాలా డబ్బు వ్యయము చేస్తున్నారని సూచనలు చేశారు. బడ్జెటు ఉపన్యాసాలోగూడా సుందరయ్యాగారు చెప్పారు. కర్నూలులో ఖర్చుచేసేడబ్బు యే మాత్రము దుర్వినియోగము కాదు అని అంటున్నాను. మనకు విశాలాంధ్ర వచ్చినప్పటికి, యీ buildings ను సద్వినియోగము చేయటానికి చాలా అవకాశాలున్నవనిగూడా చెప్పారు. ఇక్కడ విశ్వవిద్యాలయములలోని కళాశాలలకుగాని లేక పెద్దహాస్పిటలుకుగాని అనుకూలంగా వీటిని వుపయోగించుకోవచ్చునని సూచించారు. వారి సూచన సర్వామోదకరంగానే వున్నది. ఇప్పటికిగూడా కొంతమంది సభ్యులు కర్నూలులో భవనాలు, కట్టడంవల్ల డబ్బు దుర్వినియోగము అవుతున్నదని అనుకోవడం పొరబాటు. ఇది చాలా విచారకరంగా వున్నది. నిజానికి ఇక్కడ కర్నూలులో కాపిటల్ పెట్టారు అనడమేగాని, దానికి కావలసినన్ని భవనాలు యిక్కడలేవు. ఇప్పుడు ఇంతవరకు నిర్మించినవే చాలవని అనుకుంటున్నాము. ముఖ్యమంత్రిగారిని తోటి లాయరు ఎసెంబ్లీసభ్యులను యీ కర్నూలుకోర్టు ఆవరణంలో ఒక అల్పాహారవిందుకుగాను మొన్నటిదినమున ఆహ్వానించిన సమయములో, ఆ విందుకుతగిన భవనముకూడా లేకపోయినందువల్ల, చివరకు అక్కడ వరండాలోనే ఆహ్వానము యేర్పాటు చేయవలసివచ్చింది. అక్కడనే అతిధి సత్కార్యము చేయవలసిన అవసరమువచ్చింది. భవనాలు లేకపోవడమువల్ల యిప్పటికే యిబ్బందులు కలుగుతున్నవి. యింకను యీ భవనాలు చాలవనే మా నమ్మకము. కర్నూలు నగరంయొక్క ప్రాముఖ్యతనుబట్టి కర్నూలులో అవసరానికి కావలసిన భవనాలే లేవు అని మేము అభిప్రాయపడుతున్నాము; యిక్కడ యింతవరకు ప్రభుత్వము నిర్మించిన భవనాలుకూడ చాలవని నా అభిప్రాయము.

ఇంతేకాకుండా ఇక్కడ వున్నటువంటి కొన్ని జిల్లాబోర్డు కార్యాలయాలను ఇతర చిన్న పట్టణాలకు తరలించారు. ముఖ్యముగా జిల్లాబోర్డు భవనాన్ని బనగానపల్లిలో పెట్టారు. ఇటీవల లోకల్ బోర్డు మంత్రిగారు అక్కడకుపోయి తనిఖీచేసి

వచ్చారు. ఆ భవనాలు అన్నీ శిథిలావస్థలో వున్నవి. అప్పట్నుంచీకూడా వాటిని వెంటనే తరలించాలని వారు అభిప్రాయపడ్డారు. దానికి కర్నూలుజిల్లా సభ్యులు అందరుకూడా ఏకాభిప్రాయముతో కర్నూలులో వాటికి కావలసిన భవనములు నిర్మించి వెంటనేదానిని ఇక్కడకు తరలించాలనికోరుతున్నారు. ఇంకా కర్నూలులో ఈ భవనాల కొరత చాలావుందని తెలియజేస్తూ ఇక్కడ యింకా తొందరగా భవన నిర్మాణము కొనసాగించాలని కోరుతూ, ఈ పద్దుపైన కోత తీర్మానములు గాని, ఎట్టి విమర్శలుగాని లేకుండా ఆమోదించాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

SRI C. P. THIMMA REDDI :—అధ్యక్షా! నేను ఈ డిమాండును బలపరుస్తూ ప్రభుత్వమువారికి కొన్ని సలహాలను యిస్తున్నాను. ప్రతివారు తాత్కాలిక రాజధానినిగురించి మాట్లాడుతున్నారు. మద్రాసులోవున్న ఆఫీసులనుకూడా ఇక్కడకు తీసుకువచ్చి అక్కడపెట్టాలి ఇక్కడ పెట్టాలి అని పరిపరి విధాలుగా చెబుతున్నారు. నాకు తోచినటువంటి విషయాలను సలహారూపంగా చెప్పవలెనని అనుకొంటున్నాను. సలహా చెప్పడముకూడా కొంత సమంజసంగానే వుంటుందని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా కర్నూలును తాత్కాలిక రాజధాని అన్నారు. తాత్కాలిక రాజధాని అనడంలో కొన్ని తగాదాలు వున్నవి. తాత్కాలిక రాజధాని అనేటటువంటిది సమంజసమైన మాటకాదు. దానిని పెద్దలు ఎందుకు నిర్ణయించారోగాని తాత్కాలిక రాజధాని అనేదానిలో చాలా విపరీతమైన అర్థము వుంది.

ఒక అమ్మాయి వుందనుకోండి! ఒక పెద్దయింటి అబ్బాయి అమ్మాయని ప్రేమించాడు అనుకోండి. అది తాత్కాలిక ప్రేమ అనుకోవడము భావ్యమా! మొత్తమువీద పెండ్లి అయింది. పిల్లను ఇంటికి తీసుకొని వచ్చేసరికి వారి తలిదండ్రులు గలాటాలు చేశారు అనుకోండి. ఏదో విధంగా సర్దిద్దుకొని కొంతకాలము ఏలరా అబ్బాయీ అని వారు అన్నారు అనుకోండి. కాని అంత మాత్రముచేత అది సమంజసముగా వుంటుందా? ఒక అమ్మాయితో తాత్కాలికంగా కొంతకాలము కాపురము చేయడమనే టటువంటిది ఎక్కడయినా వుంటుందా? ఇది ధర్మమా? శాస్త్రి సమ్మతమా? ఇది వీలుకాని పని. ఆ అమ్మాయి బీదరాలు కావచ్చును. అంతమాత్రముచేత వదలివేయడము మంచిదికాదు. ముందుగానే అన్ని విషయాలు ఆలోచించుకోవాలి. కాని పెండ్లిచేసుకొని కాపురముచేస్తూ, పిల్లలను కంటూవుండగా ఈ సంబంధం తాత్కాలికము అనుకోవడము సమంజసం కాదు. దీనిని ఎవరూకూడా ఒప్పుకోరు. ఒప్పుకోడానికి ఎంతమాత్రము అవకాశం లేదు. (interruption: విడాకులని ఉంది).

Sri C. P. Thimma Reddy] [25th July 1955

నూతన పద్ధతి ప్రకారము విడాకులు అనేది ఒకటి వుందనుకోండి. విడాకులు యివ్వడానికికూడా ఆ అమ్మాయి ఒప్పుకోవాలి. ఇందులో ఎంతో గలాట్లాలు, చిక్కులు వున్నాయి. ఇవన్నీ వుండగా ఎందుకు ఈ సమస్యను తిరగదోడుతారు ఆనేది ఒక సమస్య. ఎందుకో ఒకందుకు ప్రేమించాడు అనుకోండి. పెద్దలు ఎలాగో సమ్మతించారనుకోండి. దీనిని తాత్కాలిక ప్రేమ అనండి లేక మరొక ప్రేమ అనండి. కాపురముచేస్తూ వుంటే ఆ అమ్మాయిని ఏటుమాట పోటుమాట పెనిమిటికూడా అంటూ వచ్చాడు అంటే ఆ అమ్మాయిగాని ఇతరులుగాని ఏమనుకుంటారు? ఈ తగాదాలు వదలిపెట్టడము మంచిది. కర్నూలును తాత్కాలిక రాజధానిగా నిర్ణయించారు కాబట్టి ఈ పట్టణము బాగుంది, బాగుండలేదు అని అనుకోకుండా మనకు కావలసిన సౌకర్యాలు కలుగచేసుకోడానికి కొన్ని లక్షలు ఖర్చుపెట్టడము మంచిదని చెబుతున్నాను. మనము ఇక్కడ రాజధాని ఏర్పాటు చేసుకొని పరిపాలన నిర్వహిస్తున్నాము కాబట్టి మనము ఇక్కడ తగిన సౌకర్యాలు కలుగచేసుకోవలసిన అవసరమున్నది. కాబట్టి వేరే అభిప్రాయములేకుండా వాటిని సమకూర్చుకోవడము న్యాయము అని తెలియచేస్తున్నాను. ఏదో విధముగా మనము కాపురము చేయాలి. దీనికి ఇంతతర్జన భర్జనలు లేకుండా పరిపాలన నిర్వహించాలని మనవి చేస్తున్నాను. మద్రాసులోవున్న ఆఫీసులనుకూడా వీలునుబట్టి రాజధానివున్న చోటుకు తీసుకురావడము మంచిది. వాటిని ఇక్కడ పెడదాము, అక్కడ పెడదాము అని ఆలోచించడము మంచిది కాదు. కనుక కొన్ని కొన్ని ఆఫీసులను ఇక్కడకు తీసుకొనివచ్చి వాటికి తగిన వసతులను కలిగించి తాత్కాలికంగా ఇక్కడ ఏర్పాటు చేసుకుంటూ వుండాలి. అది ఏమంత తప్పు పనికాదు. ఒకవేళ విశాలాంధ్రవచ్చి హైదరాబాదు మనకు వచ్చినప్పుడు మరొక మంచిప్రదేశము మనకు లభ్యమయినప్పుడు మనకు లాభము కలుగుతున్నప్పుడు, మన రాబడి పెరుగుతున్నప్పుడు మన సంసారము అభివృద్ధి అవుతున్నప్పుడు కాదనగలవారు ఎవరు వుండరు. అట్లా వుండడానికి అవకాశములేదు. ఇటువంటి చిన్న విషయాల్లో పదేపదే అనుకోవడము మంచిదికాదు. ప్రతి విషయములోను రాజధాని సమస్య తిరిగి రావడము సమంజసము కాదేమో అని మీ అందరికి మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మనము చేసే కాపురము కొన్నాళ్లయినా సరిగా వుండాలనే దృక్పథముతో వ్యవహరించాలిలి అందువల్ల ఆఫీసులను ఇక్కడకు తీసుకు రావాలి. ఈ ఆఫీసులను మద్రాసులో నేవుంచి ఉద్యోగస్తులకు ఇబ్బంది కలుగ చేసేదానికి బదులు వాటిని ఇక్కడకు తీసుకురావడము మంచిదని మనవి చేస్తున్నాను.

25th July 1955]

MR. DUPETY SPEAKER :— మరొక నిముషము వుంది.

SRI C. P. THIMMA REDDI :— ఉపాధ్యక్షా, కొంచెము టైము ఇవ్వవలయునని కోరుతున్నాను. ఎందుకు అంటే నేను మావూరుకుపోతే నువ్వు ఎందుకు మాట్లాడలేదయ్యా అని మానియోజకవర్గములోని ప్రజలు అడుగుతారు. అందుకోసము నేను మాట్లాడదలుచుకొన్నాను. (నవ్వులు) దయయుంచి కొంత వ్యవధి, ఇవ్వండి. ఇంతవరకుకూడా నాకు మాట్లాడడానికి అవకాశము ఇవ్వలేదు. ఇప్పుడు అయినా మాట్లాడుతామనుకొన్నాను. నేను వూరికిపోయి ఈ రోజే వచ్చాను. ఏమయ్యా మేము పేపరులో చూస్తున్నాము, ఎక్కడ నువ్వు మాట్లాడినటుల కనిపించలేదు అని అంటున్నారు.

MR. DEPUTY SPEAKER :— మాట్లాడడముకూడా సరిగా ఆలోచించి మాట్లాడితే బాగుంటుంది.

SRI C. P. THIMMA REDDI :— దయచేసి కొంచెము టైము ఇప్పించాలని మనవి చేసుకుంటున్నాను. ఈ శాసనసభలో కొంతమంది మంత్రిగారి పర్యటనగురించి మాట్లాడుతూవచ్చారు. ముఖ్యంగా మంత్రులు వచ్చారంటే ఆ ప్రాంతములోని ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా వచ్చి ఏదో వారివారి కోర్కెలను విన్నవించుకోవడము పరిపాటి అయిపోయింది. ఆ విజ్ఞాపనలను తీసుకు వస్తారు, దగ్గర వుంచుకుంటారు, చివరకు ఏమి అవుతాయో తెలియడము లేదు. ఆ విజ్ఞాపనలు తీసుకువచ్చి దానికి సంబంధించిన మంత్రిగారికి ఇస్తారో లేక బుట్టదాఖలు చేస్తారోగాని తెలియడము లేదు. అది ఒక సమస్యగా తయారైనది. కాని కొందరి మంత్రులను విచారించగా ఆయా విజ్ఞాపనలను దానికి సంబంధించిన మంత్రికి పంపడము అలవాటు కాబట్టి, ఆవిధముగా పంపుతున్నాము అని చెప్పారు. కాని వాటిని గురించి ఏ సమాధానాలు రావడములేదు. కాని వాకిటి సమాధానాలు వచ్చినట్లయితే, ప్రజలు ఉత్సాహంగా ఆనందంగా వుంటారు. మేము నియోజకవర్గములోకిపోతే మేము "మీద్వారా కాగితము పంపుకొన్నాము దానివిషయము ఏమైనదయ్యా" అని మమ్ములను అడుగుతున్నారు. వారువేసే ప్రశ్నలకు మేము ఏమి సమాధానములు చెప్పలేకుండావున్నాం. వస్తుందిలే అని చెబుతున్నాము. అయితే ఆ విజ్ఞాపనలను గురించి కృషిచేయవలసిన బాధ్యత మాపైవున్నది. కనుక ఈ విజ్ఞాపనల విషయమై త్వరగా చర్య తీసుకోవడము చాలా అవసరము అయి వున్నది.

పంచాయితీ బోర్డుల గురించి మన మిత్రులు నాగిరెడ్డిగారు చెప్పారు. పంచాయితీలకు కనీస అధికారాలు కావాలన్నారు. ఇప్పుడు వున్న అధికారాలను

[Sri C. P. Thimma Reddi.] [25th July 1955

పంచాయితీలు సరిగా ఉపయోగించుకో లేకపోవడమువల్ల గ్రామాల్లో చాలా గలాటాగా వున్నది. కొన్ని అధికారాలు వుండటము మంచిదే. కాని అవి సక్రమంగా వినియోగింపబడుతాయనే నమ్మకముకూడా ఉండాలి. అది పూర్వము నుంచి మనకు ఒక ఆచారముగా వస్తావుంది. ఎవరు అయినా తప్పుచేసినట్లయితే అతనిని సంఘము బహిష్కరిస్తూ వచ్చింది. ఆ తప్పుచేసినవానిని నువ్వు మాకులానికి అక్కరకురావు, నువ్వు మాలో వుండడానికి పనికిరావు అంటూ సంఘం బహిష్కరిస్తూ వచ్చింది. గ్రామపెద్దలు ఆ గ్రామములోవుండే పరిస్థితులను చక్కగా అవగాహనచేసుకొని మంచిచెడ్డలను గుర్తించి తప్పుచేసిన వారిని శిక్షిస్తూ వుండేవారు. అయితే ఈ నాడు గ్రామములోవున్న పరిస్థితులు ఏమిటి? గ్రామాలలో కొన్ని కష్టాలువున్నాయి. అధికారాలు తీసుకొని వాటిని అమలు పెట్టాలంటే ఖూనీలుగూడా జరిగేపరిస్థితులుకూడా సంభవించవచ్చును. అటువంటివి కొన్ని గ్రామాల్లో వున్నాయని మనవిచేస్తున్నాను. అధికారాలు రావడముతోటే పనులు కావు, వాటిని వుపయోగించుకొనేపద్ధతి తెలియాలి. ఈ అధికారాలను వుపయోగించుకొనే పద్ధతి తెలియాలంటే అందుకు తగిన విజ్ఞానముకూడావుండాలి. ఇవన్నీ కూడా కలిగినప్పుడుమాత్రమే ఆపని సాధ్యమవుతుంది. అమాయకత్వానికి అర్థము లేదు. సంపూర్ణంగా పద్ధతులను అర్థముచేసుకొన్నప్పుడు జ్ఞానముగాని లేదా విజ్ఞానముగాని కలుగుతుంది. పెద్దలుగాని, పిల్లలుగాని, ముసలివారుగాని పద్ధతులను అర్థము చేసుకునే పరిస్థితిలో లేనప్పుడు దానిని అజ్ఞానకునిగాని లేక బాలత్వము అని గాని చెప్పవలసి వుంటుంది. ఇటువంటి అధికారాలు ఇచ్చినప్పుడు వాటిని వుపయోగించుకొనే విధానము ఎట్లా వుంది? అది సక్రమంగా ఉన్నదా లేదా అనేది ముఖ్యంగా ఆలోచించవలసిన సమస్య. కాబట్టి ఈరకంగా వుంటే బాగుంటుంది. డాక్టరు దగ్గరకు రోగిపోయాడనుకోండి, ఆయన ముందుగా రోగమునకుకారణము ఏమిటో వెతుకుతాడు. అట్లాగే మన దేశములో ఒక దుర్భిక్షము వచ్చిన ఆకలిదప్పులతో ప్రజలు అవస్థపడతారు. మనము దానిని నివారించాలి అంటే ఆ దుర్భిక్షమునకే కారణము వెతకాలి. వాళ్లయొక్క దుఃఖాన్ని పోగొట్టి మనము వారికి సుఖమును కల్పించేందుకు ప్రయత్నము చేయాలి. దుఃఖానికి కారణము వెతకాలి. ఇందులో అనేక లోటుపాట్లువున్నాయి. అవన్నీ మనము తెలుసుకోవాలి. వాటిని సరిదిద్దాలి. అందువల్ల ముఖ్యముగా ప్రతి ఇంటికి ఒక బడ్జటు కావాలి. ప్రతి మెంబరుకుకూడా ఒకబడ్జటు తయారుకావాలి. అవసరమయితే ఒక్కొక్క మెంబరు character గురించి ఒక రిజిష్టరుకూడాపెడితే బాగుంటుం

కొంటున్నాను. ఎందుకు అంటే confidential report అనేది ఉద్యోగస్తులకు పెట్టినారు. అట్లాగే మెంబర్లు అందరికీ confidential register పెట్టి వారివారి యోగ్యత ఏమిటి వారివారి పరిస్థితి ఏమిటి, వారి character ఏమిటి, వారు వారి నియోజకవర్గములో ప్రజానీకముతో ఎంతవరకు సంబంధముకలిగి వున్నారు ఇవన్నీ తెలుసుకోవాలి. ఒక్కొక్క ఇంటియొక్క పరిస్థితి ఏమిటి, వారికిదుఃఖములు ఎందుకు కలుగుతున్నాయి, సంసారము నడుపుకోలేకనా, లేక ఆదాయము లేకనా అన్నీ తెలుసుకోవాలి. 50 రూపాయిలు జీతము తెచ్చికొనే వాడు సుఖపడుతోంటే రు. 500 లు తెచ్చుకొనేవాడు దుఃఖపడుతున్నాడు. దీనికి కారణము ఏమిటి ? నిజముగా అందరికి దుఃఖము అనేదివుంది; దుఃఖమునకు అర్థము ఏమిటి? 50రూపాయిలు వచ్చినవాడు చాలుతోంది అంటే, రు 500 లు వచ్చిన వాడు చాల లేదంటే, దీనియొక్క అర్థమేమిటి? సుఖము అంతా డబ్బులోనే వుందా ? డబ్బులోలేదు. కాని తెలివికూడా కొంత అవసరమన్నమాట. వాటిని రెంటిని సమ్మేళనముచేయడము అవసరము. ఇటువంటి కారణాలు వుంటున్నప్పుడు ప్రతి ఇంటికివెళ్లి వారి ఆదాయం ఎంత ? నెలసరి రాబడి ఎంతో ? సంవత్సరము రాబడి ఎంత? వాళ్లు ఏవిధంగా ఖర్చుపెట్టుకుంటున్నారు, అందులో లోటుపాట్లు ఏమిటి? ఈ డబ్బు అంతా ఏమి అయిపోతుంది ? దుఃఖానికి కారణము ఏమిటి? మొదలగు అన్ని విషయాలు తెలుసుకుంటే బాగుంటుంది. ఎంతోమంది ఈ అవకాశాలను పురస్కరించుకొని సోమరిపోతులవుతున్నారు. ఎన్నో రకాలుగా ఈ ధనమును వృధా ఖర్చు చేసుకొంటున్నారు. ఆఖరుకు ఈ గవర్నమెంటు బడ్జటు అంతాకూడా లోటు బడ్జటు అయిపోయింది అని అంటున్నారు. కాని ఇటువంటి అవకాశము ఇవ్వకుండా వుండాలి. ప్రతి వ్యక్తికి దుఃఖముఎందుకు కలుగుతోందో, వారికి కష్టాలు ఎందుకు వస్తున్నాయి అనే విషయాలు అన్నీ గవర్నమెంటు వారు శ్రద్ధతీసుకొని ఇటువంటి కష్టాలనివారణకు ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :— ఉపాధ్యక్షా! ఈ బడ్జెటును బలపరుస్తూన్నామనిచెప్పిన సభ్యులు ఎక్కువగా నున్నప్పటికి వారు కేవలము ఎవరైనా ఏమైనా అనుకోపోతారేమో అని చెప్పినవాళ్ళే కాని యీ విధమైన బడ్జెటును ఎవరు బలపరచుటకు ఇష్టపడరు. కాని క్రిందటి సంవత్సరము ఉపన్యాసములను చూచిన ఇది అసలు మొత్తమువిూద బడ్జెటునుచూచిన to heavy expenditure అని చెబుతున్నాము. 1946 సం॥లో నేను మొదటగా శాసనసభ్యుడనైనప్పటినుంచి "మనము తలకుమించిన బరువును మోస్తున్నాము మన నడుసు

SRI Pillalamarri Venkateswarlu] [25th July 1955

విరుగుతుందేమో, మన ప్రజలమీద పన్నులభారము వేయుచున్నాము కాని మన ప్రజానీకము ఈ apparatus ను మోయడము కష్టము'' అని చెప్పుచున్నాను. ఉపన్యాసాల ధోరణిలో ఎంతమంది చెప్పినప్పటికి, ruling rparty లోని సభ్యులు అందరు చెప్పినప్పటికి ఈ apparatus మాత్రము అదేవిధముగా నున్నది. ఇప్పుడు చాలా red tapism ఉన్నది. ఉద్యోగస్థులు ఎవ్వరూ శాసన సభ్యులుచెప్పిన విషయములను గమనించడములేదు. వాళ్లు ఇష్టమువచ్చినట్లు ప్రవర్తించుచున్నారు. ప్రజాసంస్థలకు పంచాయితీలకు ఎక్కువ అధికారములు కావలెనను చున్నారు. ఈ విషయములు అందరూ అంగీకరించినటువంటివే. అయినప్పటికి ప్రభుత్వయంత్రాంగము ఈవిధముగా నున్నదనే విషయము మన మంత్రివర్గము ఆలోచించడములేదని ఖచ్చితముగా చెప్పవలయున్నది. నేడా పద్ధతిని ఎందువల్ల మార్చడములేదు. P. W. Department లో corruption అనే జాడ్యమును వదలించుట ఇవన్నీ ఆలోచింపవలసిన విషయాలు. కాని ఎంతమంది మంత్రులు వచ్చినప్పటికి P. W. D. లో Corruption, top heavy expenditure ఈ రెండు మారలేదు. మనకువచ్చే ఆదాయములో చాలభాగము P. W. D. కు ఖర్చుపెడుచున్నాము కాని దానివల్ల వచ్చేఫలితము చాలా తక్కువగానున్నది. కనుక వీటి నన్నిటిని పరిష్కారము చేసుకుంటేగాని మన ప్రజలను సంతృప్తిపరచలేము. ఈనాడు ప్రజలో అసంతృప్తి ఉన్నది.

సుందరయ్యగారు గవర్నరుకుగాను ఖర్చుపెట్టే విషయమును గురించి చెప్పారు. సుమారు 5 లక్షల 60 వేలు వారికి ఖర్చుపెడుతున్నాము. ఇందువల్ల నేను గవర్నరు గారిని అగౌరవపరచడము నా ఉద్దేశ్యముకాదు. గోపాలారెడ్డిగారికంటె ఎక్కువగా గౌరవిస్తాను. అయితే గవర్నరుకు ఇంతడబ్బు ఖర్చుపెట్టగలమా ఇది అవసరమా. అనవసరమా అనేవిషయమును ముఖ్యముగా మనము చూచుకొనవలెను. పన్నులు ఎక్కువ వేయకుండా Top heavy expenditure ను తగ్గించుకొనమని నేను చెప్పుచున్నాను. 1947 సం॥ వైద్యనాథఅయ్యర్ ఒకసారి శాసనసభలో "I am ashamed of these figures being repeated year after year" అనిచెప్పారు. ఈ చిన్న చిన్న ఉద్యోగస్థుల జీతములు పోలీసువారి జీతములు 20 రూ॥ లోపు ఉండుటచూచి ఆయన చాలా బాధపడ్డాడు. కాని వాటిని ఈరోజుకుకూడ మార్చ లేదు. ఎప్పుడు సమస్య తెచ్చినప్పటికి డబ్బులేదు అంటున్నారు. కాని గోపాలరెడ్డి గారిని ఒక ప్రశ్న అడుగదలచితిని. 1939 సం॥లో మనకువచ్చిన ఆదాయము అప్పుడు అయినఖర్చు, అప్పుడు ఉద్యోగస్థులకు ఇచ్చినజీతాలు, ఈరోజు 1955 సం॥ మనకువచ్చే ఆదాయం, అయ్యేఖర్చు, ఇప్పుడున్న జీతములను పోల్చిచూస్తే ఏమీ

వ్యత్యాసము కనపడదు. 1939-40 లో ఉమ్మడి రాష్ట్రంలో ఖర్చు 16 కోట్లు రూపాయలు. ఆనాడు జీతములు ఎంత? సామాన్యముగా మనము జీతాలు calculate చేసేటప్పుడు 1939 ను basis గా తీసుకొనుచున్నాము. 1947 కు వచ్చేటప్పటికి 56 కోట్లు ఖర్చుపెట్టినాము. దానిలో 5 కోట్లవరకూకూడా (గోపాలరెడ్డిగారికి జ్ఞాపకమున్నదో లేదో) పెద్ద భూస్వాములకు procurement క్రింద పంచి పెట్టడము జరిగింది. కాని ఉపాధ్యాయులకు రు. 1-0-0 జీతము పెంచమంటే ప్రకాశం మంత్రివర్గము డబ్బులేదు అన్నారు. కాని మన జీతాలు 500/-నుంచి 1500/-వరకు పెంచుకొనుటకు డబ్బుకొరతలేదు. పెద్ద ఉద్యోగస్తులు కొద్దిమంది ఉంటారు అందువల్ల జీతము పెంచితిమని చెప్పవచ్చు కాని ఆనాడు గోపాలరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా నున్నప్పుడు Reserve Bank ఆయన చేతులలో ఉన్నది. అందులోనుంచి డబ్బు draw చేయుటకు వీలుంది. అప్పుడైనా ఉపాధ్యాయులకు రు. 1-0-0 జీతము ఎక్కువ చేసినారా! లేదు. 5 కోట్ల రూపాయలు భూస్వాములకు procurement scheme క్రింద ఖర్చుపెట్టినావు.

MR. DEPUTY SPEAKER :—"నీవు" శబ్దం "మీరు" గా మార్చుకోవాలి.

SRI PILLALAMARRI VENKATESWARULU :—సంజీవరెడ్డిగారు చెప్పారు రాయలసీమలో అవ్యత్యాసంలేదని. 1945 లో చిన్న ఉద్యోగులకు జీతాలు హెచ్చుచేయడానికి డబ్బులేదని చెప్పిన మీ మంత్రివర్గం, మీ ప్రభుత్వం కోట్ల రూపాయలు ప్రొక్యూరుమెంటు స్కీముక్రింద పెద్దభూస్వాములకు పంచిపెట్టింది, ఆ నాడు శాసనసభ్యులు తమ ఉపన్యాసాల్లో ఏమిచెప్పారు? మీ శాసనసభ్యులు ఏమి చెప్పారు? ఒక రిద్దరుగావున్న మా శాసన సభ్యులేమి చెప్పారు? చిన్న ఉద్యోగస్థులజీతాలు ఒకవైపున పెంచడానికి డబ్బు లేదని చెబుతున్నాము. అటువంటప్పుడు ఇక్కడమరొకటి తీసుకువచ్చి 5 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నాము. ఈ ప్రభుత్వానికి చిన్నఉద్యోగస్థులమీద అవకాశం వున్నప్పటికీ సవతి తల్లి ప్రేమ, నిరాదరణ తప్ప మరొకటిలేదు. వారి జీతాలు పెంచాలనే దీక్షతో పనిచేసివుంటే ఈ సారికి తప్పకుండా పెంచగలిగి వుండేవాళ్లం. ఇది జరగనందుకు చాలా విచారించాలి. Services satisfy అయితే తప్ప ఏ ప్రభుత్వమూ సరిగా నడువదు. దీని ఫలితం ఏమైనది? చిన్న ఉద్యోగులుకూడా లంచాలు తీసుకుంటున్నారు. ఎందువల్ల తీసుకుంటున్నారు? ఆనాడు బ్రిటిషుప్రభుత్వం ఈ చిన్నఉద్యోగస్థులందరిని ప్రజల మీదపడి దోపిడిచేసి బ్రతకమని వదిలివేసింది, మీ కాంగ్రెసుప్రభుత్వంకూడా చేసింది

[Sri Pillalamarri Venkateswarlu] [25th July 1955

అదే. 24 గంటలు ఆఫీసులో కష్టపడి పనిచేయాలని చెప్పి, పొట్టకూటికి చాలని జీతం ఇస్తూ, లంచాలు తీసుకుంటే ప్రజలచేత నిరసింపబడే అవకాశం తీసుకొని వచ్చినారు తప్ప మరొకటిలేదు. రాత్రి 8 గంటలైనా దీపాలు పెట్టుకొని పనిచేస్తున్నారు. ఇవన్ని శాసనసభ్యుల కందరికి తెలిసినవిషయాలె. ఈ విషయం జాగ్రత్తగా ఆలోచించుకోవాలి. మరొక విషయం. Confidential files అనేవి వున్నాయి. వీటి అవసరం ఏమివచ్చింది ? బ్రిటిషువాళ్లు ప్రజలు దేశంకోసము పాటుపడతారేమోనని భయపడి ఆ విధంగా పెట్టారు. ఈనాటివరకు వీటిని తీసివేయకుండా ఎందుకు continue చేస్తున్నారు ? అందులో వ్రాసిన రిమార్కులు ఎవరికి తెలియ నివ్వరు. ఇటువంటి రిమార్కులను రహస్యంగా ఎవరికి తెలియకుండా వ్రాసేపద్ధతి ఏ దేశంలోనైనా అమలులో వున్నదా ? రష్యాలో వున్నాయో లేదో జవహర్ లాల్ నెహ్రూ గారిని అడిగితెలుసుకోండి. అమెరికాలోగాని ఎక్కడైనాగాని ఇటువంటివి వున్నాయా ? Adverse remarks వ్రాస్తే తప్పనిసరిగా తెలియచేయాలని వున్నది. Board Standing Orders లో కూడావున్నది. అయినప్పటికి తెలియచెయ్యరు. అడిగితేనైనా చెప్పాలి. అడిగినా చెప్పరు. ఏమి వ్రాసినారో తెలియదు. వీరు జీతాలు ఎట్లాగు హెచ్చు చేసేదిలేదు. కనీసం ఈ confidential files నైనా తీసివేస్తారని ఆశిస్తున్నాను. ఏ శాసనసభ్యునికైనా కోపంవస్తే ఏ ఉద్యోగిమీదనైనా సరే, కమ్యూనిస్టు అని తీసిపారేయడమే. కమ్యూనిస్టులు తరఫున ఎలక్షను ప్రచారంచేసినాడనే పేరుతో గోపాలరెడ్డిగారు తక్షణం చర్యతీసుకుంటారు. చిన్న పిటిషను వస్తే చాలు. C.I.D. ని పంపిస్తారు ; స్థానికమహానాయకులు C.I.D. ని పట్టుకొని ఆ ఉద్యోగిమీద ఎన్నో అబద్ధాలు వ్రాయిస్తారు. ఇటువంటి ఉదాహరణలు ఎన్నైనా చెప్పగలను. కమ్యూనిస్టు సానుభూతిపరుడని గాని, కమ్యూనిస్టులకు చుట్టాలని గాని victimise చేసిన ఘటనలు ఎన్నోవున్నాయి. అయితే నేను ఒకటి అడుగుతున్నాను. కమ్యూనిస్టుల చుట్టాలుగాని, సానుభూతిపరులు గాని మంత్రులుగా వుండడానికి అనర్హులని శాసనంచేయిస్తారా ? కమ్యూనిస్టుల చుట్టాలు, స్నేహితులు మంత్రులుగా వుండడానికి అవకాశంవున్నప్పుడు, ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు వుండకూడదు ? గుమాస్తాగా పనిచేయడానికి నష్టం ఏమిటి ? ఏమిటి ఈ రహస్యాల ద్వారా మీరుచేయ్యబోయేది ? ఏ దేశంమీద దాడిచేయబోతున్నారు ? ఏమి ఆలోచించకుండా, బ్రిటిషువారి పద్ధతుల్లోనే దేశాన్ని పరిపాలనను నడుపుతున్నారు తప్ప ఇందులో ఏమైనా ప్రజాస్వామికతత్వాన్ని తీసుకువచ్చారా ? కాగడా పెట్టి వెదికినా కన్పించదు. ఈనాటి ప్రధానమైన సమస్య ఏమిటంటే ప్రభుత్వోద్యోగుల స్థితిగతులను ఏవిధంగా అభివృద్ధి పరచాలనేది, జీతాలు పెంచకపోయినా, కనీసం ప్రభుత్వోద్యోగులకు ఇండ్లవసతులు కల్పించడానికి ప్రయత్నంచేసినా కొంతవరకు

సంతోషిస్తారు. సంవత్సరానికి 50 లక్షలు కేటాయిస్తున్నారు. ఆ విధంగా ఇండ్లు కట్టించే ఏర్పాట్లు చేసినా బాగుంటుంది. ఇప్పుడు జీతాలలోను ఆదాయాలలోనువుండే disparity గురించి సుందరయ్యగారు చెప్పారు. 10 రెట్లు లేక 20 రెట్లు వుండాలని చెప్పారు. ఏన్నో రెట్లు వెనుకబడిన peons జీతాలైనా కనీసం పెంచాలని కోరుతున్నాను. ఇవన్నీ చేస్తేనే, మనం ఇంతగా విమర్శిస్తున్న red-tapism ను మనం పోగొట్టగలం. Board Standing Orders వున్నాయి. దానిని వంద సంవత్సరాల క్రింద తయారుచేశారు. కాగితంమీద కాగితం అంటిస్తారు. వీటిని వెంటనే మార్చవలసిన అవసరంవున్నది. వీటిని మార్చి క్రొత్తగా తయారు చేయవలసిన అవసరంవున్నదని మీకు విజ్ఞప్తిచేస్తున్నాను. మరొక విషయం చెబుతాను. జమాబందీలు జరుగుతుంటే అనేకపిటిషన్లు పెట్టుకుంటున్నారు పెనాల్టీలు తగ్గించాలని, evictions ఆపుచేయించాలని. ఏమీ తగ్గించేదికాని చేసేదికాని లేదు. రివెన్యూబోర్డుదగ్గరకుపోతే కలెక్టర్లను కొంచెం liberal గా వుండాలని చెప్పాం అని అంటున్నారు. కలెక్టర్లదగ్గరకుపోతే ఎప్పుడో మీగ్రామంలో సిమెంటు రోడ్డు వేస్తాము; దానికై ఇప్పుడు పెనాల్టీలువేస్తున్నాము అంటున్నారు. కృష్ణా జిల్లాలో నాకు వచ్చిన రిపోర్టుబట్టిచూస్తే ఎక్కడా పెనాల్టీలు తగ్గించబడలేదని తెలుస్తోంది. ప్రభుత్వయంత్రాంగంలో poor man వైపు bias వచ్చేట్లాచేస్తేనే కాని మనం ఏ మార్పులు తీసుకునిరాలేము. కలెక్టర్ల అధికారాలు ఎంత తక్కువ చేస్తే అంత మంచిది. జిల్లాబోర్డులకుగాని పంచాయితీబోర్డులకుగాని తదితర ప్రజాసంస్థలకుగాని పరిపాలనావ్యవహారంలో ఎక్కువ పలుకుబడి ఇస్తేనే బాగుంటుంది. అప్పుడే ప్రజలకు ఉపయోగపడేట్లా ఈ ప్రభుత్వయంత్రాంగాన్ని మార్చుకోగలుగుతారు. ఎలక్షన్లసందర్భంలో కొన్ని కేసులు పెట్టారు. దానివిషయంలో ప్రత్యేకంగా బ్రహ్మాండంగా తలక్రిందులవుతుందనే భయంలేదు. కోర్టులలో అనేక అగచాట్లకు గురి అవుతున్నారు. Investigate చేసినా ఆచూకీ దొరకలేదని reject చేసినకేసులు వేలు వున్నాయి. సరియైన వాతావరణం ఏర్పడడానికి వీటిని ఉపసంహరించుకోవాలని మంత్రివర్గం వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజున voters list ను సంస్కరించే ప్రయత్నంలో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. Tahsildars, Revenue Divisional Officers, Firka centresకు మాత్రమే వస్తున్నారు. అక్కడికే voters అందరినీ రమ్మంటారు. చివరికి voters list లో చేర్పించడం వట్టి బూటకంగా తయారు అవుతోంది. ఈ గడువును extend చేసి Revenue Inspector ను గ్రామగ్రామానికివెళ్లి ప్రతివారిని voters గా చేర్చడానికి కృషిచేయాలి. బంజరుభూములవిషయం చెప్పి ముగిస్తాను. కమ్యూనిస్టుల విమర్శనలు నచ్చకపోవచ్చును. ప్రగడకోటయ్యగారి విమర్శకూడా మనకు నచ్చక

SRI Pillalamarri Venkateswarlu] [25th July 1955

పోవచ్చును. Times of India పత్రికలోని కార్టూనులో రాజకీయబాధితుల కన్నీళ్లలో కొట్టుకొనిపోతున్న బీదరైతాంగం అని వేయబడి వున్నది. యావద్భారత దేశము ఈవిధానాన్ని చూసి హర్షిస్తుందేమో ఆలోచించండి. మీ ఎలక్షన్ల ప్రచారంలో ఎక్కువసహాయం పడిన ఆంధ్రప్రభ ఇదివరకు వ్రాసిన editorials చూడండి. రాజకీయ బాధితులను కారణంగా తీసుకొని, వారెంత తక్కువమంది అయినప్పటికి, భూమిని సాగుచేసుకునే బీదరైతాంగాన్ని వెళ్లగొట్టి, వారిని చిత్రహింసలకు గురిచేయడం తగదని గుర్తుచేస్తున్నాను. ఈవిధానాన్ని మీరు మార్చుకోవాలని కోరుతున్నాను. బంజరుభూములను ఇదివరకు సాగుచేసుకునే వాళ్లకే ఇవ్వడానికి ప్రయత్నంచేయాలని కోరుతున్నాను. అనేకతడవలు మంత్రులు సమాధానం చెప్పారు. ప్రజలు, పేదప్రజలు అని మామూలు పాతపాటేపాడారని అన్నారు. రివెన్యూ డిమాండుమీద చంద్రమౌళిగారి ఉపన్యాసం నాచెవుల్లో మారుమ్రోగుతోంది. ప్రజలనిచెప్పక ఏమిచేయాలి? కూలిపోయే బిల్డింగులు మరమ్మతులకై 50 వేలు కావాలని సంజీవరెడ్డిగారికి సిపార్సుచేయమన్నారా? ఎవరి తరఫున మనం ఇక్కడ కూర్చున్నాం?

అలాంటప్పుడు ప్రజలు, ప్రజలని పలుమార్లుచెబితే లాభం లేదని నష్టంవస్తుందని చెప్పడం సరికాదు. మీయొక్క Revenue Board లో వున్నలోపాలుగాని, మొత్తం ప్రభుత్వ Administrative set up లో వున్న లోపాలు గాని మార్చకపోతే ఎన్నిప్రణాళికలువేసినా అవన్నీ వృథాకాక తప్పదని నేను చెప్పడమే కాదు, మీపార్టీసభ్యులే చాలమంది చెబుతున్నారు. ఇది తీవ్రంగాఆలోచించి యీ administrative set up మార్చడానికి ఏ ఏ చర్యలు తీసుకుంటారో దానికేమయినా పథకం వేశారా? అందువల్ల Heads of States Administration మార్చాలని అనేకమంది సభ్యులుకోరారు. తరువాత Madras లో వున్న ఆంధ్రప్రభుత్వం ఆఫీసులు ఆంధ్రదేశంలో అందరికిని అందు బాటులోనుండేచోట పెడితే ప్రజలు తమ కష్టాలు చెప్పుకోడానికి వీలుంటుంది. అందుచేత ఆవిధంగా చేస్తారనిఆశిస్తున్నాను. మద్రాసులో ప్రత్యేకంగావుండాల్సిన అవసరం అగుపడ్డంలేదు. మంత్రిగారు చెప్పినది హాస్యానికే గాని అందులో seriousness వుందనిమాత్రం నేను అనుకోలేదు. అందువల్ల సభ్యులందరూకోరినట్టు మద్రాసులోనుండే మనఅఫీసులు మార్చాలని కోరుతున్నాను. తరువాత administration తెలుగుభాషలో నడిపించడానికి చాల అవకాశాలున్నాయి. Tamilnad లో వారి వ్యవహారాలను Tamil లో నడిపించడానికి ఒక కమిటీనివేశారు. మొన్న గోపాలరెడ్డి గారు అక్కడకు వెళ్ళొచ్చు గనుక వారికి

తెలిసేవుంటుంది. మన ప్రభుత్వం యింతవరకు ఏమీ చేయలేదు. సభ్యులలో చాలమంది జాతీయభాషయైన హిందీకి కమ్యూనిష్టులు వ్యతిరేకులని చెప్పారు. కాని యిప్పుడు మాతృభాషయైన తెలుగులో వ్యవహరించడానికయినా మీరు పూనుకోవడం లేదే. Typewriter లేదని reporter లు వ్రాయలేరని వూరుకుంటే ఎప్పటికి అభివృద్ధి కాదు. ముందు కార్యకలాపాలన్నీ తెలుగులో ప్రారంభిస్తే మిగతా అభివృద్ధులు క్రమేణ జరుగగలవు. అందువల్ల ఈ సూచనలన్నీ గ్రహిస్తారని ఆశిస్తూ యింతటితో శలవుతీసుకుంటున్నాను.

THE HON. SRI B. GOPALA REDDI :—అధ్యక్షా! మొదట ప్రస్తావించినప్పుడే ఇది చాల ప్రధానమైనటువంటి demandఅని చెప్పినాను. అట్లనే అనేకవిషయాలు సభ్యులంతా కూడ చెప్పినారు. అనేక సలహాలు చెప్పినారు. కొన్ని కొత్తసలహాలు కావచ్చు, కొన్ని పాతసలహాలు కావచ్చు. కొన్ని అమలుచేయడానికి వీలులేని సలహాలుకూడ కావచ్చు. కొన్ని అమలు చేయడానికి వీలున్న సలహాలుకూడా కావచ్చు. ఇవన్నీకూడా గవర్నమెంటువారు పరిశీలించి తగుచర్యలు తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను. ఇక అందరూకూడా కొంత సరళముగానే మాట్లాడినారు. పాతమిత్రులు, 1946 నుంచి ఏ ధోరణిలో మాట్లాడినారో అదే ధోరణిలో, కొంచం ఆవేశపూరితులై మాట్లాడినారు. ఆవేశం అంటే కేవలం ఆగ్రహంకాదు. మనస్సులో వేదనకూడా కావాలు. అయ్యో ఈ non-gazetted officers జీతంలేకుండా దరిద్రంలో మునిగి పోతున్నారే అని వాళ్లకళ్ల నీళ్లతో పాటు వీరుకూడా కళ్లనీళ్లు కారుస్తూ, వారి కళ్లనీళ్లు తుడవడానికి పడే ఆ వేదన కావచ్చు. కాని వారికికూడా తెలియకుండా పోలేదు. గవర్నమెంటు శాఖలలో ఎంతమంది ఉద్యోగులు వున్నారో, వారికి జీతాలు ఎక్కువచేస్తే ఎంతవుతుందో, ఎంతమంది constables వున్నారో, ఎంతమంది teachers వున్నారో, ఎంత యివ్వడానికి వీలవుతుందో, యివన్నీ కొంతవరకు వారుకూడ లెక్కలు తీసుకొనివుంటారని అనుకుంటాను. ఉన్నకష్టాలు అందరికీ తెలుసును. ఎంతమంది gazetted officers వున్నారు, ఎంతమంది non-Gazetted Officers వున్నారని చూడవచ్చు. వేలమంది కొన్ని non-gazetted Officers వున్నారు. 150 రూపాయలకు తక్కువ జీతం వచ్చేవారు 66 వేలకుపైన వున్నారు. తరువాత యింకా aided school teachers, elementary school teachers మొదలైనవారి వాహిని వున్నది. ఎప్పుడైతే యిక్కడ జీతాలు పెంపు చేసినామో అక్కడకూడా చేయవలసి యుంటుంది. local board servants, ministerial staff, sanitary

SRI B. Gopala Reddi] [25th July 1955

Inspectors, వీరందరికి నెలకు 5 రూపాయలు ఎక్కువ చేయడానికి కూడ ఎన్ని లక్షల రూపాయలు, అవుతుందో వెంకటేశ్వర్లుగారు లెక్కలు తీసుకునే వుంటారనుకుంటాను. కేవలం సానుభూతిపూర్వకంగా 18 రూపాయలు వస్తున్నదే అని పరివేదన చూపిస్తేమాత్రం చాలదు. వారికి యివ్వడానికి పైన ఎవరో 4 వేలపైన జీతంఉన్న వారిఖర్చు తగ్గించాలని, అప్పుడు డబ్బు వస్తుందనిమాటలు చెబుతూవుంటారు. చాలసార్లు లెక్కలుతీసినారు. పైవారి జీతాలు తగ్గించినప్పటికీకూడా యీ వాహినికి చాలదు. 5 రూపాయలు పెంచినప్పటికీకూడా కొన్నిలక్షల రూపాయలు కావాలి. ఎప్పుడయితే గవర్నమెంటువారు జీతాలుపెంచారో చిన్నచిన్న షాపులలో పనిచేసేవారుకూడా జీతాలు పెంచమని కోరుతారు. Private sector లో దాని effect ఎలా ఉంటుందో, ఏమాదిరిగా దీని effect society మీద వుంటుందో వెంకటేశ్వర్లుగారు ఆలోచించివుంటారని అనుకుంటాను. కేవలం ఆవేదన పడినందువల్ల ప్రయోజనం లేదు. మొత్తంమీద యిది లెక్కలకు సంబంధించినది. ద్రవ్యానికి సంబంధించిన వ్యవహారం; ఒకవైపున taxation measures ను oppose చేస్తూ, మరొకవైపు జీతాలుపెంచాలని సానుభూతి చూపిస్తే అది కేవలం ప్రచారానికే నని అనిపిస్తున్నది. 1946 నుంచి వెంకటేశ్వర్లుగారు చెబుతూనేవున్నారు. నేను జవాబు చెబుతూనేవున్నాను. అప్పటినుంచీ వారికీ, నాకు వుండిన తగాదాయే ఇది. ఇది కేవలం రాజకీయ ప్రచారంకోసం అంటున్నారని నేను చెప్పడంలేదు. సానుభూతిచూపిస్తే, "చూచినారా, మా వెంకటేశ్వర్లుగారు మా జీతాలగురించి చెప్పినారు" అని వారిదగ్గర నుంచి జోహార్లు పొందడానికి చెబుతున్నారనిపిస్తున్నది. వారికి నేను ఎట్టి దురుద్దేశం attribute చేయడం లేదు. ఏమయినప్పటికీ యీ వ్యవహారం అందరికీ తెలిసిందే. సిబ్బందికి జీతాలు పెంచడానికి ఎవరైనా వ్యతిరేకులుంటారా? ఉండరు. 18 రూపాయలజీతం dearness allowance ఈ constables కు elemetary school teachers కు చాలునని చెప్పి ఎవరూ అనలేరు. ఎవరైనా కూడా, చివరకు వారు ద్వేషించే మహారాజులుకూడా యీ జీతాలు చాలునని అనరు. ఎక్కువచేయమనే అంటారు. దాంట్లో యేమీ సందేహంలేదు. ఐతే ఏమాదిరిగా, ఏఖర్చుతగ్గించిఏవిధంగాఆదాయం ఎక్కువచేసుకొని దానిని చేయాలిఅనే దానిలో భేదాభిప్రాయం వుండవచ్చు. జీతాలు పెంచడంలో ఏలాంటి భేదాభిప్రాయంలేదు. కాని మనశక్తిహీనత గుర్తిస్తే మంచిదని అనుకుంటున్నాను. ప్రప్రథమంగా గవర్నరుగారి విషయం చర్చకుతీసుకురావడానికి—మద్రాసులో వెంకటేశ్వర్లుగారో, నంబియారుగారో అనుకుంటాను—కొంత ప్రయత్నం, కొంత ఆవేశం చూపించారనుకుంటాను. అక్కడ walk out కూడా జరిగినట్లు జ్ఞాపకం.

మద్రాసులో అప్పుడు 8 లక్షల రూపాయలకంటె ఎక్కువగానే గవర్నరు మీద ఖర్చయ్యేది అనుకుంటాను. విభక్తమైన తరువాత మన గవర్నరుగారికి 5 లక్షల చిల్లర ఖర్చవుతున్నదని మనమీనాడు ఆగ్రహించిగాని, విమర్శచేసిగాని ప్రయోజనంలేదు. Part (A) States లో 10 మంది గవర్నరులున్నారు. వారి ఖర్చులకు సంబంధించిన వివరాలు—Madya Pradesh, Punjab, Assam గవర్నర్లనిమిత్తం ఖర్చువగైరాలు-సంపాదించి తగ్గించమని అడిగితే బాగుంటుందేమో అనుకుంటాను. నాకు తెలిసినంతవరకు U. P. లో గాని, బెంగాలులో గాని, అస్సాములో గాని, ఖర్చు యింత తక్కువగా వున్నదని నేను అనుకోను.

ఇంతకంటె ఎక్కువగా ఉన్నది. కావాలంటే చూడండి. ఇతర ప్రాంతములలో కూడ ఇంతకంటె తక్కువగా ఉందిఅని నాకు కనుపించలేదు. ఏమైనప్పటికిన్ని ఈ విషయం కొంతవరకు ప్రెసిడెంటుగారుకూడా చూస్తూ ఉంటారు. వారియొక్క అనుమతిలేనిదే ఏ మార్పులు చేయడానికి వీలులేదు అనే సంగతి మీకు తెలుసు. ఏ చిన్నపని అయినప్పటికికూడా అక్కడ ఢిల్లీలో Home Ministry, ప్రెసిడెంటు, వాండ్లందరుకూడ గమనించే ఈ రాష్ట్రీ గవర్నరుకు ఇంత ఖర్చు అయితే బాగుంటుంది అని చెప్పుతూ ఉంటారు. ఇక్కడనుంచి సలహాలు పంపించడమే గాకుండా వారుకూడా పరిశీలనచేస్తూ ఉంటారు. అందువల్ల ఇక్కడ నాకు తెలిసినంతవరకు ఆంధ్రగవర్నరుకు ఎక్కువ ఖర్చుపెట్టుతున్నారని నేను అనుకోటం లేదు. అదీగాక వారు తనకువచ్చే జీతంలో 15 వందల రూపాయలు తగ్గించుకొన్నందులకు నేను అభినందనలు తెలుపుతూ ఉన్నాను. నిజంగా అది చిన్నవిషయం కాదు. 15 వందలరూపాయలు తనకువచ్చే జీతంలోనుంచి తగ్గించుకోవడం అభినందించవలసిన విషయం. డబ్బు ఎవరికీ చేదుకాదు అనే విషయం మనం గుర్తించాలి. నూరు రూపాయల కోత కాదు, 15 వందల రూపాయలకోత. ఆయన స్వయంగా ఈతగ్గింపు చేసుకొన్నందుకు మీరుకూడా అభినందిస్తారని నేను ఆశిస్తూ ఉన్నాను. ఆ మాట, శ్రీ వెంకటేశ్వర్లు గారో లేక శ్రీ సుందరయ్యగారో గవర్నరుగారు జీతం తగ్గించుకొన్నందుకు మేము సంతోషించుచున్నామని, చెప్పిఉంటే, బాగుండేదేమోకూడానని అనుకొంటున్నాను. ఇక 8,800 రూపాయలు discretionary grants కు కేటాయించిన విషయం ఉంది. 'అది ఎందుకు ? అనవసరం, మీరంతాకూడా ఖర్చు తగ్గించవలెనని ప్రయత్నంచేస్తున్నారే, ఈ గవర్నరుగారికి 8,800 రూపాయలు మీరు తగ్గించకూడదా' అనేటటువంటి విమర్శవచ్చింది. 8,800రూపాయలనుగురించి విమర్శించడం నిజంగా నాకు చాల ఆశ్చర్యంగా ఉంది. ఇపుడే నాకు తెలిసింది, 8,800

[Sri B. Gopala Reddi 25th July 1955]

రూప్యాయలేనా అని అనిపిస్తున్నది. ఇతరప్రాంతములలో ఎంతెంత ఉందో చూడండి. బొంబాయిలో 25 వేల రూపాయలు ఉంది. Budget లో చూచి మీరు ఆక్షేపణచేసినతరువాత Bombay Budget తీసుకొనివచ్చి చూచినాను. West Bengal లులో 20 వేలు ఉంది. Composite Madras Stateలో ఇంతకుముందు 25 వేలు ఉంది. ఇప్పుడుకూడ 25 వేలే ఉంది. అట్లే ఒరిస్సాకుకూడ 20 వేలు ఉంది. మధ్య ప్రదేశంలో 15 వేలు ఉంది. ఉత్తరప్రదేశంలో 12 వేలు ఉన్నది. గవర్నరు, ఇంకా మంత్రులు ఇచ్చేటటువంటి discretionary grants ఉన్నవి. ఆంధ్రలో రు. 8800 మాత్రమే గవర్నరుగారికి discretionary grants కు గాను కేటాయించాము. దానిని ఆయన ఏమైనాదుర్వినియోగం చేశారో అనే విషయం గుర్తించండి. మన ఆంధ్రదేశంలో అనేక సంస్థలకు పోయినపుడు అక్కడ వందరూపాయలు, ఇక్కడ 25 రూపాయలు చొప్పున విరాళాలు ఇచ్చినారు. 8800 రూపాయలకుగాను అయినటువంటి ఖర్చుకూడ మాదగ్గరఉంది. ఏ ఏ సంస్థకు ఎంతెంత ఇచ్చినారో వివరాలు ఉన్నాయి. రూ. 150,160,120 ఈ మాదిరిగా ఆయన కొన్ని కొన్ని orphanages కు, ఇతర సంస్థలకు ఇచ్చిన మొత్తం అంతాకూడ ఇక్కడ ఉన్నది. 8800 రూపాయలు ఆంధ్రగవర్నరు జిల్లాలలో తిరుగుతూ ఉన్నప్పుడు కొన్ని సంస్థలకు విరాళాలు ఇవ్వడం అనేది పెద్దవిషయం కాదు. ఇతర ప్రాంతములలో ఏమాదిరి ఇచ్చినారో నేను ఇప్పుడు మీకు లెక్కలు చెప్పాను. ఇంకొక విషయం. ఇతర రాష్ట్రము లన్నిటిలోకూడ మంత్రులకు discretionary grants ఉన్నాయి. Chief Minister కే కాదు, ఇతర మంత్రులకుకూడా ఉన్నాయి. ఆంధ్రదేశంలోగాని, మద్రాసులోగాని మంత్రులకు discretionary grants లేవు. మధ్య ప్రదేశంలో మంత్రులకు discretionary grants గారు. 31వేలు ఉన్నది. ఒరిస్సాలో ఒక్క Chief Minister గారికే 42 వేలు ఉన్నది. ఇంకొక మంత్రికి 44 వేలున్నది. Finance Minister కు 8 వేలు ఉన్నది. Revenue Minister కు 8 వేలు ఉన్నది. Industries Minister కు 6 వేలు ఉన్నది. Deputy Minister for Health కు 4 వేలు ఉన్నది. Deputy Ministers కు కూడ అక్కడ discretionary grants ఉన్నవి. ఏ orphanage కో, ఏస్కూలుకో పోయినపుడు, అక్కడివారు విన్నపంచేసుకొన్నప్పుడు ఇవ్వడానికిగాను ఒక్క ఒరిస్సాలో మంత్రులకు discretionary grants క్రింద రు. 46 వేలు ఉంది. ఇంకా బీహారులో రు. 190 వేలు discretionary grants క్రింద మంత్రులకు ఉంది. ఉత్తరప్రదేశంలో 25 వేలు ఉంది. ఈ మాదిరిగ అక్కడ మంత్రులకు, గవర్నరులకు discretionary

grants ఉన్నపుడు మన ఆంధ్రగవర్నరుకు, 15 వందల రూపాయలు తన జీతంలో నుంచి తగ్గించుకొన్నటువంటి ఆయనకు, రు. 8800 చేతికిచ్చి మీరు జిల్లాలలో ఎక్కడైనా కావలెనన్నపుడు, మీ ఇష్టంవచ్చినట్లుగా విరాళాలీయవచ్చునని చెప్పడంలో అసమంజసమైన దేదీలేదు. అయితే ఈ grants కు కూడా audit వుంది. వారు ఇష్టంవచ్చినట్లు ఖర్చుపెట్టుటకు వీలులేదు. ఆయన లెక్కలు చూపిస్తూ 8800 రూపాయలు విరాళాలు ఇచ్చినారంటే దానిని ఆక్షేపణచేయడం న్యాయం కాదేమోనని, అది అంత సమంజసంగా లేదేమోఅనికూడ అనిపిస్తున్నది. దానిని శ్రీ వెంకటేశ్వర్లుగారు శ్రీ సుందరయ్యగారుకూడ పునరాలోచన చేస్తారని ఆశిస్తున్నాను. ఇది పెద్ద మొత్తంకాదు. ఇది దుర్వినియోగం అయ్యే విషయం కాదు.

SRI P. SUNDARAYYA :—మిగిలిన మొత్తాలను వారు తగ్గించుకునే దానికి తయారు అయితే రు. 8800 ఇచ్చేదానికి ఎవరికి ఏమి అభ్యంతరం లేదు.

THE HON. SRI B. GOPALA REDDI :—ఏ మొత్తాలైనా ఇతర ప్రాంతములలో ఉన్నటువంటి గవర్నరులతోపాటుగా ఉండాలి. ఇంతకుముందు నుంచీ జరుగుతూ ఉన్నటువంటి విషయాలు అన్ని మనస్సులో పెట్టుకొని, ఆంధ్ర గవర్నరు దుర్వినియోగం చేస్తున్నారు అన్నటువంటి విషయం చెప్పినపుడు మనంఏదైనా చేయడానికి వీలుంటుంది. ఇతర రాష్ట్రములలోని గవర్నరులు నైనిటాలులో ఉంచటం, లేక డార్జిలింగులో ఉంచటం వంటివి అన్నికూడ నాకు కొంతవరకు తెలుసును. బొంబాయిగవర్నరుగారు, బొంబాయిలో ఉంటారు, పూనాలో ఉంటారు, మహాబలేశ్వరంలో ఉంటారు.

SRI P. SUNDARAYYA :—మన గవర్నరు అట్టివాటినంతా తగ్గించుకొని, ఎందుకు ఆదర్శప్రాయులుగాకూడదు? ఆదర్శప్రాయంగా ఉండి ప్రపంచపాగడ్తలు పొందవచ్చుగాక.

THE HON. SRI B. GOPALA REDDI :—అందుకోసమే 15 వందల రూపాయలు తగ్గించుకొన్నారు. అయితే ఎవరు ఆ ఆదర్శాన్ని అనుసరించి, అనుకరించింది ఎక్కడ వినబడలేదు. ఇంకా అట్టే ఆదర్శప్రాయంగా ఉండడంవల్ల ఇతరులందరుకూడా రారేమో అని మనగవర్నరుగారు అక్కడ నిలిపినారో, ఏమో అని అనుకోవలసి ఉంది.

సుందరయ్యగారు మంత్రుల ఇండ్లవిషయం చెప్పినారు. గవర్నమెంటు భవనాలమీద నేకాకుండా ప్రయివేటు buildings మీద ఎక్కువఖర్చుపెట్టుతున్నారనేటటువంటి విషయం మీకుకూడా తెలుసును. ఎక్కువ ఖర్చుపెట్టవలసి వస్తున్నదే

అనే విచారం మాకుకూడ ఉన్నది. ప్రైవేటు houses మనం requisition చేసి తీసుకొన్నాం. కాని ఈనాడు ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితులలో, మంత్రులు వాండ్లు కుటుంబములతో ఇక్కడ ఉండుటకు, వాండ్లకు కనీస సౌకర్యములు కలుగచేయవలసిన బాధ్యతకూడ గవర్నమెంటు మీద ఉంది. ఎక్కడికో తీసుకొనివచ్చి, మీ ఇష్టం, మీరు ఎక్కడైనా ఉండండి. ఏదో మీరు ఆంధ్ర lodge లో ఉండండి అని చెప్పడానికి కాకుండా, కొన్ని కొన్ని houses requisition చేయాల్సి వచ్చింది. ఆ houses ను కొంతవరకు సరి అయినటువంటి రూపములో పెట్టి 'మీరు కాపురంచేయండి, అక్కడనుంచి వ్యవహారం జరిపించండి,' అని మనం చెప్పవలసిన అవసరం ఉన్నది. అందువల్ల కొంత ఎక్కువ ఖర్చుపెట్టుతున్నాము. పెట్టుతున్నామనే విచారం మీతోపాటు మాకుకూడా ఉన్నది. వేరే గత్యంతరం లేనందువల్ల వాటిని సరియైన రూపంలో పెట్టవలసిన అవసరం ఏర్పడుతుందనికూడ నేను చెప్పుతున్నాను.

SRI P. SUNDARAYYA :— ఆ ఇండ్లను ఎందుకు acquire చేయకూడదు ?

THE HON. SRI B. GOPALA REDDI :-Requisition చేసినాము. అప్పుడుకూడా విమర్శలు రావచ్చు. దుర్మార్గులైనటువంటి ఈ మంత్రులు దీనిని అంతాకూడా చేస్తున్నారు, ఇండ్లు కట్టుకొనినవారు లక్షణంగా ఉండడం మీకు ఇష్టంలేదు. వాండ్ల ఇండ్లను మీరు acquire చేస్తున్నారు, లేక requisition చేస్తున్నారు అని అంటారు. Acquire చేయడం అంటే సులభమైన విషయం కాదు. Acquire చేసినపుడు, ఆ భవనంయొక్క ఖరీదు ఎంత అవుతుందో, ఇంటి యజమాని ఎంత కోరుతాడో మనకు తెలియదు. దానినిగురించి కోర్టులోజరిగే వ్యవహారాలు అన్నీ చేసుకుంటూ కూర్చోనవలసిరావచ్చును.

తరువాత జీతాల విషయంలోకూడా సుందరయ్యగారు కొన్ని లెక్కలు చెప్పారు. ఆ లెక్కలప్రకారం హెచ్చుజీతములవాండ్లు ఆస్తే ఎక్కువగాలేరు. 1937 లో గాని, 1946 లో గాని Independence వచ్చుటకు ముందు ఉన్నటువంటిజీతాలు నాకు జ్ఞాపకం ఉన్నాయి.

అప్పుడు Chief Engineer లకు, D. P. I. లకు మూడువేలరూపాయలు జీతాలు ఇస్తూవచ్చారు. D. P. I. అంటే అప్పుడు I. E. S. వాండ్లు వస్తూఉండిరి. ఈనాడు మన D. P. I. గారికి 15 వందలు మొదలుకొని 18 వందలవరకు ఇస్తున్నాము. అట్లానే Chief Engineers ఇంతకుముందు మూడువేలు సంపాదిస్తూవచ్చారు. ఈనాడు శేషావతారంగారు ఉన్నారు. ఆయనకు 15 వందల రూపాయల

25th July 1955] [SRI B. Gopala Reddi]

జీతం వస్తున్నది. ఇంతకుముందు Chief Engineer లకు మూడువేలరూపాయలు ఉండినపుడు, ఇపుడు మన Chief Engineer కు 15 వందలనుంచి 18 వందల వరకు ఇస్తున్నాము. అట్లానే Chief Secretary లు, Board members లు మొదలైనవారంతాకూడ 3750 రూపాయీలు జీతాలు ఆనాడు సంపాదించుకుంటూ ఉండినారు. ఈనాడు అంతా తగ్గించుకుంటూ వస్తున్నాము. ఆమాదిరిగా Forest, Agriculture, మొదలైన departments లో All India Services వాండ్లు, ఉన్నప్పటి జీతాలకును ఇప్పటిజీతాలకును ఎంతో తేడా ఉంది. అప్పుడప్పుడు మన గవర్నరుగారు చెప్పతూ ఉంటారు ; "ఎప్పుడో Deputy Commissioner గ చిన్న ఉద్యోగస్తుడుగ ఉన్నపుడు నేను మిగిలించుకొన్నంత, ఈనాడు నేను గవర్నరుగ మిగిలించుకోలేక పోతున్నాను, ఆనాడు మాకు ఖర్చులుచాలా తక్కువగా ఉండినాయి, జీతాలు బాగా ఉండినాయి". అని కాని ప్రతి విషయంలోకూడ ఎంతో ఖర్చు ఎక్కువై పోతున్నది. ఆనాడు మిగిలినదానికన్న ఇప్పుడు ఎంతోతక్కువ మిగులుతున్నది ఇది నిజమైనటువంటి విషయం. ఆనాటికి, ఈనాటికి ఎంతో తేడా ఉంది. అందువల్ల ఈనాడు ఎక్కువ జీతాలు ఇస్తున్నారు అనుకోవడంవల్ల ప్రయోజనంలేదు. అందులో I. C. S. వాండ్లుకూడా తగ్గిపోతూ ఉన్నారు. దినదినానికి రిటైరై పోతూఉన్నారు. ఇపుడు I. A. S. వాండ్లకు 18 వందల రూపాయలు maximum, ఒకవేళ Chief secretary అయితే 2 వేల, 2 వందలో, ఎంతో ఉన్నది కాబోలు. ఇకపోతే senior I.A.S. scale వారు 18 వందల రూపాయలకుపైకి పోవడానికి వీలులేదు. ఇంతకుముందు మన District Judges అంతా రు. 1250 మొదలుకొని రు. 2250 వరకు పోతూ ఉండేవారు. ఈనాడు District Judge రు. 1000 లతో start అవుతారు. 13,14 వందలు అయ్యేటప్పటికి ఆయన retire అయిపోతున్నాడు. మనకలెక్టర్లు అంతా 8 వందలతో start అవుతున్నారు. ఇంతకు ముందంతాకూడా జిల్లాకలెక్టరుకు ఆరంభంలో రు. 1275/-జీతంఉండేది. అటువంటిది ఈ నాడు రు. 800/-లే. ఈ దినములలో కార్లుకూడ కొనుకోక్క లేనటువంటి, ఇంట్లో furniture పెట్టకోలేనటువంటి కలెక్టర్లుకూడ ఉంటున్నారు. ఎంతో అవస్థపడుతున్నారు. రు. 800/-లలో ఒకజిల్లా కలెక్టరు అనే హోదాను maintain చేసుకోలేకుండా పోతున్నారు.

డాక్టర్లు, లాయర్లు వీళ్లంతా ఎక్కువ సంపాదిస్తూండేటప్పుడు, 8 వందలు తీసుకొనే కలెక్టరుకు ఏమి మర్యాద ఉంటుంది? నేను ఈ 8 వందలు రూపాయలు చాలదనే అభిప్రాయపడుతున్నాను. వీరి విషయము Government of India కు వ్రాశాను; జిల్లా జడ్జికు మేము వెయ్యిరూపాయలు ఇస్తున్నాము,

SRI B. Gopala Reddi] [25th July 1955

కనుక కలెక్టర్లకుకూడ వెయ్యిరూపాయలు ఇవ్వాలి, 8 వందలుచాలదని Home Ministry వాళ్లకుకూడ వ్రాశాము. కాని, అన్నిరాష్ట్రములలోకూడ ఇదేవిధంగా ఇస్తున్నాము. వాళ్లను senior I.C.S. scale క్రింద పెట్టాము. ఇది మార్చడానికి వీలులేదు అనేటటువంటి మాట వారుచెప్పారు. ఇది మద్రాసులో ఉన్నప్పుడు జరిగింది. దానిమీద మేము, 8 వందలురూపాయలు ఉన్నటువంటి కలెక్టర్లకు కొన్ని concessions ఇచ్చాము. వెయ్యిరూపాయలలోపల జీతముఉంటే వారికి rent free quarters ఇస్తున్నాము ఇప్పుడు. ఇంకా వారికి కారుకు గాను, furniture కు గాను, వెయ్యిరూపాయలు grant ఇస్తున్నాము. అదీగాక ఒక డిప్యూటీ కలెక్టరైతే బస్సులో వెళ్లగలడుగాని, జిల్లాకలెక్టరు బస్సులో పోలేకుండా ఉన్నాడు. మన సంఘములోఉన్న పరిస్థితులనుబట్టి ఆ విధంగా చేయడానికి వీలులేదు. కాని, ఈ 8 వందలజీతముతో 10 వేలు, 12 వేలు పెట్టి ఒక కారుకొని ఏవిధంగా దానిని భరించగలడు ? పెద్ద ఉద్యోగస్థుల జీతాలు తగ్గించవలసిందని అంటున్నారేగాని, డాక్టర్లు, లాయర్లు, భూస్వాములు, Industrialists, మొదలగు వారి ఆదాయాన్ని లాభాలను తగ్గించకుండా, వీరిజీతాలు మాత్రం తగ్గించడం, అంత సమంజసంగా కన్పించదు. ఇంక కొద్దిసంవత్సరములలో Government service లోకి ఎవరురారు. బాగా చదువుకొన్నవాళ్లు, బుద్ధిమంతులు అందరు private business లోకి వెళ్లిపోతున్నారు.

SRI P. SUNDARAYYA :—భూస్వాములు, Industrialists, వీరి ఆదాయానికికూడ Taxation Committee పరిమితిపెట్టింది. పెద్ద ఉద్యోగస్థుల జీతాలు తగ్గించమంటే, ఇతరుల ఆదాయాన్ని పరిమితి పెట్టవద్దని కాదు. అదికూడ తగ్గించమనే.

THE HON. SRI B. GOPALA REDDI :—ఈ నాడు ఒక Assistant Engineer Contracting firm లోకి పోయినాడంటే, ఎక్కువ లాభము ఉంటుదనే. ఎవరైనాసరే D. Com లేక M. Com చదివి private business లో చేరినాడంటె, ఎక్కువ లాభము ఉంటుందనే. Burma Oil Company, Caltex Company, Imperial Tobacco Company, వీళ్లంతా పెద్దపెద్ద జీతాలిస్తున్నారు. Gazetted officers అనిపించుకొనేవాళ్లకంటె, వారికిఅక్కడ ఎక్కువ జీతాలిస్తున్నారు. B.A. (Chemistry) లేక B.Sc (Zoology) లోనో పాస్ అయిన అతనికి 5 వందలు, 6 వందలు జీతంఇచ్చి, అనేక concessions, well furnished house వంటివన్నీ ఇస్తారు. Imperial Tobacco Company లో కుర్రవాళ్లకు ఏ

విధంగా జీతాలుఇస్తున్నారో చూడండి. తెలివిగలవాళ్లంతా అటువంటి private business లోకి, వెళ్లిపోతున్నారు. Private business లో ఉద్యోగము కొరకకుండా ఉంటేనే, Government Service కు వస్తారు. ఉదాహరణకు నెల్లూరు District Educational Officer కు 18 తాలూకాలున్నాయి. విద్యా సంస్థలకు, లక్షలకొలది grant ఇస్తాడు అటు దర్శి నుంచి సూళ్లూరుపేటవరకు tour పోవలసియుంటుంది. కాని అతనికి ఇచ్చేది 230 రూపాయలు జీతము. పేరుకేమో gazetted officer. అదేవిధంగా District Registrar కు 230 రూపాయలు ఇస్తున్నాము. District Veterinary Officer కు కూడ 230 రూపాయలు జీతము ఇస్తున్నాము. నిజంగా ఈ జిల్లా ఆఫీసర్లకు ఈవిధమైన జీతాలివ్వడంలో మనం న్యాయంచేయడం లేదేమోనని నామటుకు నేను అనుకుంటాను. మీరు చెప్పిందికూడ ఒప్పుకొంటాను. 18 రూపాయలు, 30 రూపాయలు జీతము ఇచ్చేటటువంటి చిన్న ఉద్యోగస్థులకు ఎక్కువచేయమన్నారు. అది న్యాయమే. దీనితోపాటు ఈ District Officers విషయంలో కూడా మనం న్యాయంచేయడంలేదని అనుకొంటున్నాను. ఒక District Educational Officer కు 230 రూపాయలు జీతము ఇస్తున్నామంటే అది అతనికి ఎట్లు సరిపోతుంది ? అదేవిధంగా District Veterinary Officer కు 280 రూపాయలు ఇస్తున్నాము. అతని పనేమో కష్టంగా ఉంటుంది. Private practice ఏమి ఉండదు. జీతముమాత్రము చాలాతక్కువ. ఇటువంటి పరిస్థితులలో వీళ్లకు న్యాయం కలుగజేయలేకుండా ఉన్నాము అనేది చాలా విచారకరంగాను, బాధగానుయున్నది. విధిలేనప్పుడు వాళ్ల కన్నీళ్లు కార్చడంతోపాటు మనంకూడ కన్నీళ్లు కార్చవలసియున్నది.

ఆఫీసుల విషయంలోమాత్రము ఒకరు మద్రాసులో ఉన్న ఆఫీసులు హైదరాబాదులో పెట్టాలంటే, హైదరాబాదులో పెట్టడానికి వీలులేకపోతె మద్రాసులోనే ఉంచవలసిందని కాశీశ్వరరావుగారన్నారు. ఇంకొకరు, బెజవాడలో ఒక ఆఫీసు, గుంటూరులో ఒక ఆఫీసు, నెల్లూరులో ఒక ఆఫీసు పెడితే మంచిదని అన్నారు. ఈసలహాలన్నీ నిజంగా చాలా sincere గా చెప్పినటువంటివే. హైదరాబాదులో ఆఫీసులుపెట్టితే మంచిదే. విశాలాంధ్రకు ఇది పునాదిగా కూడ ఉంటుందని పద్మనాభరాజుగారు చెప్పారు. నిజంగా ఈ సలహా తృణీకరించడానికి వీలులేదు. అటులనే కాశీశ్వరరావుగారు, పెడితే హైదరాబాదులో పెట్టండి ఈ ఆఫీసులు, లేకపోతే విశాలాంధ్ర సమస్య పరిష్కారం అయ్యేవరకు మద్రాసులోనే ఉంచండి, ఈలోపల అక్కడికి ఇక్కడికి మార్చడ మెందుకని అన్నారు. ఇంకొకరు రాజధాని

SRI B. Gopala Reddi] [25th July 1955

వేరేచోట ఉండినప్పుడు ఈ ఆఫీసులు ఎందుకు మద్రాసులో పెట్టడం, వాటినికూడ మన ప్రాంతానికి మార్చుకొంటామని అన్నారు. నిజంగా ఇవి మద్రాసులో ఉండాలని ఎవరికి ఉద్దేశంలేదు. అయితే కేవలం ఆఫీసులకే accommodation కావలసింది కాకుండా, residential accommodation కూడ కావలసియుంటుంది. ఈ ఆఫీసుల్లో ఎంతెంతమంది ఉన్నారో లెక్కలుగూడ ఉన్నాయి. ఈ ఆఫీసులను మన ప్రాంతములో ఎక్కడికి తరలించడమా అని మొదటనుంచి ప్రభుత్వము ఆలోచిస్తున్నది. కాని ఏ ఒక్క పట్టణములోను సరియైనటువంటి residential accommodation దొరకదుఅనే విశ్వసంతోనే బహుశ ఇంతవరకు వాటిని తీసుకుని రాలేదు. కాని క్రమేణ తీసుకొని వస్తున్నాము. మొన్ననే Chief Engineer, Highways వాళ్లు వచ్చేశారు. Radio Engineer Office కూడ వచ్చింది. అట్లాగే క్రమేణా ఇతర ఆఫీసులనుకూడ తీసుకురావడానికి వీలుంటుందేమో చూస్తాము. ప్రస్తుతము మద్రాసులో ఈ ఆఫీసులకు rents క్రింద ఎంతో ఇస్తున్నాము. అక్కడ ఇంత బాడుగలుపెట్టి వాటిని ఉంచడానికి ఎవరికి ఇష్టంలేదు. మొన్న D. P. I. Office కు, నేను పట్టాభిరామరావుగారు పోయి చూచినాము. ఆ ఆఫీసు ఉండే బంగాళాకు 12 వందలు, 13 వందలు rent ఇస్తున్నారు. ఇంత చిన్న బంగళాకు 12 వందలు, 13 వందలు ఇచ్చేదానికన్నా, ఇంకెక్కడైనా దీనిని పెట్టుకుంటె బాగుంటుందేమో నని అనుకొన్నాను. అయితే ఆ ఆఫీసులో దాదాపు 2 వందలు, 3 వందలు సిబ్బంది ఉన్నది. వారికి వెంటనే ఇళ్లు కలుగజేయడం అనేది సాధ్యమైనటువంటి విషయం కాదు. ఎట్లాగో వీటిని ఆంధ్రదేశములోకి తీసుకుంటె బాగుంటుందనే మా ఉద్దేశము, అందరి ఉద్దేశంకూడాను. అంతేగాని అక్కడ ఒక tonic కోసమై అక్కడికి పోయివస్తామనే మాటకాదు. Tonic కావలసినవాళ్లు దానికోసమే పోతారు. అంతేగాని ఆఫీసులకోసమని పోవలసిన అవసరం లేదు.

ఇక corruption విషయమై మొదటినుంచి చెపతున్నారు. శాసనసభ పుట్టినప్పటినుంచి, 1920 నుంచి నాకు తెలుసును. Corruption ఉండాలని ఎవరు కోరడంలేదు. ఉద్యోగస్థులుగాని, మంత్రులుగాని, శాసనసభ్యులుగాని corruption ఉండాలని ఎవరు చెప్పరు. కాని కొన్ని మానవదౌర్బల్యాలు మన సంఘములో ఉన్నాయి. వాళ్లందరిని ఒకేసారి సంస్కరించి ఆదర్శప్రాయులుగా చేయడమనేది సాధ్యంకాదు. ఆ విధంగా అనుకోవడం తరువాత నిస్పృహచెందడంకూడ మంచిది కాదేమో ననుకొంటాము. సంఘములో కొన్ని దౌర్బల్యాలున్నాయి. వాటినిగురించి హర్షించడంలేదు. వాటిని condone చేయడంలేదు. కాని వారిని ఒకేమాటు

హరిశ్చంద్రులను చేస్తామని అనుకోడానికికూడ వీలులేదు. అయినా వాటిని తగ్గించడానికి ప్రభుత్వముప్రయత్నం చేస్తూనేఉంది. వీటికి Departmental enquiries ఉన్నాయి. రుజువులయిన కేసులలో punish చేస్తున్నారు. corruption కోసమై ఒక కమిటీ వేయండి అని అంటున్నారు. ఉద్యోగస్థులలో ఉన్న corruption కోసం ఇదివరకే జిల్లా జడ్జిగ్రేడులో ఒక ఆఫీసరు ఉన్నాడు. అతను ఇటువంటి కేసులు విచారించి శిక్షవిధిస్తూ ఉంటాడు. వీటినిగురించి, 6 నెలలకొకమారో 3 నెలలకొకమారో, ఇంతమందిని dismiss చేశాము, ఇంతమందిని suspend చేశామని, Press Communique కూడ issue చేస్తూఉంటారు. ఈ Corruption ను అరికట్టడానికి ప్రతివారు శ్రద్ధతీసుకొంటున్నారు. కాని ఇది కొన్ని వేలమంది ఉద్యోగస్థులకు, చాలా ఆఫీసులకు సంబంధించినది కాబట్టి ప్రతిది తెలుసుకోవడానికి వీలులేదు. ఎక్కడో రహస్యంగా జరుగుతూ ఉంటాయి. వాటిని రుజువుచేయడానికి వీలులేదు. అటువంటిచోట్ల ఏమి చేయడానికి కాదు. రుజువు కానిదే punish చేయడానికి వీలులేదు. దీనికి కొన్ని నిబంధనలు పెట్టారు. అవి ఉండడం నిజంగా మంచిదే అనిపిస్తుంది. మేము కాంగ్రెసువాళ్లము. మాకు ఇతడు వ్యతిరేకంగా ఉన్నాడనిచెప్పి అతనిని dismiss చేయడానికి వీలులేదు. ఎవరైనా suspend గాని, dismiss గాని చేయదలచుకొంటె, "Show cause why you should not be punished for the following charges" అని అతని explanation తీసుకొని, సరిగా విచారణచేసి, తప్పు ఋజువు అయితే punish చేస్తే మంచిది. లేకపోతె నవాబులను మాదిరి ఇష్టం వచ్చినట్లు నిన్ను dismiss చేశాను, నిన్ను suspend చేశాను అని చేయడం సరికాదు. నవాబులంటె ఎవరికి ఏమి కోపము రాదనుకొంటాను. corruption విషయములో భేదాభిప్రాయాలుమాత్రము లేవు. అందరము కొంతవరకు public opinion ను rouse చేయవలసి వున్నది. లంచం తీసుకోవడము మంచిపనికాదు. లంచం ఇచ్చేవారు, పుచ్చుకొనేవారు సంఘానికి శత్రువులు అనే మాదిరి వాతావరణము కలిగించవలసిన అవసరమువున్నది. అట్లాచేసి వారిని మంచిదారిలోకి తీసుకొని రావటానికి ప్రయత్నించవలసిన అవసరమువున్నది. మన సంజీవరెడ్డిగారు చెప్పినట్లు యువకులు చాలమంది, కాలేజీలనుంచివచ్చినవారు, యూనివర్సిటీనుంచి వచ్చినవారు పనిచేస్తామనే దృక్పథములోనే వస్తున్నారు, కాని క్రమేణావారు అదృక్పథమునుంచి దిగజారిపోతారేమో తెలియదు. కాని వారు ప్రారంభించేటప్పుడుమాత్రం సదుద్దేశ్యముతోనే పని ప్రారంభిస్తారు. కాని సంఘములోని పరిస్థితులనుబట్టి కొంతమంది దిగజారిపోవచ్చును. కొంతమంది దిగజారకుండావుంటే వుండవచ్చు. ఇంకా పైకిపోయేవారుకూడా ఉండవచ్చును. ఏమైనప్పటికిని మనలో

ఎంత దౌర్బల్యము వున్నదో ఆ ఉద్యోగస్థులలో కూడా అంత దౌర్బల్యము వున్నది. మనంమాత్రం సత్యహరిశ్చంద్రులము అని, వారుమాత్రం దుర్మార్గులు అని చెప్పటానికి వీలుకాదు. బహుశ మనమే చాలావరకు దానికి కారణము అయివుంటాము. ఎవరో అక్కడవున్న భూస్వాములో, లేకపోతే దీనికి చెందిన వర్గమువారో, లేకపోతే యింకొక ఆఫీసరో, ఈ రూల్సుఅన్ని మార్చి మాకు సహాయ్యము చేయండి అని చెప్పి వారిని tempt చేస్తున్నందువల్ల Government servants కూడా tempt అయి పోతూ వుంటారు. ఏమైనప్పటికినీ, ఆ రోగమువున్నదని తెలుసు. ఈ రోగానికి నివారణమైన మందరము అన్వేషించాలి. కాని, మనము విచారణలేకుండా dismiss చేయటానికి వీలులేని పరిస్థితులు వుంటున్నవి.

ఇక తెలుగులో ప్రభుత్వ వ్యవహారములన్నీ జరపాలనే విషయము వున్నది. దానికి నేను చెప్పిన కారణాలు మీకు కొంతమందికి హాస్యాస్పదముగా వుండవచ్చు. ఒక typewriter లేదని, లేకపోతే shorthand లేదని, అనేమాట కాదు. ఇందులో మొదటినుంచి వస్తున్న సాంప్రదాయము ఒకటివున్నదని అనుకోండి పోనీ. ఆ సాంప్రదాయము ఒక్కసారిగా దిద్ది తెలుగులోకి మార్చాలంటే, ఇంతకుముందు అక్కడ పనిచేస్తున్నటువంటి, పాతవిధానాలకు అలవాటుపడినవారికి నష్టము కావచ్చు. ఈ నాడు తెలుగు చదువుకొని యూనివర్సిటీనుంచి వచ్చినవారు అందరు Public Service Commission ద్వారా వచ్చినప్పుడు తెలుగులోకి మార్చడానికి వీలు అవుతుందేమో గాని ఒక్కసారిగా పాతవారిని అందరిని, పరిపాలన వ్యవహారాలుఅన్ని తెలుగులోనే సాగించండి అంటే, వారికి కొంత కష్టముగా వుండవచ్చును. అందువల్ల దీనిని వెంటనేచేయండి అని చెప్పటం మంచిదికాదు. కాలము జరిగిన కొద్దీ, నెమ్మది నెమ్మదిగా, క్రమక్రమేణ, ఒకదాని తరువాత ఒకటి సరిదిద్దుకోవాలిగని, యీ వ్యవహారాలన్నీ ఒక్కసారిగా యీ వారములోగానే, ఈ డిసంబరులోగానే యిదంతా మీరు తెలుగులోకిమార్చివేయండి అని అంటే, అది ఎవ్వరికిగూడా సాధ్యమయ్యే పనికాదు. అది క్రమేణా చేసుకో వలసినపని, అని గుర్తించాలి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—1960 వ సంవత్సరం లోగా చేయవచ్చునండి.

An. hon. Member :—1960 కాకపోతే, 1970 లోపుగానైనా చేయవచ్చు.

THE HON. SRI B. GOPALA REDDI :—అంతేగదా. పది సంవత్సరాలలో యేమి మునిగిపోయింది ?

[25th July 1955]

SRI P. SUNDARAYYA:—1970 వ సంవత్సరములోగా చేయకపోతే, 2070 వ సంవత్సరములోనైనా చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—2070 వ సంవత్సరానికి అయ్యేపనులు, 2070 వ సంవత్సరమునకే అవుతాయి. ఈలోపుగా మనము ఎంత గగ్గోలు పెట్టినప్పటికినీ అవి కావు. జరిగేవి జరగవలసివున్నవి. కనుక మనము తొందరపడి వాటిని పదే పదే ముందుకు పెట్టితే, అవి సాధ్యే విషయాలు కావు. కాలాన్ని అనుసరించి జరుపుకోవలసివున్నది. కాని తొందరపడితే ప్రయోజనము లేదు.

తరువాత confidential files సంగతి ఒకటి చెప్పారు. వెంకటేశ్వర్లు గారికి ఈ files పెట్టినట్లయితే, ఏమినష్టమో తెలియడంలేదు. ఇవి వుంటే, ఉద్యోగస్థులకు ఏవిధంగానూ కష్టంలేదు. వారు వచ్చి బహుశ వెంకటేశ్వర్లదగ్గర చెప్పుకుంటున్నారు కాబోలు. బహుశ యీ ఉద్యోగస్థులు వచ్చి వారి ప్రక్కన కూర్చుని ఈ విధముగా కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు వారిమీద యీ confidential files లో వ్రాస్తున్నారు, యివి తీసివేయించండి, మీరు యీ విషయం ఎసంబ్లీలో ఉపన్యాసాలు యిచ్చి, యీ files ను లేకుండా చేయండి అని వారితో ఊదుతూవుంటారేమో గాబోలు, ఆ సంగతి నాకు తెలియదు. కాని నాకు తెలిసినంత మటుకు యివి తీసివేయటానికి వీలువుండదని నా అభిప్రాయము. ఇప్పుడు కాంగ్రెసు పార్టీ ఆఫీసులోగాని, కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులోగాని ఎవరోఒకరు, అక్కడవున్న ప్రెసిడెంటో, శెక్రటరీయో గుమాస్తాలనుగురించి, వారియొక్క మంచి చెడ్డలు వ్రాస్తూవుంటాడు. అదిగాక ఒక ఆఫీసులో ఒక ఉద్యోగి 20 ఏండ్లుగా పనిచేస్తూ వుంటున్నాడనుకోండి. 20 ఏండ్లు అయినతరువాత అతనికి ప్రమోషను యివ్వవలసిన టైము వచ్చిందనుకోండి. ఈ ఇరవై ఏండ్లుగా ఆఫీసుకువచ్చి పనిచేసిన కలెక్టరుగాని, ఇంజనీరుగాని D.F.O. గాని ఆగుమాస్తామీద చేదుగా ఒక్కరే వ్రాస్తే అంతపాటించకపోయినా, నలుగురు, అయిదుగురు ఆఫీసర్లు, వచ్చి, వారందరు అతను మంచివాడు అనో, లేక దుర్మార్గుడనో, లేక మంచివాడు కాదు అని వ్రాసి వెళ్లినట్లయితే, అప్పుడు యిరవై ఏండ్లు సర్వీసుచేసినను అతనికి promotion యిచ్చేటప్పుడు యీ files లో అతనిమీద రిమార్కు చూచి యివ్వవలసివుంటుంది. ఒక గుమాస్తానుగురించి మంచివాడు కాదు.—"ineffceient fellow" "slack in work," "he seems to be corrupt" అనే మాదిరి రిమార్కులు ఒక్కరే కాకుండా, నలుగురు, అయిదుగురాలోచించి ఒకేమాదిరిగా వ్రాస్తే నమ్మవలసివస్తుంది. నిజంగా ఆ గుమాస్తా మంచివాడు అయితే అందరు వ్రాయరు గదా! అతను చెడ్డవాడు, పనికిరాడు అని

25th July 1955] [Sri B. Gopala Reddi]

ఏ ఒక్కరో వ్రాసి, తక్కినవారు అతను మంచివాడు, పనిచేయగలిగినవాడు అని వ్రాస్తే, అప్పుడు వాటి నిజానిజములు విచారించటానికి వీలవుతుంది.

SRI PILLALAMARRI VENKATESWARLU:—Confidential file లో adverse remarks వ్రాసినప్పుడు, ఆ remarks ను అతనికి communicate చేసి, అతని explanation తీసుకొని, దానిమీద చర్య తీసుకొనవచ్చు గదా!

THE HON. SRI B. GOPALA REDDI:—ఎప్పటికీ అదివున్నది. ఏదైనా serious గా చెప్పినప్పుడు, అతని character ను గురించి ఆఫీసరు వ్రాసినప్పుడు, ఆ రిమార్కులు అతనికి వెంటనే communicate చేయబడతాయి. లేకపోతే సాధారణముగా "He is lazy" "He is slack in work" "He appears to be sneaky" అనేవి, అతనికి అంత serious గా reflect కాకపోతే, అవి communicate చేయకపోవచ్చు. Serious remarks ఏవైనా వుండి, అప్పుడు అతనిమీద బాగా reflect అయ్యేటట్లయితే, communicate చేస్తారు. Explanation తీసుకొని దాన్ని confidential file లో వుంచుతారు. ఇంతేకాకుండా Government of India వారుఎవరినైనా ఒక I.C.S. Officer ను పంపమని కోరుతారు. అప్పుడు అతనియొక్క confidential file పంపమనిచెప్పి, దాన్నిబాగుగా పరిశీలించుతారు. ఏవైన మంచి రిమార్కులువుంటే తీసుకుంటారు. లేక ఏవైనా bad remarks వుంటే తీసుకోరు. అదేమాదిరిగా Service Commission వారుగూడా ఎవరికైనా appointment లో వున్నవారికి promotions యిచ్చేటప్పుడు, ఆ ప్రమోషను యివ్వవలసి వచ్చినవారి files తెప్పించుకొని, అవి చూచుకున్నతరువాత, వారికి తృప్తిగావుంటే సెలెక్టుచేసుకుంటారు. రికార్డుబాగా వుండకపోతే, సెలెక్టుచేసుకోరు. ప్రమోషనులు యిచ్చేటప్పుడు canfidential files ఆరునెలల కొకసారి పరిశీలించి, judge చేసుకుంటూ వుంటారు. యీ కారణాలవల్ల confidential files అవసరమేనని నేను అంటున్నాను. కాబట్టి యిటువంటి సందర్భాలు వున్నప్పుడు వెంకటేశ్వర్లుగారు యీ files ను వుంచటానికి ఎందుకు వ్యతిరేకులో నాకు అర్థము కావడంలేదు. ఇక్కడ అసెంబ్లీలోగూడా యీ files పెట్టుకోవడం మంచిదని శ్రీ తిమ్మారెడ్డిగారు చెప్పారు. కనుక ప్రతిఒక్క ఆఫీసులోగూడా యీ files వుంచడం మంచిదేనంటాను. ఒక గుమాస్తా indifferent గా వుంటాడని, ఒక్కరేకాకుండా, ఆ ఆఫీసుకు హెడ్ గావచ్చిన ప్రతి ఆఫీసరుగూడ ఆ విధంగా వ్రాస్తే, అప్పుడు వాళ్లు వ్రాసింది వాస్తవముగానే వుండవచ్చును. అంతేకాని యీ

confidential files వల్ల అతనికి ఏ విధంగానూ నష్టము లేదు. ప్రమోషన్ ఇచ్చే విషయములో ఈ files ఉండడం మంచిదేనంటాను. ఏదో serious remarks వుంటే తప్ప, యీ files వల్ల అతనికి లాభమేనని అంటాను. కాబట్టి యీ confidential files వల్ల ఎవరూ కూడా అట్టే బెంగపడవలసిన అవసరం లేదు.

ఇక స్థానిక సంస్థల సంగతిగురించి శ్రీ నాగిరెడ్డిగారు మాట్లాడారు. ఆ విషయములో ఒక దురభిప్రాయంమాత్రం వుంటున్నది. అది తొలగించటానికి ప్రయత్నం చేస్తున్నాను. ఏ పంచాయితిబోర్డు ప్రెసిడెంటు అయితే తీసివేయ బడ్డాడో, ఆయన రాజకీయ ఉద్దేశ్యాలతో తీసివేయబడలేదని అంటున్నాను. కావాలంటే యీ విషయములో ప్రశ్నపూర్వకంగా అడిగి సమాధానము తెప్పించుకోవచ్చు. ఈ గడచిన ఆరునెలల్లో లేకపోతే గడచిన 12 మాసములలో ఎంతమంది ప్రెసిడెంట్లను తీసివేశారు అని అడగండి. అందులో Communist Party వారు ఎందరు కమ్యూనిస్టులు కాని వారు ఎంతమంది వున్నారని అడగండి నాకు తెలిసినంతమటుకు Inspectors of Local Boards గాని, మంత్రిగాని పార్టీ కార్పణ్యములు పెట్టుకొని తీసివేయలేదు. అది కేవలం కమ్యూనిస్టుపార్టివారికోసము చేయడములేదు. అతనిమీద ఏదో తప్పువుంటే తప్ప, లేక అతనుదు ర్మార్గాలకు అలవాటు పడినవాడు అయితే తప్ప, అట్టి కారణములు ఏవీలేకుండా అతనిని తీసివేయడం వుండదు. ఆ ప్రెసిడెంటు ఏ పార్టికిచెందినవాడు అయినప్పటికినీ, అతనిమీద ఉదాసీనంగా వుందాము అనేమాటలేదు.

THE HON SRI. A. B. NAGESWARA RAO :—ఈ విషయములో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఒక short notice question యిచ్చారు. రేపో ఎల్లుండో దానికి సమాదానము వస్తుంది.

THE HON SRI. B. GOPALA REDDI :— కావాలంటే, చూడండి. కేవలం అది కమ్యూనిస్టుపార్టివల్ల జరిగినవిషయంకాదు. కమ్యూనిస్టు పార్టివారు మద్రాసు రాష్ట్రంలో District Board President గా వున్నారు. మన రాష్ట్రంలో యింతకుముందు కాకినాడకు చేర్మనుగావున్నవారుగూడా కమ్యూనిస్టుపార్టికిచెందినవారే. అనేకమంది కాంగ్రెసుకు వ్యతిరేకులుగా వున్నప్పటికినీ వారిని తీసివేయలేదు. శ్రీ నాగిరెడ్డిగారికి యిటువంటి నోటీసురాలేదని చెప్పడమే దానికి ఒక పెద్ద తార్కాణము అని చెబుతున్నాను. ఆయన ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడుగావున్నాడు. అయినప్పటికి ఆయన తప్పు గూడా యేమిచేయలేదు.

అందువల్ల నోటీసు ఆయనకు రాలేదు. ఈ విషయము అందరికిగూడా చెబుతున్నాను. తప్పుచేసిన వారికే నోటీసులుయిస్తారు. అప్పుడు తప్పు ఋజువు అయితే తీసివేస్తారు. అంతేకాని వారుచెప్పినమాటలలో నే సత్యము వున్నదని మీరు అనుకోటానికి వీలు లేదు. Department విగా అనేకవిషయాలలో Deputy Inspectors, గాని పంచాయితీ ఆఫీసర్లుగాని చెప్పేవిషయములువుంటాయి కాబట్టి, అదిగూడా సభ్యులు గమనించాలని అంటున్నాను. ఈ ప్రభుత్వము క్రింద అనేక పంచాయితీలు వున్నవి. మంత్రులు ఆట్టే విమర్శనకు రాలేదు. నేను మద్రాసులో ఆర్థికమంత్రిగా అయిదు ఏండ్లు వుంటిని. ఆసమయములో యీడిమాండు చర్చకు వచ్చినప్పుడు నాకు జ్వరమువచ్చినట్టువుండేది. ఈడిమాండు చర్చకువచ్చినప్పుడు ఏరజాఖానో, ఏ సలామో, ఏ వెంకటేశ్వర్లో, నంబియారో మంత్రులనుగురించి విమర్శనచేస్తారని చాలా భయంగా వుండేది. మంత్రుల జీతాలవిషయం, వారుచేసే ఖర్చులు, యివన్నీ చర్చకు వస్తాయికాబట్టి, వారు యేమేమివిషయాలు బయటకు తెస్తారోనని భయంగా వుండేది. అటువంటివిమర్శ యీనాడు యీడిమాండుమీద రాలేదు. గనుక నాకు చాలా సంతోషముగా వున్నది. అయినప్పటికీ, యీప్రమేయం యికముందుఅయినా రావచ్చుననుకొంటాను.

An hon. Member ఏమైనావుంటే, విమర్శించవలసిందేగదా !

THE HON. SRI B. GOPALA REDDI :— Yes certainly. ఏదైనప్పటికీగూడా కొంతవరకూ యీడిమాండునుగురించినచర్చ సౌమ్యంగానే జరిగింది. ఏమాత్రము కోపముకలిగించే విషయాలుగాని, వాగ్వివాదాలు గాని రాలేదు. కాని మొత్తముమీద యీడిమాండుమీద ఏలాంటి cut motions లేకుండా, కోతలుకోయకుండా (laughter) అడుగున పడిపోకుండా జరిగింది. ఇందులో గవర్నరుకు సంబంధించిన విషయాలు వున్నవిగనుక, ఈవిధంగా అంటున్నాము. కేవలం గవర్నరుగారు వారిజీతాలలో కొంత వదులుకోవడమేకాకుండా, వారిస్వపరిపాలన, వారు ఆంధ్రదేశము విషయములో అయిదు ఆరు నెలలపాటు తీసుకున్న శ్రద్ధయింతఅంత అనిచెప్పటానికి వీలులేదు. వారు ఆంధ్రదేశము ఏవిధంగానైనా ముందుకురావాలని, ఎంతో శ్రద్ధవహించి, Government of India వారితో, ప్రాజెక్టులవిషయంలోను, యింకా అవసరమైన సంప్రదింపులు అన్నీ జరిపి, వారికి చెప్పవలసినరీతిగా చెప్పి మనకు వారు ఎంతో సహాయము చేస్తున్నందులకు వారికి నాధన్యవాదాలు అర్పిస్తూ నాసంతోషమును అందజేస్తున్నాను. వారు నిజంగా మన ఆంధ్రదేశము ఎట్లాగైనా వృద్ధికిరావాలనే వుద్దేశ్యముతో, అనేకవిషయాలలో అంటే నందికొండవిషయములోగాని, తుంగభద్ర, మాచ్‌ఖండు విషయముగాని

[SRI B. Gopala Reddi] [25th July 1955

చాలా కష్టపడి పనిచేస్తున్నారు. మనదేశములో ప్రాజెక్టులు అన్నీ పూర్తి అయి దేశములోవున్న క్షామం ఎప్పుడుపోతుందా అని కుతూహలముగావారు నిజంగా ప్రయత్నిస్తున్నారు. గనుక వారికి నాధన్యవాదాలు చెప్పడం మంచిదని అనుకుంటున్నాను. కాబట్టి సోదరసభ్యులు, కోతతీర్మానములు యిచ్చినవారు, ఉపసంహరించుకొని, యీ డిమాండును అంగీకరించమని కోరుతున్నాను.

SRI P. SUNDARAYYA :— అనుమతి లేకుండా charged item క్రింద బడ్జెలులో కొన్ని అంచనాలు చూపించారని అన్నాను. వాటినిగురించి యేమి చెబుతారు?

5-30 p. m.

THE HON SRI. B. GOPALA REDDI :—ఇది ఈ సంవత్సరమునకు సంబంధించినది కాదు—1955-56 సంవత్సరమునకు సంబంధించినది కాదు. కాదంటే మళ్లీ ప్రశ్న వేయవద్దు నాకు తెలిసినంతవరకు. ఈ సంవత్సరానికి సంబంధించినంత వరకు అధ్యక్షుని అనుమతిలేకుండా ఏమీ జరుగలేదు. పోయిన సంవత్సరము ఒకవేళ జరిగివుంటేకూడా టైములోపలనే ప్రెసిడెంటు అనుమతితీసుకున్నారు. మనము రాజభవనముగా ఒక ఎగ్జిక్యూటివు ఇంజనీరు ఇంటిని ఏర్పాటుచేసినాము. అది జరిగినటువంటి పరిస్థితులుకూడా మనము మరచిపోవడానికి వీల్లేదు. అన్ని రాష్ట్ర గవర్నర్లు ఏమాదిరి భవనాల్లో నివసిస్తున్నారో నాకుతెలుసు. అటువంటిది ఎగ్జిక్యూటివు ఇంజనీరు ఇంటిలో గవర్నరును తీసుకువచ్చి పెట్టి, ఇదే రాజభవనము అనిచెప్పి మనము అక్కడ ఒకబోర్డును తగిలించినాము. దానికి తగినటువంటి ఖర్చు పెట్టాలి. అవసరమైన హంగులు అన్నీ చేకూర్చాలి. అసలు గవర్నరే వద్దనిఅంటే Constitution ప్రకారము amendment పెట్టుకొని, పార్లమెంటులో ఒకనిర్ణయముచేసి అమల్లో పెట్టుకోండి. కాని ఉన్నంతకాలం వారికి తగినటువంటి రాజమర్యాద ఇప్పించాలి, రాజవసతికూడా కలిగించాలి. ఎటువంటి సమయంలో ఈ ఖర్చులు చేసినారో గమనించాలి. దానికి టైములోపలనే, ఆ సంవత్సరములోపలే, ప్రెసిడెంటు అనుమతి తీసుకున్నారు. 1955-56 కు సంబంధించినంతవరకు అటువంటిదేనిదీ లేదని అనుకుంటాను. ఒకవేళ సుందరయ్యగారు అన్నది రైటు కావచ్చును. ఏమైనా సవరణ కావాలంటే మనము సరిచేసుకోవచ్చును. నాకు తెలిసినంతవరకు ఈ సమస్యకు సంబంధించినది అంతా ప్రెసిడెంటుకు సంబంధించినవిషయం. అందువల్ల ఆ విషయంలో అట్టే అభిప్రాయభేదాలు లేవు.

విగ్రహాలనుగురించి శ్రీ పద్మనాభరాజుగారు చెబితే నేను మొదటిపర్యాయమే వింటున్నాను. ఉపేక్షవహించబడి మట్టిలోవున్న విషయముఅనివారు చెబువిగ్రహముల

తున్నారు. నాకు ఇంతవరకు ఎటువంటి complaint రాలేదు. వారు చెబుతుంటే వింటున్నాను,ఆ విషయముగురించి కావాలంటే మిలిటరీసెక్రటరీనిగూడా కనుక్కొంటాను. వారు ఏమి జవాబుచెబుతారో తరువాత మీకు చెబుతాను. అది ఎవరికికూడా ఆగ్రహము కల్గించేది కాదు. అది పూజచేసుకు నేటటువంటి మందిరములోని ఒక విగ్రహము అని నాకు తెలిసింది. తుత్తునియలైన విగ్రహమును వాళ్లు తీసుకొనివచ్చి సిమెంటుచేసి అక్కడ పెట్టుకున్నారు. అది private property కాదు. అందరికి కనపడే ప్రదేశములోనే గౌరవముగా దానిని పెట్టినారుగాని మరెక్కడనో దానిని పెట్టలేదు.బహుశ అదిమట్టిలో పాతుకుపోయి నటువంటి విగ్రహమేకాని ఇంకొకరు పూజచేయుచున్న విగ్రహము కాదని తెలిసినది. అందువల్ల ఈ డిమాండును కోత లేకుండా ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

MR SPEAKER :—Now we come to voting on cut motions.

SRI P. SUNDARAYYA :—Cut motions Nos. 230, 240 and 247 may be put to vote.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—I am not withdrawing my cut motions.

Cut motions Nos. 229, 231, 232, 233, 234, 235, 237, 239, 241, 242, 243, and 246 were by leave of the House withdrawn.

MR. SPEAKER :—I shall now put cut motion No. 230 to the vote of the house. The question is :

"To reduce the allotment of Rs. 67,12,600
for Heads of States, Ministers and Head-
quarters Staff by ... ... Rs. 8,800

గవర్నరుపదవిమీద ఆయన కార్యకలాపాలమీద గృహసిబ్బందిమీద ప్రయాణపు ఖర్చులమీద రాజభవనపు ఖర్చులక్రింద చాలా అధికంగా అనవసరంగా ఖర్చు అవుతూ ఉంది కాన

The motion was declared lost. Sri P. Sundarayya demanded a poll.

MR. SPEAKER :—Do you want a poll to be taken.

SRI P. SUNDARAYYA :—Yes, this is an important demand.

MR. SPEAKER :—I have got discretion under the rules to take the division by asking all members who are in favour

of the motion to stand up, not block by block, but in the whole House, and similarly also with regard to "Noes".

SRI P. SUNDARAYYA :—We shall follow here the practice followed in Parliament. There, a division is disallowed only when it is moved as a dilatory motion. Since we are not moving here as a dilatory motion and since this is an important Demand I want a division to be taken.

MR. SPEAKER :—The rules give discretion to the Speaker in regard to division. But to respect your wishes I am following what you want. The rule says :

"Votes on a question may be taken by voices or division, and shall be taken by division if any member so proposes and another seconds it. The Speaker shall determine the method of taking votes by division."

Still, to respect your wishes I am following what you want.

A division was taken and the House divided thus:

*Ayes.*

1. Sri P. Sundarayya.
2. ,, Pillalamarri Venkateswarlu.
3. ,, S. Vemayya.
4. ,, G. Yellamanda Reddi.
5. ,, B. Sankaraiah.
6. ,, G. Nageswara Rao.
7. ,, V. Visweswara Rao.
8. ,, G. Bussanna.
9. ,, S. Seetharamayya.
10. ,, Mahammed Tahseel.
11. ,, M. Nagi Reddi.
12. ,, G. Ramunaidu.
13. ,, K. V. S. Padmanabha Raju.

Mr. SPEAKER] [25th July 1955

14. Sri B. Adinarayana.
15. ,, G. Suryanarayana.
16. ,, M. Satyanarayana Raju.
17. ,, C. V. Somayajulu.
18. ,, A. Yeruku Naidu.
19. ,, Vavilala Gopalakrishnayya.

*Noes.*

1. The Hon. Sri B. Gopala Reddi.
2. ,, N. Sanjeeva Reddi.
3. ,, K. Chandramouli.
4. ,, K. Venkata Rao.
5. Srimathi Ammanna Raja.
6. ,, Rukmani Devi.
7. Sri K. Subba Rao.
8. ,, E. Ayyapu Reddi.
9. ,, G. Bapaiah.
10. ,, Alluri Bapineedu.
11. ,, Sri P. Bapayya.
12. The Hon. Sri D. Sanjivayya.
13. ,, A. B. Nageswara Rao.
14. Sri S. Brahmayya.
15. ,, J. Chandramouli.
16. ,, N. Chenchurama Naidu.
17. ,, Chitambara Reddi.
18. ,, Marupilla Chitti *alias* Appalaswamy.
19. ,, M. Doraikannu.
20. ,, T. Gopalakrishnayya.
21. ,, S. B. P. Pattabhirama Rao.
22. ,, Rajah of Challapalli.
23. ,, P. Gunnayya.

25th July 1955] [Mr. Speaker]

24. Sri P. Kodandaramayya.
25. ,, D. Kondiah Chowdary.
26. ,, M. Koti Reddi.
27. ,, S. K. V. Krishnavataram.
28. ,, Raja V. V. Krishnam Raja Bahadur.
29. ,, L. Lakshmana Dass.
30. ,, T. Lakshminarayana Reddi.
31. ,, Mahaboob Ali Khan.
32. ,, Ch. S. R. V. P. Murthy Raju.
33. ,, E. Nagayya.
34. ,, Sri S. Narayanappa.
35. ,, G. Paramdhamayya.
36. ,, D. Perumallu.
37. ,, M. Potha Raju.
38. ,, K. Punnayya.
39. ,, M. Pydayya Naidu.
40. ,, P. Rajagopala Naidu.
41. ,, B. Rajayya.
42. ,, Rajaram.
43. ,, D. Ramabrahmam.
44. ,, T. Ramachandra Reddi.
45. ,, B. Ramakrishna Reddi.
46. ,, N. Ramulu.
47. ,, M. Rangayya.
48. ,, Sri Rathnam.
49. ,, K. Santhappa.
50. ,, A. Satyanarayanamurthy.
51. ,, Chowdari Satyanarayana.
52. ,, Bojja Appalaswamy.
53. ,, P. Anthony Reddi.
54. ,, Raja Sagi Suryanarayana Raju.

55. Sri P. Singarayya.
56. „ P. Sreeramulu.
57. „ A. C. Subba Reddi.
58. „ Shaik Moula Saheb.
59. „ C. Subbarayudu.
60. „ K. Shanmugam.
61. „ C. P. Thimma Reddi.
62. „ T. Veeraraghavulu.
63. „ N. Venkiah.
64. „ B. P. Sesha Reddi.
65. „ A. Venkatasubramaniam.
66. „ D. Venkataramana Reddi.
67. „ M. Venkata Raju.
68. „ P. Venkataravanappa.
69. „ G. Venkata Reddi.
70. „ K. Venkataratnam.
71. „ A. Lakshmunaidu.
72. „ T. N. Venkatasubba Reddi.
73. „ M. Matcharaju.
74. „ Vijaya Bhaskara Reddi.
75. „ R. B. Ramakrishna Raju.
76. „ C. V. Suryanarayana Raju.
77. „ S. Ranganatha Mudaliar.
78. „ G. Narasimha Murthi.

Ayes 19. Noes 78.

The motion was lost.

MR. SPEAKER :—I shall now put the cut motion No. 240 to the vote of the House : The question is ;

" To reduce the allotment of Rs. 67,12,600
for Heads of States, Ministers and
Headquarters Staff by ... ... ... Rs. 100

జిల్లాబోర్డు ఎన్నికలను గురించి, పంచాయితీబోర్డు ఎన్నికలను గురించి, పంచాయితీబోర్డు హక్కులను గురించి, పంచాయితీబోర్డులకు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు మధ్యన వస్తున్న విబేధాలనుగురించి చర్చించుటకు,

The motion was lost.

MR. SPEAKER :—I shall now put out motion No. 244 to the vote of the House :

The question is :

To reduce the allotment of Rs. 67,12,600
for Heads of States, Ministers and
Headquarters Staff by ... ... ... Rs. 100

ఈనాటి ప్రభుత్వ కార్యవర్గ సెక్రటేరియట్‌ను పునర్నిర్మించుటకు ఒక కమిటీనివేయవలెనని కోరుటకు

The motion was lost.

MR. SPEAKER :—I shall now put out motion No. 245 to the vote of the House. The question is :

To reduce the allotment of Rs. 67, 12, 600
for Heads of States, Ministers and
Headquarters Staff by ... ... ... Rs. 100

మంత్రులు నెలకు రు. 500/-లు మించి జీతం తీసుకోవద్దని.

The motion was declared lost. Sri Vavilala Gopalakrishnayya demanded a poll. A voice vote was taken and 19 voted for the motion and 78 against the motion. The motion was lost.

MR. SPEAKER :—I shall now put out motion No. 247 to the vote of the House. The question is :

To reduce the allotment of Rs. 67,12,600
for Heads of States, Ministers and
Head-quarters Staff by ... ... Rs. 100

మంత్రులయొక్కయు పెద్ద ఉద్యోగస్థులయొక్కయు జీతాలు తగ్గించి, చిన్న ఉద్యోగుల జీతాలు హెచ్చుచేయలేక పోయినందుకు,

The motion was lost.

MR. SPEAKER :—I shall now put the main demand to the vote of the House : The question is :

That Government be granted a sum not exceeding Rs. 67,12,600 under demand IX—Heads of States, Ministers, and Head-quarters Staff.

The motion was carried and the grant made.

(2) DEMAND X—STATE LEGISLATURE.

THE HON. SRI B. GOPALA REDDI : Mr. Speaker, Sir, on the recommendation of the Governor, I move :

"That the Government be granted a sum not exceeding Rs. 29,42,500 under demand X—State Legislature."

మంత్రుల జీతములకు సంబంధించిపద్దుఅయినది. ఇది శాసనసభ్యులకు సంబంధించినది. కనుక దీనిని చర్చలేకుండానే ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

MR. SPEAKER :—As no cut motions are moved, I am putting the motion to the vote of the House.

The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 29,42,500 under Demand X—State Legislature."

The motion was carried and the grant was made.

MR. SPEAKER :—The House will now adjourn and meet again at 11 a.m. to-morrow, 26th July 1955.

The House then adjourned.

—:o:—

# APPENDIX I

25th July 1955]

List of publications referred to in the answer to clause (*a*) of Starred question No. 411, by Sri P. Ranga Reddi, M.L.A.—page 12 supra.

*Telugu Publications.*

1. Industries in Andhra.
2. Irrigation Projects in Andhra.
3. What we have done.
4. Krishna Barrage Bridge.
5. Planning for prosperity.
6. National Extension Schemes (Pamphlet I.)
7. Development of Agriculture.
8. Andhra High Court Inauguration Souvenir.
9. Ugadi Messages.
10. Progress of the Backward Classes.
11. National Extension Schemes (Pamphlet II.)
12. Public Health.
13. Police and the People.
14. Land to landless poor.
15. National Plan Loan.
16. Japanese method of rice cultivation.
17. Andhra State Anniversary Souvenir.
18. Handloom Industry in Andhra.
19. Mee Hakku (about exercising right of franchise).
20. Harijan Welfare.

*English Publications.*

21. Andhra High Court Inauguration Souvenir.
22. National Plan Loan.
23. Andhra State Inauguration Day Anniversary Souvenir.
24. Andhra Marches Ahead.

*Priced Publications.*

25. Sri Venkateswara University Inauguration Souvenir (English and Telugu-Price Rs. 2 each.)

# APPENDIX II

## DEPARTMENT OF INDUSTRIES, CO-OPERATION AND LABOUR.

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.

[*VIDE*—LEGISLATIVE ASSEMBLY QUESTION No. 521 (STARRED) BY SRI S. NARAYANAPPA at page 32 supra.]

### STATEMENT SHOWING THE AMOUNTS SANCTIONED, AMOUNT SPENT AND BALANCE UNDER CESS FUND SCHEMES.

| Nature of Scheme. | Amount of expenditure: During 1953-54. | During 1954-55. | Total expenditure upto 31st March 1955. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| | LOANS. | | |
| | RS. | RS. | RS. |
| I. (i) Admission of Weavers into the Co-operative fold ... | ... | ... | ... |
| (ii) Interest free loans towards share capital of weavers | 2,03,741 4 0 | 1,58,743 12 0 | 3,62,485 0 0 |
| (iii) Loans towards working capital of weavers' societies ... ... ... | ... | 25,00,000 0 0 | 25,00,000 0 0 |
| (iv) Loans to Andhra Handloom weavers Co-operative Society ... ... | ... | 19,00,000 0 0 | 19,00,000 0 0 |
| (v) Loans to Andhra Co-operative Spinning Mills ... | ... | ... | ... |
| Total ... | 2,03,741 4 0 | 45,58,743 12 0 | 47,62,485 0 0 |

| Nature of Scheme. (1) | Amount of expenditure: During 1953-54. (2) LOANS RS. GRANTS. | During 1954-55. (3) RS. | Total expenditure upto 31st March 1955. (4) RS. |
|---|---|---|---|
| II. (i) Opening of internal depots. | ... | 1,12,031 12 0 | 1,12,031 12 0 |
| (ii) Opening of Central depots, | 1,400 2 0 | 30,609 14 0 | 32,010 0 0 |
| (iii) Supervision of depots ... | 3,003 0 9 | 44,504 15 0 | 47,508 0 0 |
| (iv) Inter State marketing depots ... ... ... | ... | 1,8564 10 0 | 18,564 10 0 |
| (v) Mobile Vans ... ... ... | 47,326 14 9 | 66,481 8 0 | 1,13,808 7 0 |
| (vi) Publicity and Propaganda ... ... ... | 1,072 0 0 | 23,118 13 0 | 24,190 13 0 |
| III. Research and better Technique. | | | |
| (i) Standardisation Committee | ... | 420 14 0 | 420 14 0 |
| (ii) Standard Reeds ... ... | ... | 25,355 1 0 | 25,355 1 0 |
| (iii) Devices to regulate picks or take up motion attachment ... ... ... | ... | 696 0 0 | 696 0 0 |
| (iv) Warping machines ... ... | ... | 4,500 0 0 | 4,500 0 0 |
| (v) Fly Shuttle looms ... ... | ... | 3,926 4 0 | 3,926 4 0 |
| (vi) Stamping of cloth ... .. | ... | 76 4 0 | 76 4 0 |
| (vii) Modern dyeing units ... | ... | 26,350 15 0 | 26,350 15 0 |
| (viii) Awarding of prizes ... | ... | 1,269 10 0 | 1,260 10 0 |
| (ix) Pattern making factories. | ... | 14,106 6 0 | 14106 6 0 |
| (x) Pedal looms ... ... ... | ... | 41,000 0 0 | 41,000 0 0 |
| (xi) Yarn testing machines ... | ... | ... | ... |
| (xii) Dobbies ... ... ... | ... | ... | ... |
| (xiii) Improved appliances ... | ... | ... | ... |
| (xiv) Peripatetic demonstration parties ... ... ... | ... | 2,195 12 0 | 2,195 12 0 |
| IV. Rebate ... ... ... ... | ... | 9,86,891 8 0 | 9,86,891 8 0 |
| Subsidy towards appointment of Senior Inspectors ... | ... | 8,724 0 0 | 8,724 0 0 |
| Organisation expenses ... ... | ... | 16,196 12 0 | |
| Subsidy for housing colony of | | 11,373 12 0 | 27,579 8 0 |
| weavers ... ... ... | ... | 50,625 0 0 | 50,625 0 0 |
| Subsidy to the Andhra Co-operative spinning Mills ... | ... | 58,551 9 0 | 58,551 9 0 |
| Total ... | 52,802 1 6 | 15,47,562 3 0 | 16,00,364 5 0 |